www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శనివారం 26- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 219 | పేజీలు : 12 + 8 | వెల: రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

జగన్ హయాం కన్నా

## మిన్నగా అప్పులు

చంద్రబాబు సర్కార్‌పై మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు

5వ పేజీలో..

TV3 CHANNEL

సెలవులతో యాదగిరిగుట్టలో

## పెరిగిన రద్దీ

2లో.

అక్కడ ఉగ్రవాదం...

# ఇక్కడ నక్సలిజం

## రెండింటికీ ధీటైన బదులిస్తున్న భారత్

ఉగ్రవాదాన్ని తుదముట్టిస్తామని ప్రధాని

తుది దశకు నక్సలిజం అంటున్న అమిత్ షా

భారత్‌కి ప్రపంచ దేశాల మద్దతు



దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదం.. అంతరాష్ట్రాల్లో నక్సలిజం భారత్‌కి పెనుసవాళ్ళుగా మారాయి. అయినప్పటికీ అటు ఉగ్రవాదులకు, ఇటు తీవ్రవాదులకు భారత్ ధీటైన బదులిస్తోంది. దేశ సరిహద్దుల్లో సైనికులు, సమస్యాత్మక ప్రాంతాల్లో జవాన్లు కడుపుకి తిండి,కంటిపై కునుకులేకుండా రేయింబవళ్ళు శ్రమిస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే వారి త్యాగాల ఫలితమే ఈ ప్రశాంత వాతావరణం అనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. దేశ రక్షణ సైనికులపై దాడులకు పాల్పడే ఉగ్రవాదులు తమ పంథా మార్చి ఈసారి పర్యాటకులపై తుపాకులు గురిపెట్టడం ఒకింత ఆశ్చర్యం, ఆందోళన కలిగించింది. ప్రపంచ దేశాలు ఈ ముష్కరుల దాడిని ముక్తకంఠంతో ఖండిస్తున్నాయి.

– భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)



వేసవి సెలవుల నేపథ్యంలో వినోదం కోసం జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం వెళ్ళిన పర్యాటకులపై అత్యంత క్రూరంగా, అమానవీయంగా ఐదుగురు ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది పర్యాటకుల ప్రాణాలు బలితీసుకున్న సంఘటన యావత్ ప్రపంచం ఉలిక్కిపడేలా చేసింది. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థ లస్కర్ ఈ తోయిబాకి చెందిన ఉగ్రవాద చర్యగా అనుమానిస్తుండగా, ఈ దాడిని ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తూ భారత్‌కి అండగా నిలుస్తున్నాయి. ఒక విధంగా ఉగ్రవాద కదలికలు ఉన్న దేశాలకు ఇది హెచ్చరిక అని చెప్పక తప్పదు. అందుకే పాకిస్తాన్‌పై భారత్ తీసుకోబేయే చర్యలకు అనేక దేశాలు మద్దతిస్తున్నాయి. జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి పట్ల భారత ప్రధాని మోడి తీవ్రంగా స్పందిం చారు. ఊచ కోత కోసిన వారినే కాదు కుట్ర పన్నిన వారిని వదిలే ప్రసక్తి లేదని ప్రధాని మోడీ గట్టిగా హెచ్చరించారు. పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదులను వెంటాడి వేటాడి లేపేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదులను, వారిని ఎగదోస్తున్న వారి వెన్ను విరుస్తామని ప్రధాని చెప్పడంతో ప్రపంచ దేశాల చూపు ఇపుడు భారత్‌పై పడింది. టెర్రరిజం మీద యుద్ధం ప్రకటించిన భారత్‌కి అనేక దేశాలు మద్దతు పలుకుతుండగా, మరికొన్ని దేశాలు మౌనంగా పరిస్థితులను అంచనా వేస్తున్నాయి. భారత్, పాక్

2

ఆ లారీలకు

# నో రూల్స్

ఆగని బూడిద ఓవర్ లోడ్

## స్పెషల్ చెక్ పోస్టుపై భిన్నాభిప్రాయాలు

అందరి ఆశీర్వాదముందని ఆరోపణలు



కుందనపల్లి చెరువునుండి రాజీవ్ రహదారి వైపు ఓవర్ లోడ్ తో వస్తున్న బూడిద లారీలు

**పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 25 (నినాదం):** వాటి వెనకున్న పవరేంటో గానీ ఎన్టీపీసీ బూడిద లారీలకు ఏ రూల్సూ వర్తించటం లేదు. పరిమితికి మించి 15 నుండి 20 టన్నులు వేసుకుని ప్రయాణిస్తున్నా ఎవ్వరూ ఆపటంలేదు. అధిక బరువుతో సదరు లారీలు రహదారులను పాడుచేస్తున్నా,మనుషుల ప్రాణాలు హరిస్తున్నా బాధ్యులెవరికీ పట్టింపులేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. జిల్లాయేతర వివిధ ప్రాంతాలనుండి రొటేషన్ పద్దతిన ఆర్టీఏ ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించినా,ఆ లారీల బరితెగింపు ధోరణిలో ఏ మార్పూ రావటంలేదు. అడ్డగోలు అధిక బరువుతో పట్టపగలే ప్రయాణిస్తూ సదరు లారీలు పలు నష్టాలకు మూలమవుతున్నాయి.

### చిదంబర రహస్యంగా స్పెషల్ చెక్ పోస్టు





పై వ్యవహారాన్ని ఎత్తిచూపుతూ నినాదం పలు ప్రత్యేక కథనాలు ప్రచురించగా,జిల్లా సరిహద్దు ప్రాంతమైన బొమ్మకల్ లో రవాణా శాఖ ఉన్నతాధికారులు ఓ ప్రత్యేక చెక్ పోస్టే ఏర్పాటుచేసారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇటీవల స్థానికంగా చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు విస్మయానికి గురి చేస్తున్నాయి. లారీల ఓవర్ లోడ్ పూర్తిగా ఆగకపోయినా చెక్ పోస్టు ఎత్తేయటం,ప్రస్తుతం నిత్యం పదులసంఖ్యలో లారీలు ఆర్టీఏ కార్యాలయం ముందునుండే వెళ్తున్నా ఒకటి రెండు మాత్రమే పట్టుబడటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో అసలు ఆ చెక్ పోస్టు ఎందుకు పెట్టినట్లు,సమస్య పరిష్కారానికి ముందే ఎందుకు తొలగించినట్లని పలువు ప్రశ్నిస్తున్నారు. కాగా శుక్రవారం 03 లారీలను పట్టుకుని ఒక్కోదానికి రూ 20 వేల చొప్పున ఫెనాల్టీలు విధించినట్లు అధికారులు తెలిపారు.

పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ

## కొవ్వొత్తుల ర్యాలీ

పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన

మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి: రేవంత్



**హైదరాబాద్,(నినాదం):** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నగరవాసులు పాల్గొని పహల్గాం మృతులకు సంతాపం తెలిపారు.

➤ 2వ పేజిలో..

పాక్ పౌరుల

## జాబితా పంపండి

సిఎంలకు అమిత్‌షా ఆదేశం

అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



**న్యూఢిల్లీ, (నినాదం):** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమి త్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉం టున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు.

02

ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

02

మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు

అమెరికా కోసమే

## నానా గడ్డీ కరిచాం



02

ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం

పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు

అధునాతన వంతెనపై

# అలసత్వమేలా...

## శిథిలావస్థకు చేరిన అడవి సోమన్‌పల్లి బ్రిడ్జి

- 54 ఏండ్ల క్రితమేస్ప్రింగ్ సిస్టంతో నిర్మాణం
- మధ్యలోనే ఆగిపోయిన మరమ్మతు పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



02

అధునాతన వంతెనపై అధికారులు అలసత్వం వహిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి- భూపాలపల్లి జిల్లాలకు అనుసంధానంగా మంథని మండలం అడవి సోమన్‌పల్లి వద్ద మానేరు నదిపై నిర్మించిన వంతెన మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. 1971లో అప్పటి మంథని ఎమ్మెల్యే, రాష్ట్రముఖ్యమంత్రిగా వ్యవహరించిన స్వర్గీయ పీవీ నర్సింహరావు హయాంలో మానేరు నదిపై వంతెన నిర్మించారు. సుమారుగా 54ఏండ్ల చరిత్ర కల్గిన ఈవంతెన శిథిలావస్థకు చేరుకోగా మరమ్మత్తు పనులు ప్రారంభించిన అధికారులు మధ్యలోనే ఆపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)

జేబులు నింపుకునేందుకే

## కాళేశ్వరం

వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు

బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,(నినాదం):** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

02

సిద్దిపేటకు తెలంగాణకు

## పేగుబంధం

ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు

యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు



02

**సిద్దిపేట, (నినాదం):** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు.

ఇస్రో శాస్త్రవేత్త

కస్తూరిరంగన్

## కన్నుమూత



02

**బెంగుళూరు, (నినాదం):** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రం గన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మిం చారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరుకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు.

దేశాన్ని చీల్చడమే

## ఉగ్రవాదుల లక్ష్యం

ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం

శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్




02

**శ్రీనగర్,(నినాదం):** పహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేం దుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను.

లష్కరే టాప్ కమాండర్

## అల్తాఫ్ లిల్లీ హతం



02

**శ్రీనగర్,(నినాదం):** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ముకశ్మీర్ అంతటా భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టారు. ఉగ్రమూకల కోసం రాష్ట్రమంతటా జల్లెడ పడుతున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీని భద్రత బలగాలు మట్టుబెట్టాయి. బందీపొరాలో అల్తాఫ్ ఉన్నట్లు-సమాచారం తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసులు జంటగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ముందు ఓ ఉగ్రవాది ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా బలగాల్లో ఓ అధికారికి బులెట్ తగిలింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి.

## పిఠాపురంలో వందపడకల ఆస్పత్రికి పవన్ శంకుస్థాపన

లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడం




**కాకినాడ, (నినాదం):** పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏపీ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడం,అసాంఘిక కార్యక్రమాలు చేస్తే యాక్షన్ తీసుకుంటాం అని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం అభివృద్ధిపథంలో ముందుకు వెళ్తుంది అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. 30పడకల ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశాం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం అని వెల్లడించారు.

నోవాటెల్‌లో భారత్

## సమ్మిట్ ప్రారంభం

సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,(నినాదం):** హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని

2

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No. 307 OF 2025

BETWEEN:
Smt. Pamarthi Jayalakshmi & Ors ...Plaintiffs
AND
The Tahsildar, Abdullapurmet Mandal & Anr. ...Defendants

To,
Defendant No. 2
All Concerned

NOTICE

Please take notice that, the Plaintiffs, Smt. Pamarthi Jayalakshmi & Ors has filed a suit bearing O.S. No. 307 of 2025 on the file of the Hon'ble VII Addl. Junior Civil Judge, R.R. Dist. At Hayathnagar, to declare them as the Legal Heirs of Late Sri Pamarthi Venkataswamy.

Please take notice that the said matter is posted to 13.06.2025 for appearance and counter, of any interested parties and they are hereby directed to appear either in person or through counsel along with relavant documents, if any, at 10.30 AM before the Hon'ble VII Addl. Junior Civil Judge, R.R. Dist. At Hayathnagar on 13.06.2025, failing which the matter will be heard and decided ex-parte.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of land bearing Plot No.37, admeasuring 300 Sq Yards equivalent to 250.84 Sq.Mtrs., in Sy. No. 459, situated at Taramatipet Village, Abdullapurmet Mandal, Rangareddy District, Telangana and bounded by NORTH Plot No.38, SOUTH Plot No. 36 EAST Plot No. 26, WEST: 30'Wide Road.

(By Order of the Hon'ble Court)
[Counsel For Plaintiffs]
Sri G. BHARATH REDDY
Advocate
First floor, Plot No. 33, Road No.2, Vasthu Colony, Siris Road, L.B.Nagar Hyderabad.

# అక్కడ ఉగ్రవాదం... ఇక్కడ నక్సలిజం

యుద్ధానికి పరిస్థితులు దారి తీయవచ్చనే అంచనాలు లేకపోలేదు. ఒకవేళ అదే జరిగితే సైనికులకు భారత ప్రజానీకం పూర్తి అండగా నిలిచి అవసరమైతే బరిలోకి దిగి యుద్ధం చేయడానికి సిద్ధం అనే సంకేతాలు యువతలో వ్యక్తం అవు తున్నాయి. ఎక్కడ విన్నా పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిపైనే చర్చ వినిపిస్తోంది. అదే క్రమంలో ఈ సందర్భంగా దేశభక్తి భావం ప్రజల్లో కనిపిస్తోంది.

**అంతిమ యుద్ధ సంకేతాలు....**

దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతున్న భారత్ అంతర్గత నక్సలిజం సమస్యపైనా ప్రధానమైన దృష్టి పెట్టింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒరిస్సా, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు దండకారణ్యంలో వేళ్లూనుకున్న మావోయిజం (నక్సల్స్) సమస్యని కూకటి వేళ్లతో పెకిలించడానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో మొదలైన కగార్ ఆపరేషన్ తుది దశకు చేరుకుంటోంది. మార్చి 2026 నాటికి మావోయిస్టుల లేకుండా చేస్తామన్న అమిత్ షా ప్రకటన నెరవేరే సూచనలు కనిపిస్తున్నాయి. మావోయిస్టుల వేటలో దాదాపుగా అన్నట్లుగా సీఆర్పీఎఫ్, కోబ్రా, గ్రేహౌండ్స్, డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్‌తోపాటు తెలంగాణ రాష్ట్ర బలగాలు సైతం దండకారణ్యంలో జరిగే మావో యిస్టుల నిర్మూలన ఆపరేషన్‌లో పాలుపంచుకుంటున్నాయి. ఇప్పటికే మావో యిస్టుల కంచుకోట వంటి అబూజ్‌మడ్ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకున్న భద్రతా బలగాలు మావోయిస్టుల మరో స్థావరం కర్రెగుట్టలపై గురి పెట్టాయి. భద్రతా బలగాలు వేసే మెట్టుకెట్టిలా అడుగుడుగున మందుపాతరలు అమర్చి సేఫ్టీ ప్లేస్‌గా మావోయిస్టులు ఎంచుకున్న కర్రెగుట్టలపై కన్నేసిన వేలాది భద్రతా బలగాలు గుట్టలను చుట్టుముట్టి దూసుక పోతున్నాయి. అగ్రనేతలతోసహా పెద్దసంఖ్యలోమావోయిస్టులు తలదా చుకున్న కర్రెగుట్టల్లో అంతిమ యుద్ధం జరగబోతోందనే సంకేతాలు అందుతు న్నాయి. గత నాలుగైదు రోజులుగా అందరిచూపు కర్రెగుట్టలపై పడింది. మావోయిస్టులకు, భద్రతా బలగాలకు అక్కడ యుద్ధవా తావరణం నెలకొంది. అక్కడ ఏమి జరుగుతోందనే అధికారిక సమాచారం పోలీసుల నుంచి లేదు.కనుక అన్నీ ఊహాగానాలే అనుకోక తప్పదు. కర్రెగుట్టల వైపు రాకపోకల మార్గాలన్నీ పోలీసు దిగ్భంధంలో మూసుకపోవడంతో వాస్తవ సమాచారం అందించడం కోసం సీజీ, తెలంగాణ మీడియా ఆసక్తి చూపుతోంది. ఇక్కడ నక్సలిజం, అక్కడ ఉగ్రవాదం సమస్యలపైనే జనం ఆసక్తి చూపుతున్నారు.

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత

1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్నాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త సంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990–1994 వరకు యూఆర్‌ఎస్‌సీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994–2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్నాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

# అమెరికా కోసమే నానా గడ్డి కరిచాం

**ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం: పాక్ రక్షణమంత్రి ఖవాజా**

**కడప, (నినాదం):** తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది. అమెరికా కోసం అడ్డమైన గడ్డి కరిచామని పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణ మంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంత కాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందో అన్న నీచ బుద్ధిని బయటపెట్టారు. అంతే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు అందిస్తూ పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు- అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్ ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరని, ఇప్పుడు ఆ దేశంలో దాని ఉనికి లేదని అన్నారు. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఆఫ్ఘానిస్థాన్ సరిహద్దులతోపాటు- ఖైబర్‌ఫఖ్తున్‌ఖ్వాలో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణరేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు- జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు- సమాచారం. కొత్త సెలవులను ఇవ్వొద్దని ఆర్మీ కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈఘటనలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక ది రెసిస్టెన్స్ ఫ్రంట్ హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇదిపాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. అయితే ఉగ్రకుట్రలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా అభివర్ణించిన ఆయన అభాసు పాలయ్యాడు. ఈ వ్యాఖ్యలపై దేశ, విదేశాల్లో తీవ్రనిరసనలు వచ్చాయి.

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

**ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు**
**యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు**



**సిద్దిపేట, (నినాదం):** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫీన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

## పాక్ పౌరుల జాబితా పంపండి

బయటకు తీసుకువస్తానని బోరుగడ్డ చెప్పడం సంచలనంగా మారింది. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉం టుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాం లో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావ రణం నెల కొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నా యి. అలాంటి వేళ దేశంలోనివివిధరాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది.

# అధునాతన వంతెనపై అలసత్వమేలా...?



వంతెనపై అక్కడక్కడ మరమ్మత్తుల కోసం వంతెన స్లాప్‌లను తవ్వి వదిలేశారు.ఒక వైపు మరమ్మత్తులు చేపట్టడంతో మరోవైపు నుంచి రాకపోకలు సాగుతున్నాయి. అయితే ఎదురుగా వస్తున్న వాహనాలు మరమ్మత్తు పనులను గుర్తించకపోతే తవ్విన గోతిలో పడి ప్రమాదాలు జరుగుతున్నా యి.అయినా సంబంధితశాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేప ట్టడం లేదు. నిత్యం ఇసుక, బొగ్గు లారీలతోపాటు ఆర్టీసీ బస్సులు,ప్రైవేటు వాహనాలు రాకపోకలు సాగిస్తుం టాయి. ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

**పీవీ హయాంలో వంతెన నిర్మాణం...**

మంథని ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన స్వర్గీయ పీవీ నర్సింహరావు 1971లో అడవి సోమన్‌పల్లి మానేరు వంతెనపై బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆనాడు వంతెన లేకపోవడంతో మానేరు వాగు మీదుగానే రాకపోకలు సాగేవి. మంథని నియోజకవర్గంలోని నాలుగు మండలాలు మానేరుకు అవతలివైపు ఉండటంతో ప్రజల సౌకర్యార్థం ఆనాడు పీవీ నర్సింహరావు వంతెన నిర్మించారు. అయితే శిథిలావస్థకు చేరిన వంతెనకు అప్పటి నుంచి తరచూ మరమ్మత్తులు చేస్తూనే ఉన్నాయి. అయితే ఇటీవలి కాలంలో బారీగా శిథిలం కావడంతో అధికారులు మరమ్మత్తులు చేపట్టి మధ్యలోనే ఆపివేశారు.

**దేశంలోనే రెండో అధునాతన వంతెన...**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లి మానేరు వంతెనపై నిర్మించిన అధునాతన వంతెన దేశంలోనే రెండోదిగా పేరుంది.ఆకాలంలోనే స్ప్రింగ్ సిస్టంతో వంతెన నిర్మించారు. ఎంత బరువుతో వాహనాలు వెళ్లినా స్ప్రింగ్ తరహాలోనే ఊగు తుందే తప్ప ఎలాంటి ప్రమాదం ఉండదు. కానీ అతిగా వాహనాల రాకపోకలతో వంతెనపై అక్కడక్కడ శిథిలాలు ఏర్పడ్డాయి. స్ప్రింగ్ ల్లాంటి ఇనుప రాడ్‌లను సైతం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోవడంతో ఆ ప్రాంతంలో పెద్ద గొయ్యిలు ఏర్పడ్డాయి. వాటితో ద్విచక్రవాహనాలకు ప్రమాదాలు జరిగేవి. అయితే గత నెలలో అధికారులు మరమ్మత్తు పనులు మొదలుపెట్టి అర్థాంతంగానే నిలిపవేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

**రూ. 40లక్షల నిధులు మంజూరు...**

54 ఏళ్ల క్రితం అడవిసోమనపల్లి మానేరుపై నిర్మించిన వంతెన మరమ్మత్తులకు ప్రభుత్వం రూ.40లక్షల నిధులు మంజూరీ చేసింది. వంతెనపై ప్రయాణం ప్రమాదకరంగా మారడంతో అధికారుల ప్రతిపాదన మేరకు నిదులు మంజూరీ చేయగా గత నెలలో పనులు ప్రారంభించారు. కానీ పనులు పూర్తి స్థాయిలో చేపట్టకపోవడంతో మరింత ప్రమాదకరంగా మారింది. ఆదమరిచి ప్రయాణిస్తే పెనుప్రమాదం జరిగే అవకాశాలు లేకపోలేదు. అధికారుల పర్యవేక్షణాలోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అడవిసోమన్‌పల్లి మానేరు వంతెనపై ప్రారంభించిన మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరతున్నారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

**శ్రీనగర్,(నినాదం):** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడిం చేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒక రిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినం దున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటి తంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్ను గా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలు సుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబో తున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియ జేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధిం చినవారిని కలుసుకున్నారు.

## సెలవులతో యాదగిరిగుట్టలో పెరిగిన రద్దీ



**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ బాగా పెరిగింది. సెలవుల కారణంగా భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. దీంతోఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేసవి సెలవుల దృష్ట్యా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్ ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. మరోవైపు జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తుగా దేవస్థానం తమ భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

**సిఎంలకు అమిత్‌షా ఆదేశం**

దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరే కంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసు కుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటి స్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతే కాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ–వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్య వ్యేత్తతో పాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందు కోసం వారికి వారం రోజుల గడువు విధిం చింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణ యాలు తీసుకొంది.

AMBIT Finvest — Pragati ke partner

**AMBIT FINVEST PRIVATE LIMITED**

కార్పొరేట్ కార్యాలయం: కనకియా వాల్ స్ట్రీట్, 5వ అంతస్తు, ఎ 506-510, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి- 400093

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నమోదిత కార్యాలయం: అంబిట్ హౌస్, 449, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై - 400 013, కార్పొరేట్ కార్యాలయం: కనకియా వాల్ స్ట్రీట్ - 5వ అంతస్తు, ఎ 506-510, అంధేరీ-కుర్లా రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబై-400093 కలిగిన అంబిట్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారు దిగువ తెలిపిన తేదిన డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు/ హామీదారులు & రుణ ఖాతా నెంబర్ | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ / స్వాధీనత రకం |
|---|---|---|
| 1. భువనేశ్వరి ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ 2. ఎం. నగేష్ 3. మ్యాదారి మంజుల Lan Nos. SNG000000084584 | 15.01.2025. తేదీ: 13.01.2025 నాటికి రూ. 21,66,895.42/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల తొంభై ఐదు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) | 24.04.2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| **స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, తెలంగాణ- 502269, టి.ఎస్. 502269, మెదక్ జిల్లా, అల్లాదుర్గ్ మండలం, రాంపూర్ గ్రామం వద్ద ఉన్న మొత్తం 6534.00 చ.అ.లు లేదా 726.00 చ.గ.లు లేదా 607.02 చ.మీ.ల విస్తీర్ణములో 2276.00 చ.అ.లు లేదా 260.00 చ.గ.లు లేదా 217.39 చ.మీ.ల బిల్ట్‌అప్ టిన్ షెడ్ ఏరియా మరియు 4158.00 చ.అ.లు లేదా 462.00 చ.గ.లు లేదా 389.63 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశము మొత్తం 6534.00 చ.అ.లు లేదా 726.00 చ.గ.లు విస్తీర్ణము, సర్వే నెం. 232/ఎ5/1లోని ఇంటి నెం. 3-65 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎన్‌హెచ్ రోడ్డు 161, పడమర: ఎం.వెంకమ్మ భూమి, ఉత్తరం: ఎం.వెంకమ్మ భూమి, దక్షిణం: ఎం.వెంకమ్మ భూమి. | | |
| 1. MHQ ఎంటర్‌ప్రైజెస్, 2. MOHD హాజీ పాషా ఖురేషీ 3. జీనాథ్ ఫాతిమా Lan Nos. HYD000000036755 | 21.10.2024. 10.10.2024 నాటికి రూ.18,01,227.75/- (రూపాయలు పద్దెనిమిది లక్షలు ఒక వెయ్యి రెండు వందల ఇరవై ఏడు మరియు పైసలు డెబ్బై ఐదు మాత్రమే) | 23.04.2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| **స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** తెలంగాణ- 500064, హైదరాబాద్, గోల్డెన్ స్కూల్ వెనుక వైపు, మైలారం ట్యాంక్, తాడ్‌బండ్, బహదూర్‌పుర, ఘౌస్ నగర్ వద్ద ఉన్న 150.00 చ.గ.లు లేదా 125.41 చ.మీ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 19-4-278/40 గల గృహము యావదాస్తి. సదరు ఆస్తి సరిహద్దులు: తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: 25-0 వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇం.నెం. 19-4-278/41, దక్షిణం: ఇం.నెం. 19-4-278/40/ఎ. | | |
| 1) సమిక్ నేచురల్ ఫుడ్స్ 2) అయాజ్ మొహమూద్ 3) మెహమూద్ ఐల్ 4) అతిఫ్ మెహమూద్ 5) జబీన్ సుల్తానా Lan No. HYD000000074239 | 19.12.2024. తేదీ: 18.12.2024 నాటికి రూ.49,49,842.04/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షలు నలభై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై రెండు మరియు పైసలు నాలుగు మాత్రమే) | 23.04.2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| **స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** హైదరాబాద్- 500008, హకీంపేట్, టోలిచౌకి, కబా హాస్పిటల్ ప్రక్కన, బఖ్షవార్డుడ వద్ద ఉన్న 200 చ.గ.ల విస్తీర్ణము గల ఎంసిహెచ్ నం.9-4-62/109 గల గృహం యావదాస్తి. ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: రోడ్డు పశ్చిమం: పొరుగువారి ఆస్తి, ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: పొరుగువారి ఆస్తి. | | |
| 1) మహిమ శ్రీ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ 2) పాము కనక్ రాజు 3) పాము మల్లేశ్వర్ Lan Nos. KMT000000091925 | 24.12.2024. తేదీ: 18.12.2024 నాటికి రూ.21,15,892.02/- (రూపాయిలు ఇరవై ఒక్క లక్షల పదిహేను వేల ఎనిమిది వందల తొంభై రెండు మరియు పైసలు రెండు మాత్రమే) | 23.04.2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| **స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** ఆస్తి 1: ఖమ్మం జిల్లా, ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్ పరిధిలోని తెలంగాణ- 507158, ఖమ్మం, ముదిగొండ మండలం, చిరుమరి వద్ద 158.28 చ.గ.ల విస్తీర్ణము గల షెడ్యూల్ ఆస్తిలో 592.22 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్‌తో ఇం.నం. 4-6/1 (పాతది), ఇం.నం. 4-6/2 (కొత్తది) ఆస్తి, ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్, డాక్యుమెంట్స్ నెం. 2678/2021 తేదీ 27-02-2021 ప్రకారం రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా వాటిని ఆమె పొందినారు. అప్పటి నుండి శ్రీ పాము కనక రాజు షెడ్యూల్ ఆస్తికి యజమానిగా ఉన్నారు. సదరు ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఖమ్మం నుండి జగ్గయ్యపేట్ 100-00 అడుగుల ర & భ రోడ్డు, పశ్చిమం: ఖమ్మం నుండి జగ్గయ్యపేట్ 80-00 అడుగులు ర & భ రోడ్డు, ఉత్తరం-ఖమ్మం నుండి జగ్గయపేట్ 100 అ.ల ర&భ రోడ్డు, దక్షిణం: మండేపూడి పద్మారావు యొక్క ఇల్లు (ఇం.నెం. 4-6). ఆస్తి 2: ఖమ్మం జిల్లా, ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్ పరిధిలోని తెలంగాణ- 507158, ఖమ్మం, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం వద్ద ఉన్న 205.21 చ.గ.ల విస్తీర్ణము గల షెడ్యూల్ ఆస్తిలో 497.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్, 43.93 చ.అ.ల ఎసిసి షీట్ టాయిలెట్‌సహ అన్ని స్థాపనలతో ఇం.నెం. 1-142/3 గల ఆస్తి. ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్, డాక్యుమెంట్స్ నెం. 220/2019 తేదీ 21-02-2019 ప్రకారం రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా వాటిని ఆమె పొందినారు. అప్పటి నుండి శ్రీమతి పాము మల్లేశ్వరి షెడ్యూల్ ఆస్తికి యజమానిగా ఉన్నారు. సదరు ఆస్తి సరిహద్దులు: తూర్పు: సయ్యద్ రఫీ ఇల్లు, దక్షిణం: గ్రామపంచాయత్ రోడ్డు, పశ్చిమం: గ్రామపంచాయత్ రోడ్డు, ఉత్తరం: గ్రామపంచాయత్ రోడ్డు. | | |

ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు సదరు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు అయినా పైన పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీ కొరకు అంబిట్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వానిరి ఛార్జీకి లోబడి ఉండును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

తేదీ: 26.04.2025. ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి అంబిట్, ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్

పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ

# కొవ్వొత్తుల ర్యాలీ

**మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి: రేవంత్**

మొత్తం 140 కోట్ల మంది ప్రజలు ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. భారత్‌లోకి చొచ్చుకొచ్చి.. పాక్ ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. "ఉగ్రవాదంపై పోరులో 140 కోట్ల మంది ప్రజలు ప్రధాని వెంట ఉంటారు. ఈ విషయంలో మోదీకి మద్దతు తెలుపుతున్నా. బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. 1971లో పాకిస్థాన్‌కు ఇందిరాగాంధీ గట్టిగా బుద్ధి చెప్పారు. ఆనాడు ఇందిరాగాంధీని దుర్గామాతతో వాజ్‌పేయీ పోల్చారు. మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి. పీవోకేను భారత్‌లో కలపాలి. ఇందిరాగాంధీని గుర్తుకుతెచ్చుకొని పాక్‌కు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పాలి. అభివృద్ధి పథంలో నడుస్తున్న భారత్‌పై ఉగ్రదాడి జరిగింది. పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా ఉగ్రవాదంపై పోరు జరపాలి. అందరం ఏకమై తీవ్రవాదాన్ని అంతం చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. ఉగ్రదాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలి" అని అన్నారు.

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్దాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

## ప్రకటన విడుదల చేసిన డిజిపి

**హైదరాబాద్, (నినాదం):** : తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకా లుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

**మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు**
**వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు**



**సిద్దిపేట, (నినాదం):** వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాల మాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యా పేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉం డగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంట ున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకు న్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్షయం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
Protium
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్(ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫ్ ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
(సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది : 17 జనవరి, 2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలు: తహజీబ్ ఉడ్ & స్టీల్ ఫర్నీచర్ దాని యజమాని మహమ్మద్ అమీర్ తండ్రి మహమ్మద్ బాబా మియా & సహ-రుణగ్రహీత : 1) మహమ్మద్ అమీర్ తండ్రి మహమ్మద్ బాబా మియా, 2) రజియా బేగం భర్త మహమ్మద్ అమీర్ తండ్రి మహమ్మద్ షర్ఫ్ వారికి చెందిన రుణ ఖాతా నెం.GS012EEL598821 క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తేది : 16 జనవరి, 2025 నాటికి రూ.52,44,408.93 (రూపాయలు యాభై రెండు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఎనిమిది మరియు పైసలు తొంభై మూడుమాత్రమే)ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు తేది : 24 ఏప్రిల్ 2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం తేది : తేది : 16 జనవరి, 2025 నాటికి రూ.52,44,408.93 (రూపాయలు యాభై రెండు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఎనిమిది మరియు పైసలు తొంభై మూడు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
స్థిరాస్తి వివరణ: ఎ) స్థిరాస్తులు : హైదరాబాద్, సయ్యద్ అలీగూడ వద్ద గల 108.16 చ.గ.లు లేదా 90.43 చ.మీ.ల విస్తీర్ణం భూమితో కలిపి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన నెం.12-1-558/12 (పిటిఐఎన్ నెం.1071202942) గల ఇంటి ఆస్తి టైటిల్. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: రోడ్, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర : పొరుగువారి ఇల్లు ఇం.నెం.12-1-558/13. ఇతర అన్ని హక్కులు, భవనములు, కట్టడాలు అదనము.
తేది: 24 ఏప్రిల్ 2025 — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ [illegible]

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
Protium
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్(ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫ్ ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
(సెక్షన్ 13(4) క్రింద మరియు అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)
[illegible]
...ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు తేది : 24 ఏప్రిల్, 2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం తేది: 28 జనవరి, 2025 నాటికి రూ. 30,12,464.26/- (రూపాయలు ముప్పై లక్షల పన్నెండు వేల నాలుగు వందల అరవై నాలుగు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

చరాస్తి వివరణ- షెడ్యూల్ ఆస్తుల వివరాలు

| సరఫరాదారు/ OEM పేరు | | వివరణ | పరిమాణం | ఇన్వాయిస్ నెం. & తేది |
|---|---|---|---|---|
| ZIPTRONICS MACHINE TOOLS PVT LTD | 1 | BATLIBOI MAKE (CHETAK 80 MC) BT40 FANUC OI MF PLUS | 1 | ZMTPL/CT/23-24 Dated 10.03.2023 |
| | 2 | OPT 8000 RPM | 1 | |
| | 3 | 4th Axis Provision W/o Cable, Connectors | 1 | |
| | 4 | 4th Axis Motor & Drive Suitable for Ucam 250 Dia | 1 | |
| | 5 | 4th Axis Motor Cable & Connectors Up to M/c Roof | 1 | |
| | 6 | Air Gun | 1 | |
| | 7 | Coolant Gun | 1 | |
| | 8 | First Fill of Oil | 1 | |
| | 9 | Full Pack | 1 | |
| | 10 | Transportation with transit insurance | 1 | |
| | 11 | Extra 2 Years Warranty | 1 | |
| | 12 | Stabilizer | 1 | |
| | 13 | Cutting Tool Holders 24 No's | 1 | |

స్వాధీనతా తేది: 24 ఏప్రిల్, 2025 — సం/- అధీకృత అధికారి
స్వాధీనతా ప్రదేశము: హైదరాబాద్ — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

# పహల్గం ఉగ్రవాదుల దాడి అమానుషం

- ఆలూరులో ముస్లిం మైనారిటీల ర్యాలీ



**చేవెళ్ల, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ, చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో ముస్లింలు మైనార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో పహల్గం లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ అలూర్ ముస్లిం మైనారిటీస్ కమిటీ ముక్త కంఠంతో ఖండించారు. శుక్రవారంరోజున మధ్యాహ్నం నమాజ్ చదివిన తర్వాత నల్ల బ్యాచ్ ధరించి ర్యాలీ నిర్వహించారు.,పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ, చనిపోయిన.వారి ఆత్మ కు దేవుడు శాంతిని చేకూర్చాలని మౌనం పాటించి ప్రార్థనలు చేశారు. ఏ కులం ఏ మతం అని అడిగి చంపడం హీనమైన చరియా అని, జంతులవలే ప్రవర్తించడం ఇది ఇస్లాం కి వెతిరేకం భరత ప్రజలు అందరూ ఐక్యత తో ఉండి ఉగ్రవాదుల అంతు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు గ్రామ ముస్లిం మైనార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గొంతుకై పుట్టిన పార్టీ బీఆర్ఎస్


- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ అధ్యక్షతన ఈ నెల 27 న జరగున్న "చలో వరంగల్" 25వ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీహెచ్ఎంసి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ లకు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు హాజరైనారు. ఈనెల 27వ తేదీ ఆదివారం రోజున వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక ఏర్పాట్లపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలతో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన నాయకులు, పెద్దలు కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అకుంఠిత దీక్షతో సాధ్యమని 2001 లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్నో అవమానాలను తట్టుకుంటూ తెలంగాణ వాదిని వినిపిస్తూ తెలంగాణ ప్రజల గొంతుకై పాలకులతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయ కెసిఆర్ అన్నారు. స్వరాష్ట్రాన్ని సాధించిన 10 ఏళ్లలోనే అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లేలా అందరం సమన్వయం చేసుకుంటూ జయప్రదం చేసి చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకున్న హైదరాబాద్ వాసీ

- ఆనందం వ్యక్తం చేసిన కుటుంబసభ్యులు, స్థానికులు
- గిన్నిస్‌బుక్ అవార్డు గ్రహీత మందపాటి వేణు



**జవహర్‌నగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కుటుంబ సభ్యులు స్నేహితుల సహకారం మరువలేనిది గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకున్న హైదరాబాద్, నాగారం కు చెందిన మందపాటి వేణు అన్నారు. 2024 డిసెంబరు 15 1046 మంది సంగీతకారులు గంట వ్యవధిలో స్వరాలు వాయించి ఆన్ లైన్ లో ఆప్ లోడ్ చేయగా, మందపాటి వేణు ప్రతిభను గుర్తించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గుర్తింపు లభించింది. ఈ ప్రత్యేక ప్రదర్శనలో 18 దేశాల నుండి సంగీత కారులు పాల్గొన్నారు. హైదరాబాద్ లోని లైఫ్ చర్చ్ లో జరిగిన వేడుకలో ఏప్రిల్ 14వ తారీఖు న గిన్నిస్ బుక్ రికార్డ్ ప్రతినిధులు ఆనంద్ రాజేంద్రన్, మరియు బ్రదర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ ఘనత సాధించినందుకు మందపాటి వేణు ను నాగారం పరిసరప్రాంత ప్రముఖులు, పెద్దలు పుర ప్రముఖులు, హితులు తదితరులు అభినందించారు.

# మూగ వేదన..!

- మండువేసవిలో పశుగ్రాసం, నీటి కొరత
- మండుతున్న గడ్డి ధరలు
- కనిపించని నీటి తొట్లు..



**కోదాడ (నినాదం):** ఓ వైపు భగభగ మండే ఎండలు తినడానికి కడుపునిండా మేత, తాగడానికి నీళ్లు దొరకక మూగజీవాలు పడుతున్న వేదన అంత ఇంత కాదు. మండిపోతున్న ఎండలకు చెరువులు, కుంటలు ఎండిపోవడంతో గ్రాసం కోసం అల్లాడుతున్నాయి. పశుగ్రాసం కొరత ఏర్పడడంతో పశువులను అమ్ముకునే పరిస్థితి నెలకొంది. మేత, నీటి కొరతతో మూగజీవాలు వేదనకు గురవుతున్నాయి. గ్రామాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేసి నీటితో నింపాలని పంచాయతీ అధికారులకు సూచిస్తున్నా పట్టించుకోవడం లేదు. పశు పోషకులు పశువులను మేపడానికి పొలాల వెంట తిరుగుతున్నారు. ఎండిన వరి చేలు గ్రాసం కింద మేస్తున్నాయి. మండలంలో మూగజీవాలు తాగేందుకు నీళ్లు లేక అల్లాడుతున్నాయి. పశుగ్రాసం, నీటి కొరత రైతులను కలవర పాటుకు గురిచేస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3.27 లక్షల ఆవులు, 6.46 లక్షల గేదెలు, 21.31 లక్షల గొర్రెలు, 5.09 లక్షల మేకలు ఉన్నాయి.

**అనంతగిరి మండలంలో ఆవులు 314**
గేదెలు 6230,గొర్రెలు 7276,మేకలు 2924 ఉన్నాయి. పెద్ద రకం పశువులకు రోజుకు 5 కిలోలు, దూడలకు రోజుకు 2-3 కిలోల చొప్పున గ్రాసం అవసరం ఉంటుంది. ఒక్కో రోజుకు 30 నుంచి 40 లీటర్ల నీళ్లు అవసరమవుతుంది. సగటున మాసానికి మండలంలోని మొత్తం పశువులకు రోజుకు 16.5 మెట్రిక్ టన్నుల గడ్డి, 94 వేల లీటర్ల నీళ్లు అవసరం ఉంటుంది. వేసవి రెండు నెలల కాలంలో మాసానికి 990 మెట్రిక్ టన్నుల గడ్డి పశువులకు అవసరం. అనంతగిరి మండలంలో ఈ యాసంగి సీజన్లో 20126 ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేశారు. మంచిగా పంటలు పండిన ఎకరానికి 1 మెట్రిక్ టన్ను ఎండుగడ్డి లభిస్తుంది. కానీ కోత యంత్రాల ద్వారా పంటలను కోయడం వల్ల గడ్డి కొరత ఏర్పడుతుందని రైతులు చెబుతున్నారు. నిలువ చేసుకున్న గడ్డి అయిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**భారీగా పెరిగిన పశుగ్రాసం ధర...**
ఈఏడాది వరిసాగు విస్తీర్ణం తగ్గడంతో పశు గ్రాసం కష్టాలు మొదలయ్యాయి. దీనికి తోడు ఆధునిక యంత్రాలతో పంటలు కోయడంతో గడ్డి దొరకడం లేదు. ఇప్పుడు ఎండు గడ్డి ధర భారీగా పెరిగింది. రైతులు వాపోతున్నారు. గ్రాసం కొరతను నివారించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం ట్రాక్టర్ గడ్డి ధర రూ. 6 వేల నుంచి 7 వేల వరకు పలుకుతోంది. గతంలో మండలంలోని పలు ప్రాంతాల్లో ట్రాక్టర్ గడ్డి ధర రూ.10వేల నుంచి 15వేల వరకు పెరిగింది. పశుగ్రాసం దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఒక గడ్డి బేళ్ల ధర 100 కు పెరిగిందని రైతులు వాపోతున్నారు. అధిక ధరలు వెచ్చించి గడ్డి కొనాలని ఉన్న పశువులను సంతలో అమ్మేసి పాడి పోషణ చేయలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా గడ్డిని పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

**కనిపించని నీటితొట్ల జాడ...?**
మండలంలో 20 గ్రామ పంచాయతీలు కేవలం రెండు గ్రామాలలో మాత్రమే నీటి తొట్లను నిర్మించారు. భూగర్భ, జలాలు అడుగంటిపోయి బోరుబావులు ఎండి పోవడంతో ప్రస్తుతం తాగునీటి కోసం మూగజీవాలు అల్లాడుతున్నాయి. అధికారులు మాత్రం మిగిలిన గ్రామాలలో పశువుల కోసం నీటి తొట్లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు.

**బహువార్షిక పశు గ్రాసం పెంచుకోవాలి.**
**పశువైద్యాధికారి, సురేందర్**
**(అనంతగిరి మండలం)**
ఇప్పటికే అనంతగిరి ఆసుపత్రి పరిధిలో 600 కిలోల గడ్డి విత్తనాలు 75శాతం సబ్సిడీపై పంపిణీ చేశాం. రైతులు ఉన్న కొద్దిపాటి నీళ్లతో బహు వార్షిక పశు గ్రాసం పెంచుకోవాలి. తమ పశువులను నేత కోసం ఎండల్లో తోలకూడదన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఆరుబయట మేపాలన్నారు. తమ పశువులను పాకల్లోనే ఉంచాలన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యల కోసం ఇంజక్షన్లు వేస్తున్నాం.

**Unity Small Finance Bank Limited**
UNITY Small Finance Bank
రిజిస్టర్డ్ కార్యాలయము: బసంత్ లోక్, బసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057.
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీన, శాంతక్రజ్ (ఇ), ముంబయి-400098


**డిమాండ్ నోటీసు** సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధల క్రింద.
చట్టము క్రింద యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు రూల్ 3తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత(లు)ను కోరుతూ చట్టములోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. నోటీసు(లు)లో కొన్ని పోస్టల్ రిమార్కుల ప్రకారం అందజేయబడనందున సదరు నోటీసు(లు) ప్రత్యామ్నాయ సర్వీస్ పద్ధతి ద్వారా అంటే వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా సదరు నోటీసు(లు) రుణగ్రహీత(లు)కు అందజేయబడుతున్నవి.

| క్ర.సం. | రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | డిమాండ్ నోటీసు తేది |
|---|---|---|
| 1 | 1. భార్గవి ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. బిల్లకంటి మహేందర్ రావు (సహ-రుణగ్రహీత) 3. బిల్లకంటి మానస (సహ-రుణగ్రహీత & తనఖాదారు). ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 22.11.2022 రుణ ఖాతా నెం. USFBWARLOAN000005005924 రుణ మొత్తం: రూ. 25,49,327/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 25,03,214.96 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: జిల్లా రిజిస్ట్రేషన్ హన్మకొండ, పర్కాల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో హన్మకొండ జిల్లా, నడికుడ మం॥, నడికుడ గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణము 358.8 చ॥గ॥లలోని 1204.00 చ॥అ॥ల ఆర్‌సిసి బిల్టప్ ఏరియా కలిగిన డోర్ నెం. 1-159 యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 50"-00' వెడల్పు రోడ్డు, దక్షిణం: 16"-00" వెడల్పు రోడ్డు, పడమర: కప్పల రాయేష్ యొక్క ఇల్లు, ఉత్తరం: మద్దెల కోటేశ్వర్ యొక్క ఇల్లు. | |
| 2 | 1. రత్నాకర్ డైరీ ఫామ్ (రుణగ్రహీత) 2. లావణ్య కిన్నెర (సహ-రుణగ్రహీత) 3. కిన్నెర రత్నాకర్, (సహ-రుణగ్రహీత & తనఖాదారు). ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 23.09.2021 & 14.07.2022 రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005000993 & USFBHYDLOAN000005003819 రుణ మొత్తం: రూ. 15,00,000.00 & రూ. 10,14,181.00 | 10.04.2025 పంపిన తేది: 21.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 22,82,881.72 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, కచివాణి సింగారం గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద భూమి విస్తీర్ణము 133 చ॥గ॥లు లేదా 111.2 చ॥మీ॥లు (459 చ॥గ॥లలోనిది) గల గ్రామకంఠంలో 404 చ॥అ॥ల ఆర్.సి.సి. రూఫ్ బిల్టప్ ఏరియాతో నిర్మించబడిన నివాస ఇంటి మున్సిపల్ నెం. 2-52/భాగము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ఇంటి నెం. 2-52/భాగము, పడమర: ఇంటి నెం. 2-50/1, ఉత్తరం: ఇంటి నెం. 2-52/భాగము, దక్షిణం: ఇంటి నెం. 2-51 మరియు 10' లేన్. | |
| 3 | 1. రైతు చికెన్ మార్కెట్ (రుణగ్రహీత) 2. అయినేని కమలాకాంత్ రావ్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. కసవరం మమత (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 13.03.2024 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005016591 రుణ మొత్తం: రూ. 1,00,89,396.00 | 10.04.2025 పంపిన తేది: 21.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 1,02,47,446.88 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మం॥, బడంగ్‌పేట్ గ్రా॥ వద్ద సర్వే నెం. 149 భాగములో 99 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 82.77 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 17 భాగములో మొత్తం ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 1038.50 చ॥అ॥లు (గ్రౌండ్ ఫ్లోర్ 519.25 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 519.25 చ॥అ॥లు) గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులలోని ఇం.నెం. 24-ఎ-17ఎన్‌పి (పిటిఐఎన్ నెం. 1177034269) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 20' వెడల్పు రోడ్డు మరియు ప్లాట్ నెం. 22, పడమర: ప్లాట్ నెం. 17 భాగము, ఉత్తరం: ప్లాట్ నెం. 21, దక్షిణం: రోడ్డు & ఇతరులు. భూమి కొలతలు: భూమి విస్తీర్ణము 99 చ॥గ॥లు. | |
| 4 | 1. సబావత్ రమేష్ (రుణగ్రహీత & తనఖాదారు), 2. సబావత్ శాంత (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 31.08.2024 రుణ ఖాతా నెం. USFBHYDMSME000003521 రుణ మొత్తం: రూ. 51,01,920/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 53,81,056.88 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, కద్తల్ గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, కద్తల్ గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెం. 7, ఆఫ్ 1. పి నెం. 156/2015/హెచ్‌ఆర్‌6/హెచ్1లో 111.00 చ॥గ॥లు లేదా 92.80 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 60లోని ఎ.సి.సి. రూఫ్‌తో పాటు 150.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఇం.నెం. 12-312ఎ భాగము (అసెస్‌మెంట్ నెం. 2007) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం. 39, దక్షిణం: 33'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ఇం.నెం. 12-312/ఎ యొక్క భాగము, పడమర: 33'-0" వెడల్పు రోడ్డు. | |
| 5 | 1. సిరి న్యూట్రీషన్ వెల్‌నెస్ సెంటర్ (రుణగ్రహీత), 2. నాగుల దేవేందర్ రెడ్డి (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. శిరీష బేతి (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 27.11.2013 రుణ ఖాతా నెం. USFBWARLOAN000005013664 రుణ మొత్తం: రూ. 96,71,913/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 96,85,976.66 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: సబ్ రిజిస్ట్రార్ భూపాల్‌పల్లి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా జయశంకర్ మరియు భూపాల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో భూపాల్‌పల్లి, గాంధీ నగర్ వద్ద సర్వే నెం. 447లో 1089 చ॥గ॥లు మరియు 434/ బిలో 643 చ॥గ॥లు, మొత్తం ఏరియా 1732 చ॥గ॥లు లేదా 1448.29 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ మున్సిపల్ ఇం.నెం. 9-13/2 యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: గ్యాదంగి తిరుపతి యొక్క భూమి, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు, ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: చర్చి ప్రహరిగోడ. | |
| 6 | 1. ఎస్‌కెఎస్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ (రుణగ్రహీత), 2. షేక్ ఇస్మాయిల్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. ఖలీద బేగం (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 29.01.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005007410 రుణ మొత్తం: రూ. 30,60,365/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 30,67,615.44 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్డు నెం. 12 వెనుక భాగం, శ్రీ రాం నగర్ వద్ద 125 చ॥గ॥లు దానికి సమానమైన 104.51 చ॥మీ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ ఇంటి నెం. 8-2-676/1/ఎ/21 (పిటిఐఎన్ నెం. 1100844015) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఇం.నెం. 8-2-676/బి/1/ఎ/21/ఎ, దక్షిణం: 30'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ఇం.నెం. 8-2-676/బి/30/ఎ/22, పడమర: 20'-0" వెడల్పు రోడ్డు, | |
| 7 | 1. శ్రీ కృష్ణా అర్జున ట్రాన్స్‌పోర్ట్ అండ్ ట్రావెల్ సర్వీసెస్ (రుణగ్రహీత), 2. గుజ్జంటి విజయ్ కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. గుజ్జంటి గీత (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 21.12.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014717 రుణ మొత్తం: రూ. 50,80,423/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 52,71,055.22 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా సంగారెడ్డి, జెడ్‌పిపి సంగారెడ్డి, ఎంపిపి పటాన్‌చెరు, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి పటాన్‌చెరు క్రింద పటాన్‌చెరు టౌన్ మరియు మం॥, వెంకటేశ్వరకాలనీ వద్ద 135.77 చ॥గ॥లు దానికి సమానమైన 113.16 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 396 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ప్లాన్‌లో జతచేయబడిన విధంగా ఎ.సి.సి. రూఫ్‌తో కవర్‌చేయబడిన ఇం.నెం. 13-13 (పిటిఐఎన్ నెం. 1131200752) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: 17' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇం.నెం. 13-14, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ఇం.నెం. 13-12/3. | |
| 8 | 1. సాగర్ ఫుట్‌వేర్ (రుణగ్రహీత), 2. మొహమ్మద్ వహీద్ ఖాన్ (సహ-రుణగ్రహీత), 3. నజీర బేగం (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 4. మొహమ్మద్ వాసిఫ్ ఖాన్ (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 28.02.2021 రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005000416 రుణ మొత్తం: రూ. 30,00,000/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 18,63,100.80 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: శ్రీమతి నసీర బేగం యజమానిగా ఉండి పిన్‌కోడ్ 500005, తెలంగాణ, హైదరాబాద్, ఫలక్‌నుమా, చంద్రాయణగుట్ట వద్ద పాత ఇం.నెం. 19-4-7/బి/35 భాగము, ఇం.నెం. 19-4-7/బి/35/ఎ యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఇంటి నెం. 19-4-7/బి/35 యొక్క పోర్షన్, దక్షిణం: ఇంటి నెం. 19-4-7/బి/35 యొక్క పోర్షన్, తూర్పు: 20 అడుగుల వెడల్పు సబ్ రోడ్డు, పడమర: 15 అడుగుల వెడల్పు సబ్ రోడ్డు. | |
| 9 | 1. శ్రీ సాయి సద్గురు ఎర్త్ మూవర్స్ (రుణగ్రహీత), 2. తూంకుంట మమత (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. తూంకుంట రమేష్ (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 31.12.2022 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005006882 రుణ మొత్తం: రూ. 15,28,000/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 15,40,904.68 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, షామీర్‌పేట్ మం॥, షామీర్‌పేట్ గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణము 80.0 చ॥గ॥లు లేదా 66.88 చ॥మీ॥లలోని బిల్టప్ ఏరియా 518.0 చ॥అ॥ల (ఆర్.సి.సి) గల నివాస ఇం.నెం. 8-1/149 యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: సత్యనారాయణ యొక్క ఇంటి నెం. 8-1-224, తూర్పు: విజేందర్ యొక్క ఇం.నెం. 8-1-148, పడమర: కన్నయ్య యొక్క ఇం.నెం. 8-1-150. | |
| 10 | 1. శ్రీ రేణుక ఎల్లమ్మ కిరాణం (రుణగ్రహీత), 2. మామిడి నర్సింలు గౌడ్ (సహ-రుణగ్రహీత), 3. మామిడి లత (సహ-రుణగ్రహీత & తనఖాదారు). ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 31.12.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014622 రుణ మొత్తం: రూ. 20,48,056/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 21,21,268.22 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: సంగారెడ్డి (హస్తల్‌పూర్ నివాస ప్రాంతంలో ఉన్న ప్లాట్), రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా తూప్రాన్, తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, ఎల్దుర్తి మం॥, హస్తల్‌పూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 432/1/1/2లో 363.0 చ॥గ॥లు లేదా 303.5 చ॥మీ॥ల విస్తీర్ణములోని వ్యవసాయేతర ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: లత యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఎం. గణేష్ యొక్క ఇల్లు, పడమర: మన్నె కిషన్ యొక్క ఖాళీ స్థలం. | |
| 11 | 1. శ్రీనివాస్ డైరీ ఫామ్ (రుణగ్రహీత), 2. సి శ్రీనివాస్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. ఎస్ ప్రసన్న (సహ-రుణగ్రహీత), ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 21.08.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005011913 రుణ మొత్తం: రూ. 25,33,652/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 25,64,216/- మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కద్తాల్ మం॥, రావిచేడు గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 592/1లో 200 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 18 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: 20'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 19, తూర్పు: రావిచేడు గ్రామ సరిహద్దు, పడమర: 20'-0" వెడల్పు రోడ్డు. | |
| 12 | 1. తిరుమల కలెక్షన్స్ (రుణగ్రహీత), 2. అపర్ణ ఠాకూర్ (సహ-రుణగ్రహీత), 3. దౌలత్ సింగ్ ఠాకూర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 13.03.2024 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005016609 రుణ మొత్తం: రూ. 30,66,485/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 31,76,776.48 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, గగన్‌పహాడ్ గ్రా॥, ఇందిరా గాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద సర్వే నెం. 68లో 500.00 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 21లోని (సుమారుగా 4000 చ॥అ॥లు ఎ.సి.సి. బిల్టప్ ఏరియా) ఇం.నెం. 7-3-145/3/21 (పిటిఐఎన్ నెం. 1060735786) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం. 4, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 20, పడమర: ప్లాట్ నెం. 22. | |
| 13 | 1. ఎఐ మార్ఫ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ (రుణగ్రహీత), 2. మొహమ్మద్ అఖీల్ అహ్మద్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. పర్వీన్ పర్వీన్ (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 28.12.2022 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005006746 రుణ మొత్తం: రూ. 81,99,759/- | 10.04.2025 పంపిన తేది: 21.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 79,09,190.67 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, షేక్‌పేట్, సమత కాలనీ వద్ద 200 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 168.00 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 122లోని మున్సిపల్ ఇంటి నెం. 8-1-40/ఎ/122/1 (పిటిఐఎన్ నెం. 1100864998) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం. 121లోని పొరుగువారి ఇల్లు, దక్షిణం: ప్లాట్ నెం. 122/1లోని పొరుగువారి ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 127లోని పొరుగువారి ఇల్లు. | |
| 14 | 1. బోడ శ్రీకాంత్ గొర్రెల ఫామ్ (రుణగ్రహీత), 2. బోడ శ్రీకాంత్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. బోడ బాజీ (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 25.07.2023 రుణ ఖాతా నెం. USFBWARLOAN000005011399 రుణ మొత్తం: రూ. 10,24,789.00 | 10.04.2025 పంపిన తేది: 21.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 10,41,740.04 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: సబ్‌రిజిస్ట్రార్ నర్సంపేట మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, వరంగల్ రూరల్ జిల్లా, నర్సంపేట్, పాపాయిపేట, చెన్నారావ్‌పేట మం॥, అమృతాండ గ్రామ పంచాయతీ వద్ద వార్డు నెం. 6, 307.63 చ॥గ॥లు లేదా 257.21 చ॥మీ॥ల విస్తీర్ణములోని 652.5 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఆర్.సి.సి. రూఫ్ ఇంటి ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: జటోతు స్వప్న యొక్క ఖాళీ స్థలం & ఇల్లు, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు, ఉత్తరం: బోడ కిషన్ యొక్క ఇల్లు, దక్షిణం: బోడ భాగ్యమ్మ యొక్క ఇల్లు. | |
| 15 | 1. ఈరమ్మ డైరీ ఫామ్ (రుణగ్రహీత), 2. భూక్య దయాకర్ (సహ-రుణగ్రహీత) 3. భూక్య ఈరమ్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 4. భూక్య సుధాకర్ (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 13.01.2023 రుణ ఖాతా నెం. USFBWARMSME000000567 రుణ మొత్తం: రూ. 8,12,660.00 | 10.04.2025 పంపిన తేది: 21.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 5,50,006.18 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయము నర్సంపేట పరిధిలోని వరంగల్ జిల్లా, నర్సంపేట, చెన్నారావ్‌పేట, ఎల్లాయిగూడెం, చెరువుకొమ్ము తాండ వద్ద భూమి విస్తీర్ణము 256.66 చ॥గ॥లలోని 372.83 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల డోర్ నెం. 6-20/డి యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: భూక్య బాలు సింగ్ యొక్క ఇల్లు, పడమర: జి.పి. రోడ్డు, ఉత్తరం: భూక్య మంగిలాల్ యొక్క ఖాళీ భూమి, దక్షిణం: భూక్య హరిలాల్ యొక్క ఇల్లు. | |
| 16 | 1. కెఎస్‌ఆర్ ఫ్రూట్ షాప్ (రుణగ్రహీత), 2. మొహమ్మద్ మొసీన్ అలీ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. మొహమ్మద్ హుస్సేన్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 4. గౌసియా బేగం (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 30.03.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005008989 రుణ మొత్తం: రూ. 18,21,423/- | 10.04.2025 పంపిన తేది: 21.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 18,41,609.06 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా తూప్రాన్, జెడ్.పి. మెదక్, ఎం.పి. తూప్రాన్, తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని మెదక్ జిల్లా, తూప్రాన్ మం॥, తూప్రాన్ గ్రా॥ వద్ద బ్లాక్ 7తో కవర్‌చేయబడి, మొత్తం విస్తీర్ణం 97.0 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 81.10 చ॥మీ॥లలోని 873.0 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల టిన్ రూఫ్ గృహము ఇం.నెం. 7-47 యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: జి.పి. రోడ్డు, దక్షిణం: జంగం గోవిందు యొక్క ఇల్లు, తూర్పు: సేరి సంధి, పడమర: ఎండి అబ్బాస్ అలీ యొక్క ఇల్లు. | |
| 17 | 1. లబ్బాయిక్ కిరాణ జనరల్ స్టోర్ (రుణగ్రహీత), 2. ఎస్‌కె అబ్దుల్ అలీ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. షానాజ్ బేగం (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 27.02.2022 రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005001919 రుణ మొత్తం: రూ. 10,00,000.00 | 10.04.2025 పంపిన తేది: 21.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 9,35,086.38 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి గ్రా॥, మీర్‌సాగర్ హామ్లేట్, శాస్త్రిపురం కోఆపరేటివ్ సొసైటీ, బ్లాక్ నెం. 15, వార్డు నెం. 8 వద్ద సర్వే నెం. 134/20, బ్లాక్ నెం. బిలోని 50.0 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 1739/2 (భాగము)లో 450 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల ఆర్.సి.సి. నిర్మాణము కలిగిన సగంపూర్తైన గృహము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 1739/2 (భాగము), ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 1739/2 (భాగము). | |
| 18 | 1. రాయల్ లెడ్ లోగో బోర్డ్స్ (రుణగ్రహీత), 2. అబ్బు బాకర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. మొహమ్మది బేగం (సహ-రుణగ్రహీత), 4. ఎర్రోళ్ళ ఎల్లమ్మ (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 28.06.2022 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005003559 రుణ మొత్తం: రూ. 10,14,382.00 | 10.04.2025 పంపిన తేది: 21.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 9,65,988.04 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, బాలానగర్ మం॥, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద, బాలానగర్ గ్రా॥, సంజీవయ్య కాలనీ వద్ద 145 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 6-2-55 (పాత ఇం.నెం. 2-55) (పిటిఐఎన్ నెం. 1140600293) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: శ్రీ మైసయ్య యొక్క ఇం.నెం. 2-54, పడమర: శ్రీ పోచయ్య యొక్క ఇం.నెం. 2-56, ఉత్తరం: శ్రీ బి పోచయ్య యొక్క ఇల్లు, దక్షిణం: 15' వెడల్పు రోడ్డు. | |
| 19 | 1. శ్రీ కృష్ణా డైరీ ఫామ్ (రుణగ్రహీత), 2. బాలగోని కేతమ్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. బాలగోని కృష్ణ యాదవ్ (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 16.03.2022 రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005002311 రుణ మొత్తం: రూ. 10,00,000.00 | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 9,81,882.32 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, జిహెచ్‌ఎంసి ఉప్పల్ సర్కిల్ క్రింద, ఉప్పల్ గ్రా॥, భరత్‌నగర్, గ్రామకంఠం వద్ద 120 చ॥గ॥లు లేదా 100.32 చ॥మీ॥ల విస్తీర్ణములోని 650 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 2-6-91 భాగము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: శ్రీ ఇ. నర్సింహ యొక్క ఇల్లు, పడమర: ఇంటి నెం. 2-6-91 భాగము, ఉత్తరం: శ్రీ ఎ. పాపి రెడ్డి యొక్క ఇల్లు, దక్షిణం: 10' వెడల్పు రోడ్డు. | |
| 20 | 1. శ్రీ శ్రీ సేవాలాల్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ (రుణగ్రహీత), 2. ముదావత్ చందు (సహ-రుణగ్రహీత) 3. ముదావత్ లాలు (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 4. ముదావత్ రూప్లి (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేది: 04.04.2025. మంజూరు తేది: 08.12.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014025 రుణ మొత్తం: రూ. 15,20,191/- | 15.04.2025 పంపిన తేది: 17.04.2025 09.04.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 15,72,490.12 మరియు వడ్డీ & ఇతర చార్జీలు |
| | సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మం॥, వెంకటాపూర్ తాండ గ్రామపంచాయతీ మరియు పద్మల్ రెవెన్యూ గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణము 553.00 చ॥గ॥లలోని 675.00 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల ఎ.సి.సి. గృహము ఇం.నెం. 15-96 (పిటిఐఎన్ నెం. 328175801402) యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఎం. మేగ్య యొక్క ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: గోబ్య యొక్క ఇల్లు. | |

సదరు బకాయిలు 60 (అరవై) రోజులలోగా తిరిగి చెల్లించడములో విఫలమైతే చట్టములోని నిబంధనల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు జప్తు చేయడం దిగువ సంతకముదారుకు తప్పనిసరి అవుతుంది. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకము, లీజు, ఇతరత్ర ఏ రూపములోనైన ఇందులో తెలిపిన స్థిరాస్తులలో దేనితోనైన వ్యవహరించడం నుంచి లేదా బదిలీ చేయడం నుంచి నిరోధించబడతారు. ఈ నిబంధనలలో దేనినైన ఉల్లంఘిస్తే నేరమవుతుంది. చట్టము క్రింద శిక్షించబడగలరు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద కలదు. రుణగ్రహీత(లు) తాము కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుంచి ఏ పనిరోజునైన సాధారణ పనివేళల్లో పొందవచ్చును.
ప్రదేశం: తెలంగాణ — సం/- (అధీకృత అధికారి)
తేది: 26.04.2025 — యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**చేవెళ్ల, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** చేవెళ్ల మండల పరిధి రావులపల్లి గ్రామానికి చెందిన దాదాపు 25 మంది వివిధ పార్టీల యువకులు డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో,మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈనెల 27న జరగబోయే టిఆర్ఎస్ రజకోసవసభ ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలను ప్రజలను తరలించి, విజయవంతం చేయాలని అన్నారు.

సంపాదకీయం

# పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !




భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబారి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హాఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశత్రువుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్య్ర సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్య్ర సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ-రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైఫుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్‌ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

## పాక్‌లో తిష్టవేసి మాస్టర్ ప్లాన్స్ వేస్తున్న టెర్రర్ గ్రూపులు.. హాఫీజ్ సయీద్ ఇందులో మాస్టర్ మైండ్

**న్యూఢిల్లీ, (నినాదం):** కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హాఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి.





గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్‌ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునది జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తన వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. ఇందులో లాంగ్ రేంజ్ దాడులు, శత్రు స్థావరాలపైన దాడుల వంటి వాటిని నిర్వహించాయి. వైమానిక దళాని చెందిన కీలక ఆస్తులు పలు వైమానిక స్థావరాల నుంచి తూర్పు వైపుగా తరలించినట్లు- తెలుస్తోంది. పంజాబ్ అంబాలాలో, పశ్చిమ బెంగాల్ హాషిమారాలో వైమానిక దళం రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను మోహరించింది.

# న్యూయార్క్ టైమ్స్ పైత్యం

## పహల్గాం వార్త ప్రజెంటేషన్‌లో తప్పిదం.. తీవ్రంగా తప్పపట్టిన అమెరికన్ ప్రభుత్వం

**వాషింగ్టన్, (నినాదం):** పహల్గాం ఉగ్రదాడిపై అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ కవరేజీని అక్కడి ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ- మెజార్టీ' ఎక్స్ హ్యాండిల్‌లో ఈ మేరకు పోస్టు చేసింది. వాస్తవానికి ఆ పత్రిక ప్రచురించిన పహల్గాం ఘటన వార్తలో.. దాడి చేసిన వారిని 'టెర్రరిస్టు'లుగా కాకుండా తప్పుదోవ పట్టించేలా 'మిలిటెంట్లు'గా చిత్రీకరిస్తూ శీర్షికను పెట్టింది. అంతేకాదు వార్తలో కూడా మిలి-టె-ంట్లు-, గన్‌మెన్‌లు అని రాసుకొచ్చింది. అలాగే ఇది ఓ సాధారణ కాల్పుల ఘటనలా రాసింది. ఈ వార్త క్లిప్పింగ్‌ను ఎర్రటి అక్షరాలతో సరిచేసిన 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ- మెజార్టీ' ఎక్స్‌లో పోస్టు చేసింది. హేయ్ న్యూయార్క్ టైమ్స్. నీకోసం ఈ తప్పు మేము సరిచేశాము. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇది 'ఉగ్రదాడి'. ఏది ఏమైనప్పటికీ భారత్ లేదా ఇజ్రాయెల్‌లో ఉగ్రవాదం విషయానికి వచ్చేసరికి న్యూయార్క్ టైమ్స్ నిజాలను మాయం చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇదిలావుంటేభారత్‌పై అమెరికా విదేశాంగశాఖను ప్రశ్నించి.. ఏదైనా వ్యాఖ్యలు చేయిద్దామని



ప్రయత్నించిన పాక్ జర్నలిస్టుకు భంగపాటు ఎదురైంది. దీనికితోడు పహల్గాం దాడి విషయంలో వాషింగ్టన్ న్యూఢిల్లీకి ఎంత అండగా ఉందో చెప్పే ఘటన మరొకటి చోటు-చేసుకొంది. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొనడంపై అమెరికా విదేశాంగ ప్రతినిధి టామ్మీ బ్రూస్‌ను ఓ పాక్ జర్నలిస్టు అడిగాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. నేను దానిపై ఎటువంటి వ్యాఖ్యలు చేయను. మనం ఇంకో సబ్జెక్టు మాట్లాడుకుందాం. ఇప్పటికే అధ్యక్షుడు ట్రంప్, మంత్రి మార్కో రూబియో మాట్లాడారు. అందుకే ఆ విషయంపై నేను మాట్లాడను. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తాను. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తాను. ఈ హీనమైన దాడికి పాల్పడిన వారికి శిక్ష పడాలని కోరుకుంటాను అని పేర్కొన్నారు. ఇక ఈ దాడి వెనక పాక్ హస్తం ఉందని భావిస్తున్నారా.. ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నిస్తారా అన్న ప్రశ్నలకు కూడా ఆమె స్పందించారు. పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు మనం చూస్తున్నాం. వాటిని చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాం. జమ్మూకశ్మీర్‌పై ఎటువంటి పొజిషన్ తీసుకోలేదని వ్యాఖ్యానించారు. ఈ దాడిపై తన సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ తొలిరోజే పోస్టు చేశారు. కశ్మీర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. తీవ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తుంది. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. ప్రధాని మోదీ, భారత ప్రజలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు.

## ఉపప్రధాని ఇషాక్‌దార్ వ్యాఖ్యలు

# అమానుషం

### టెర్రరిజాన్ని పోషించేదిగా ఉన్నాయి

### క్రికెటర్ డానిష్ కనేరియా పోస్ట్



**వాషింగ్టన్, (నినాదం):** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఘటనపై పాకిస్థాన్ ఉప ప్రధానీ ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీశాయి. ఉగ్రవాదులను 'స్వాతంత్య్ర సమరయోధులు' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారు. దీనిపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పటికే పాక్ ప్రధానీ మౌనంగా ఉండటంపై ప్రశ్నల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.పాకిస్థాన్ ఉప ప్రధాని ఉగ్రవాదులను ఫ్రీడమ్ ఫైటర్స్ అంటూ సంబోధించారు. ఇది అవమానక రమే కాకుండా.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు- అయిందని డానిష్ పోస్టు పెట్టాడు. ఇప్పటికే పాకిస్థాన్ ఉగ్రవాదులను కాపాడటంతోపాటు ఆశ్రయం కల్పించడంపై డానిష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాక్ లేదా ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టంచేశాడు. నేను ఇక్కడ పాకిస్థాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్ర వాదం చేతిలో పాక్ తీవ్రంగా బాధపడుతోంది. శాంతి కోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. ఉగ్రవాదు లకు ఆశ్రయం కల్పించేవారు కాదు. నేను గర్వంగా పాక్ క్రికెట్ జెర్సీని ధరించా. మైదానంలో నా చెమటను చిందించా. చివరికి నన్ను ట్రీట్ చేసిన విధానం కూడా పహల్గాం బాధితులకు భిన్నంగా లేదు. హిందువుగా ఉన్నందుకే లక్ష్యంగా మారా. ఉగ్రవాదాన్ని సమర్థించేవారు సిగ్గుపడాలి. హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి. నేనెప్పుడైనా మానవత్వం, వాస్తవం వైపే నిలబడతా. పాకిస్థాన్ ప్రజలు కూడా ఇలానే ఉంటారని భావిస్తున్నా. వారిని తప్పుదోవ పట్టించొద్దని సుదీర్ఘమైన పోస్టు పెట్టాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించకపోవడంపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు. ప్రధాని షరీఫ్‌కు వాస్తవం తెలుసంటూ వ్యాఖ్యానించాడు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు పేర్కొన్నాడు.

# పాక్‌లో ఉగ్రదాడులకు భారత్ ప్లాన్

## రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు .. పాక్‌కు తిరిగి చేరుకుంటున్న పౌరులు

**ఇస్లామాబాద్, (నినాదం):** పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ పూర్తి యుద్ధానికి బదులుగా, విస్తృత ఉగ్రవాద దాడిని ప్లాన్ చేస్తోందని ఆరోపించారు.మా సమాచారం ప్రకారం, భారతదేశం పూర్తి యుద్ధానికి బదులుగా పాకిస్తాన్ అంతటా విస్తృత ఉగ్రవాద దాడులను ప్లాన్ చేస్తోంది. ఆ ఉగ్రవాద దాడుల్ని తిప్పికొట్టేందుకు మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాము. అయితే, అలా జరిగితే, అది ప్రతిఫలంగా ఉంటుంది. పాక్ పౌరులు సురక్షితంగా లేకుంటే, వారిపై దాడి జరిగితే, భారత పౌరులు సురక్షితంగా ఉండరు. భారత్ చేసిన దాడి కారణంగా ఒక్క పాకిస్తాన్ పౌరుడు మరణించినా, భారతదేశం భారీ మూల్యం చెల్లించేలా చేస్తాం అని ఆసిఫ్ అన్నారు. పాకిస్తాన్ తన



సార్వభౌమాధి, కారం, భద్రతకు ఏదైనా ముప్పు కలిగితే దృఢమైన ప్రతిస్పందన ఎదుర్కుంటారని భారత్‌కి వార్నింగ్ ఇచ్చింది. భారత్ రాజకీయ ఎజెండానున ముందుకు తీసుకెళ్లడానికి పహల్గామ్ వంటి సంఘటనల్ని వాడుకుంటుందని పాకిస్తాన్ జాతీయ భద్రతా కమిటీ- సమావేశం తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది. సింధు జలాల ఒప్పందం రద్దుని యుద్ధ చర్యగా పాకిస్తాన్ అభివర్ణించింది. పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్ లోలోపల భయపడుతూనే, భారత ప్రతీకారాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎల్ఓసీ వద్ద పాకిస్తాన్ తన సైన్యాన్ని మోహరించింది. పాక్ ప్రధాని షెహజాబ్ షరీఫ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. దీని తర్వాత, భారత్‌పై ప్రతీకార చర్యలకు పాల్పడింది. భారత విమానాలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేయడంతో పాటు- ద్వైపాక్షిక ఒప్పందాలను నిలిపేస్తున్నట్లు, వాణిజ్యాన్ని నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉంటే, భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు గుండా తమ దేశానికి తిరుగు ప్రయాణమయ్యారు. పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న తర్వాత సార్క్ వీసా పథకం ద్వారా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ వాసుల్ని 48 గంటల్లోగా తిరిగి తమ దేశానికి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసిందే. దీంతో వివిధ కారణాల దృష్ట్యా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ జాతీయుల్లో కొందరు గురువారం అటారీ-వాఘా సరిహద్దు గుండా వెనక్కు వెళ్లిపోయారు. తమ బంధువులను కలుసుకునేం దుకు 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని, ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కరాచీకి చెందిన ఓ కుటుంబం తెలిపింది. కేంద్ర ఆదేశాల మేరకు బుధవారం అధికారులు అటారీ- వాఘా సరిహద్దును మూసివేశారు.

# విలక్షణ వ్యక్తిత్వం... ఎంఎస్‌ఆర్‌కే సొంతం



విచిత్ర మనస్తత్వం....నిక్కచ్చిగా వ్యవహరించే నైజం. కుండలు బద్దలు కొట్టినట్లు మాట్లాడే ముక్కుసూటి తనం, నిండైన అమాయకత్వం, మచ్చలేని రాజకీయ జీవితం... వెరసి ఎం.సత్యనారాయణ రావు వ్యక్తిత్వం. మాచినేని సత్యనారా యణ రావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. ఎం ఎస్ ఆర్ అంటే తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలం వెదిర గ్రామంలో ఎంఎస్‌ఆర్ జనవరి 14, 1934న జన్మించారు. విద్యార్థి దశ నుండే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై స్పందించే వారు. హైదరాబాద్ లో వి.వి. కళాశాలలో చదువు తున్నపుడు తన గొంతు వినిపించే వారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో ఆయన చెన్నారెడ్డి లాంటి నాయకులతో కలిసి చురుకుగా పాల్గొన్నారు. 1971లో తెలంగాణ ప్రజా సమితి ఎంపీగా ఎంఎస్‌ఆర్ గెలుపొందారు. అనంతరం మరో రెండు పర్యాయాలు కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. 14 ఏళ్ల పాటు ఎంపీగా కొనసాగారు. 1980 నుండి 1983 వరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన పార్టీ వ్యవహారాల్లో ఇందిరా గాంధీతో సన్నిహితంగా ఉన్నారు.

1990-94 వరకు ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2000 నుంచి 2004 వరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎంఎస్‌ఆర్ పనిచేశారు. 2004-07 వరకు దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి మంత్రివర్గంలో దేవాదాయ, క్రీడ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేశారు. 2007 తర్వాత ఆర్టీసీ చైర్మన్‌గా ఎం.సత్యనారాయణ రావు తిరిగి సేవలందించారు. 77-79 లోక సభ సభ్యుడుగా, హౌస్ కమిటీ బాధ్యునిగా ఆస్ట్రేలియా మరియు ఇతర దేశాలకు పార్లమెంటరీ ప్రతినిధి సభ్యునిగా వెళ్లారు.ఇందిరాగాంధీతో పాటు నెహ్రూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. చాలా సందర్భాల్లో ఆయన హైకమాండ్‌కి ఎదురు తిరిగేవారు కూడా. ఆయన ఎప్పుడు ఎలా స్పందిస్తారో అని హైకమాండ్ ఒక్కోసారి ఆందోళన చెందేది. తన పర భేదం లేకుండా వ్యాఖ్యానాలు చేసేవారు. అవి అప్పుడప్పుడు సంచలనాలుగా మారేవి. రాజకీయాలు వేడెక్కేవి. అలా ముఖ్యమంత్రిగా వైఎస్ ఉన్న సమయంలో సహచర మంత్రిగా 2006లో, టిఆర్ఎస్ చీఫ్ కెసిఆర్ ను సవాలు విసిరి కరీంనగర్‌లోక్ సభ ఉప ఎన్నికకు కారణమై, కేసిఆర్ గెలుపుకు బాధ్యులుగా, రాజీనామా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా ఎంఎస్ఆర్ విసిరిన సవాలుకు ప్రతిస్పందనగా కెసిఆర్ 2006 లో తెలంగాణకు ఎంపి పదవికి రాజీనామా చేశారు.తెలంగాణ వాదిగా, ఎంపీగా, మంత్రిగా ఎమ్మెస్సార్ ప్రత్యేక శైలి కనబరిచారు. ఇందిరా గాంధీతో సన్నిహితంగా మెలిగిన ఆయన... రాజకీయాలు బహు దూరంగా పైలెట్ గా ఉన్న రాజీవ్ గాంధీని, ఇందిర కోరిక మేరకు తానే రాజీవ్ ను మెప్పించి ఒప్పించి రాజకీయాల్లోకి తెచ్చానని చెపుతుండే వారు.

ఎం.ఎస్. ఆర్. కు కరోనా సోకి, తీవ్రత అధికం కావడంతో, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించించబడి, చికిత్స పొందుతూ, 2021 ఏప్రిల్ 26న తుదిశ్వాస విడిచారు. తెలంగాణ వాదిగా, ఎంపీగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ఆర్టీసీ చైర్మన్ గా ఎమ్మెస్సార్ ప్రత్యేక శైలి కనబరిచి, రాజకీయాల్లో ముక్కుసూటి మనిషిగా పేరొందిన ఎం ఎస్ ఆర్ మృతితో తెలంగాణ ఒక నిబద్ధత కలిగిన రాజకీయ నాయకున్ని కోల్పోయింది.

# అసమాన గణిత శాస్త్రజ్ఞుడు రామానుజుడు

**ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్. గత సహస్రాబ్దిలో ప్రపంచానికి అత్యుత్తమ గణితశాస్త్ర సిద్ధాంతాలను, సూత్రాలను అందించిన అత్యుత్తమ అ'గణిత' మేధావి శ్రీనివాస రామానుజన్ భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణం.అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (డిసెంబర్ 22, 1887ఏప్రిల్ 26, 1920) 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు.**

ఆయనకు పది సంవత్సరాల వయసులోనే గణిత శాస్త్రంతో అనుబంధం ఏర్పడింది. పదమూడేళ్లకే ఎస్ఎల్ లోనీ త్రికోణమితిపై రాసిన పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాదు తను సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించారు.కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ గణితం మీదే శ్రద్ధ చూపి మిగిలిన సబ్జెక్టులపై దృష్టి పెట్టక పోవడంతో ఎఫ్.ఎ. పరీక్ష తప్పారు. ఆ తరువాత

## శ్రీనివాస రామానుజన్ వర్ధంతి

మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కాలేజీలో చేరారు. అక్కడ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై రామానుజన్ విశేష పరిశోధనలు చేశారు. 1729 సంఖ్యను రామానుజన్ సంఖ్యగా పిలుస్తారు. తీవ్రమైన అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్నప్పుడు కూడా హార్డీతో 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజెప్పి ఆయన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేశారు. రామానుజన్ అనారోగ్యంతో హాస్పిటల్లో వున్నపుడు, హార్డీ ఆయనను పలుకరించటానికి వెళ్లి మాటల మధ్యలో తాను వచ్చిన కారు నంబరు 1729, దాని ప్రత్యేకత ఏమైనా ఉన్నదా ? అని అడిగారు. అందుకు రామానుజన్ తడుము కోకుండా ఆ సంఖ్య ఎంతో చక్కని సంఖ్య అని, ఎందుకంటే రెండు విధాలుగా రెండు ఘనముల మొత్తముగా వ్రాయబడే సంఖ్యా సమితిలో అతి చిన్నసంఖ్య అని తెల్పారు. (1729 = 1గీ3 ం 12గీ3 = 9గీ3 ం 10గీ3 ). ఈ సంఘటన గణితంపై ఆయనుకున్న అవ్యాజమైన అనురాగానికి, అంకిత భావానికి నిదర్శనం.

మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను అలవోకగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి, ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వారు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ



రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం..

15ఏళ్ళకే రామానుజన్‌లోని తెలివితేటలను ప్రపంచానికి చాటడానికి దోహదం చేసిన గ్రంథం జార్జ్ స్మూచ్‌సిడ్జ్‌కార్ రాసిన 'సినాప్సిస్'. అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్దపెద్ద ప్రొఫెసర్‌లు సైతం అర్థం చేసుకోలేకపోయిన ఈ సిద్ధాంతాలను, సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవారు. 3,500 గణిత ఫలితాలను సమీకరించిన రికార్డును సొంతం చేసుకున్న మేధావి.

1903లో మద్రాసు విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్ వచ్చింది. లెక్కల వల్ల కొడుకుకి పిచ్చి పడుతుందేమోనని భయపడిన రామానుజం తండ్రి ఆయనకు పెళ్ళి చేశారు. సంసారం గడవటం కోసం 25 రూపాయల వేతనం మీద రామానుజన్ గుమాస్తాగా చేరారు. చిత్తు కాగితాలను కూడా బహు జాగ్రత్తగా వాడుకుంటూ గణితమే లోకంగా బతికేవారు. గణితంలో ఆయన ప్రదర్శిస్తున్న ప్రజ్ఞను చూచి ఏ డిగ్రీ లేకపోయినా మద్రాసు విశ్వ విద్యాలయం నెలకు 75 రూపాయల ఫెలోషిప్ మంజూరు చేసింది. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా.వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డి (1877-1947)కి పంపారు.

ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్సిటీకి ఆహ్వానించారు. జీవిత చరమాంకంలో రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి. 33 ఏళ్ళకే ఆయన 1926, ఏప్రిల్ 26న మరణించారు. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలెజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగానూ, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ గౌరవం పొందిన రెండో భారతీయుడిగానూ ఆయన చరిత్రకెక్కారు. రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళ నాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 2012లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. 125వ జయంతి సందర్భంగా 2014ను భారత ప్రభుత్వం జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వారు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన విదేశీ ప్రొఫెసర్ హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం..

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# జగన్ హయాం కన్నా మిన్నగా అప్పులు

**- చంద్రబాబు సర్కార్‌పై మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు**

**అమరావతి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చారు.. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ప్రచారం చేశారు.. కలెక్టర్ కార్యాలయాలు కూడా తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు.. ఇప్పుడు, చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు.. ప్రపంచ ఆర్థిక వేత్తలకు కూడా చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు.. చంద్రబాబును సీఎంని చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు.. జగన్ చేసిన అప్పులు కూడా తీరుస్తారని డబ్బాలు కొట్టారు.. ఆయనకు వత్తాసు పలికే పవన్ మాటలు నమ్మి ప్రజలు ఓటేశారు.. ఇప్పుడు తలకు మించిన అప్పులు చేస్తున్నారు అని పేర్ని నాని తెలిపారు. ఇక, కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేస్తున్నారని వైసీపీ నేత పేర్నినాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్ధతి ప్రకారం అప్పులు తీసుకుంటారు.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయటం లేదు.. బిల్డపు బాబారు చంద్రబాబు, చిన్న బిల్డప్ బాబారు పవన్ కళ్యాణ్ ఎన్నో కథలు చెప్పారు.. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్పారు.. రాష్ట్రం అంటే అమరావతి మాత్రమే అన్నట్లు-గా లక్ష కోట్లు- ఖర్చు చేస్తున్నారు.. తగుదునమ్మా అన్నట్లు-గా మరో 44 వేల ఎకరాలు భూములు తీసుకుంటు-న్నారు.. అసలు రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటు-న్నారు అని ప్రశ్నించారు. వెరీసపూరిత మాటలతో ఓట్లు- వేయించుకుని విరీ సంపద పెంచుకుంటున్నారు.. ఇవాళ చూస్తే చంద్రబాబు ఆస్తులు పెరిగాయి.. స్పెషల్ ఫ్లైట్‌లో తిరుగుతున్నారు.. డిప్యూటీ- సీఎం విమానాలు, హెలిక్రాఫ్టర్లలో తిరుగుతున్నారంటూ పేర్నినాని మండిపడ్డారు. ఇక, జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు 3.32 లక్షల కోట్లు- అని మాజీ మంత్రి పేర్నినాని అన్నారు. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పా-టైన ప్రభుత్వం సరాసరి అప్పులు 1.03 లక్షల కోట్లు- చేసిందన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పు 40 వేల కోట్లు-.. జగన్ తెచ్చిన అప్పుల్లో 2.70 లక్షల కోట్లు- డీబీటీ-ల ద్వారా ప్రజలకు ఇచ్చారు.. జగన్ చేసిన అప్పులకు లెక్కుంది.. ఏడాది కూడా తిరక్కముందే 1.47 లక్షల కోట్లు అప్పులు చేసి ఏం చేశారు అని ప్రశ్నించారు. ఇక, చంద్రబాబు వాళ్ల అబ్బాయి లోకేష్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు.. హామీలు అడిగితే భయం వేస్తుంది అని చెబుతారు.. ఇప్పుడేవెరీ చెవిలో చెప్పాలి అంటున్నారు.. రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేయటం కోసం జీవో కూడా విడుదల చేస్తున్నారని పేర్నినాని పేర్కొన్నారు.



## శాంతిభద్రతలపై రాజీలేదు

- **డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



**కాకినాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమకార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల మంతా సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు-మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు- మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు- చెప్పారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## పీఎస్ఆర్‌కు మూడు రోజుల పోలీస్ కస్టడీ

**అమరావతి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు కస్టడీ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఆయన్ను వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయస్థానం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. ఆది, సోమ, మంగళవారాల్లో సీఐడీ అధికారులు ఆయన్ను కస్టడీకి తీసుకోనున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారించనున్నారు. న్యాయవాదుల సమక్షంలో విచారణ చేయాలని కోర్టు ఆదేశించింది. ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జెత్వానీ, ఆమె కుటుంబ సభ్యులపై అక్రమ కేసు బనాయించి వేధించిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టయ్యారు. ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైల్లో రిమాండు ఖైదీగా ఉన్నారు.

## పిఠాపురంలో వందపడకల ఆస్పత్రికి పవన్ శంకుస్థాపన

**కాకినాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏపీ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడం అని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే యాక్షన్ తీసుకుంటాం అని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఇక, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సారథ్యంలో పిఠాపురం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది అని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశాం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం అని వెల్లడించారు.

## మధుసూధన్ రావు కుటుంబ సభ్యులకు పరామర్శ

**- తన గుండె చెదరిందనన్న నటి అనన్య నాగళ్ల**



**నెల్లూరు, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** సినిమా పరిశ్రమనుంచి పవన్ తప్ప ఎవ్వరూ పహల్గామ్ బాధితుల ఇళ్లకు వెళ్లలేదు. కానీ, హీరోయిన్ అనన్య నాగళ్ల మాత్రం నెల్లూరు కావలిలో ఉన్న మధుసూదనరావు ఇంటికి వెళ్లింది. మధుసూదనరావు కుటుంబసభ్యుల్ని పరామర్శించింది. మధుసూదనరావు పార్థివదేహానికి నివాళులు అర్పించింది. అనంతరం అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడింది. మీడియా ప్రతినిధులతో మాట్లాడిన తర్వాత అక్కడినుంచి వచ్చేసింది. గురువారం ఇందుకు సంబంధించి తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో పహల్గామ్ ఘటన గురించి చెబుతూ ఎమోషనల్ అయింది. పహల్గామ్ సంఘటన నాకెంతో బాధను కలిగించింది. ఈ రోజు నేను ఒక ఈవెంట్ కోసం నెల్లూరుకి వచ్చాను. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వ్యక్తి నెల్లూరు పక్కన కావలి అని తెలుసుకొని చూసేందుకు వచ్చాను. మతం పేరు తెలుసుకుని మరీ చంపేయడాన్ని నేను తీసుకోలేకపోతున్నాను. మధుసూదనరావు గారి ఆత్మకు శాంతి కలగాలి. వారి కుటు-ంబానికి దేవుడు మనోధైర్యం ప్రసాదించాలి. భారత యువతగా మనం ఇలాంటి ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు మన ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటు-న్నాను' అని పేర్కొన్నారు. నివాళులు అర్పిస్తున్న ఫొటోను, మీడియాతో మాట్లాడుతున్న ఫొటోను కూడా పోస్టులో షేర్ చేశారు.

# కశ్మీర్‌లో నరమేధం దారుణం

**- విజయవాడలో జనసేన మానవహారం**

**విజయవాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** జమ్ముకశ్మీర్‌లో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు చంపడం అత్యంత దుర్మార్గమని ఏపీ పౌర సరఫరాలశాఖ మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ-ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ జనసేన ఆధ్వర్యంలో విజయవాడలోని పాత బస్టాండ్ కూడలి వద్ద నిర్వహించిన మానవహారంలో మాజీ మంత్రి సామినేని ఉదయభానుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు మూడు రోజుల పాటు- నిరసన కార్యక్రమాలు చేపట్టామని మనోహర్ చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు తామంతా అండగా ఉంటామన్నారు. ఎంతటి బాధ ఉన్నా ఇలాంటి ఘటనలు జరిగిన సమయంలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కావలిలో జనసేన నేత మధుసూదన రావు భౌతికకాయాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారని నాదెండ్ల పేర్కొన్నారు. జరిగిన దుర్ఘటన గురించి ఆయన భార్య చెబుతుంటే కన్నీరు ఆగలేదన్నారు. ఈ సమయంలో భారత పౌరులంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అండగా నిలవాలన్నారు.



జనసేన పక్షాన కొవ్వొత్తుల ర్యాలీ, మౌన దీక్షలు, ఇవాళ మానవహారం నిర్వహించామని మనోహర్ వెల్లడించారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు, కుల, మతాలు చూడవద్దని, భారతీయులుగా మనవాళ్లకు అండగా నిలవాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు జనసేన పక్షాన కూడా సాయం చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

- **అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు**
- **ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి**

**విశాఖపట్టణం, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళు లర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని ధైర్యం చెప్పారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని,



టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

# 8న విశాఖలో తలసేమియా రన్

- **ఎన్టీఆర్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి**

**విజయవాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** తలసేమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. తలసేమియా బాధితులకు అండగానిలవాలని సంకల్పించామని అన్నారు. విజయవాడలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ గొప్ప లక్ష్యం కోసం ఈ రన్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో పాల్గొని తలసేమియా బాధితులకు అండగా



వుంటామన్న భరోసా కల్పిద్దామని

పిలుపునిచ్చారు. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. చాలా మందికి తలసేమియా వ్యాధి గురించి అవగాహన ఉండదు. ఈ వ్యాధి బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించాం. ఈ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి నెలా రక్త మార్పిడి చేయాలి. మనం చేసే గొప్ప సేవ రక్తదానమే.. అందరూ 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి. తలసేమియా బాధితుల కోసం ఈ రన్‌లో పాల్గొని వారికి భరోసా కల్పిద్దాం. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగునిస్తుంది'అని భువనేశ్వరి అన్నారు.

# నామమాత్రపు ధరలకు చెరువులో మట్టి

- **రైతులు ఉపయోగించుకోవాలన్న మంత్రి**

**విజయవాడ, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** రైతుల అవసరాల కోసం చెరువుల్లో పూడిక తీసిన మట్టిని, క్యూబిక్ మీటర్ ఒక్క రూపాయుకే, రైతులకు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం ఇచ్చారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. చెరువుల్లో పూడిక తీయడంతో పాటు రైతుల పంట పొలాలకు సారవంతమైన మట్టి లభిస్తుంది అన్నారు. విజయవాడలోని జలవనరుల క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్ కు ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం. వెంకటేశ్వరరావు, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. గత 6 ఏళ్ళ నుంచి సీఈ స్థాయి నుంచి కింది స్థాయి ఏఈఈ ఉద్యోగుల వరకు ప్రమోషన్స్ కు నోచుకోని, 466 మందికి పదోన్నతులను జలవనరుల శాఖ కల్పించిందని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. అయితే, గత ప్రభుత్వం



లష్కర్లకు ఎగ్గొట్టిన ఏడాది జీతం బకాయిల కోసం సుమారు 9 కోట్ల 57 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అలాగే, ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుల్లో పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బీజేపీపైనే మా పోరాటం : వైఎస్ షర్మిల

**అమరావతి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బీజేపీపైనే మా పోరాటం ఉంటుందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ఈ నెల 9న ఏఐసీసీ ఆధ్వర్యంలో అహ్మదాబాద్‌లో జరిగిన మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే తదుపరి కార్యక్రమాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. దీనిపై ఇవాళ ఏపీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశంలో చర్చించారు.



ఈ సమావేశానికి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, మాజీ పీసీసీ రాఘువీరా రెడ్డి సహా ఏపీ కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాగాన్ని బీజేపీ అడుగడుగున అవమానాలకు గురి చేస్తుందని, రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బీజేపీపై పోరాటం చేయాలని సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. అలాగే బీజేపీ చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా.. ప్రజల ముందు బీజేపీ వైఖరిని ఎండగడతామని స్పష్టం చేశారు. ఇక అహ్మదాబాద్ రిజల్యూషన్‌ను గడప గడపకు తీసుకెళ్లాలని, అందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఇందులో భాగంగా 40 రోజులు పాటు రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక న్యాయంపై క్యాంపైన్ చేయాలని అన్నారు. రాజ్యాంగం సమాన హక్కులు అందరికీ కల్పించింది. కానీ కొందరికే మేలు చేసేలా బీజేపీ పాలన ఉందని సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ సిద్ధాంతం న్యాయ పథ్ అని, అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ పోరాటం ఉంటుందని షర్మిల వ్యాఖ్యానించారు.


UNITY Small Finance Bank

**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయము : బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ- 110057

కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**డిమాండ్ నోటీస్ సెక్షన్ 13(2) క్రింద**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్) లోని నిబంధనల క్రింద.
రూల్ 3తో చదవుబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(ల)ను నోటీసు(ల)లో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్స్ ప్రకారం అందజేచబడలేదు, అందువలన సదరు నోటీసు(ల)ను సర్వీసు యొక్క ప్రత్యామ్నాయ విధానము అనగా వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(ల)కు అందజేయబడుతుంది.

| క్ర.సం. | రుణ ఖాతా వివరాలు | సెక్యూర్డ్ ఆస్తులు |
|---|---|---|
| 1. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>1) బాల సాయిబాబు ప్యాకింగ్ సొల్యూషన్స్ (రుణగ్రహీత)<br>2) దుర్గ ఇందుర్తి (సహ-రుణగ్రహీత)<br>3) ఇందుర్తి బాల సాయిబాబు (సహ-రుణగ్రహీత్ తనఖాదారు)<br>మంజూరు తేదీ: 29/03/2024<br>రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005017078<br>రుణ మొత్తం: రూ. 11,67,039.00/-<br>ఎన్‌పిఎ తేదీ: 04/04/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/04/2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 08/04/2025 నాటికి రూ. 12,16,655.92/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | బాపట్ల జిల్లా, చీరాల ఉప జిల్లా, చీరాల మండలం, ఈపురుపాలెం శివారు, తోటవారిపాలెం గ్రామ పంచాయతీ, 3వ బ్లాక్, ఈపురుపాలెం గ్రామం డి.నెం. 497లో ఉన్న స్థిరాస్తి, 242 చదరపు గజాల స్థలం, ఎసిసి షీటెడ్ ఇల్లు కలిగిన డోర్ నెం. 3-77ఎ యావదాస్తి. సరిహద్దులు:<br>**సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):**<br>తూర్పు: పాపన పోతురాజు ఆస్తి.<br>పశ్చిమం: గంగిశెట్టి ఉబ్బారావు ఆస్తి.<br>ఉత్తరం: రంగినేని సుబ్బారావు ఆస్తి.<br>దక్షిణం: 10 అడుగుల వెడల్పు ప్యాసేజ్ రోడ్డు. |
| 2. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>1) దుండి లక్ష్మీపతిరెడ్డి (రుణగ్రహీత & తనఖాదారు)<br>2) దుండి శ్రీలక్ష్మి (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 28/03/2024<br>రుణ ఖాతా సంఖ్య: USFBVJWLOAN000005017331<br>రుణ మొత్తం: రూ. 15,46,794.00/-<br>ఎన్‌పిఎ తేదీ: 04/04/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/04/2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ. 16,27,303.50/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రార్, ఎం.వి. పాలెం సబ్ రిజిస్ట్రార్, నిజాంపట్నం మండలం, నిజాంపట్నం శివారు, గోకర్ణమఠం గ్రామం, నిజాంపట్నం గ్రామ పంచాయతీ ప్రాంతం నిజాంపట్నం గ్రామంలో 460 చదరపు గజాలు లేదా 384.61 చదరపు మీటర్ల ఇంటి స్థలం మరియు అందులో నిర్మించబడిన ఆర్‌సిసి నివాస భవనం డి.నెం. 298/2ఎ లోని డోర్ నెం. 23-8 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు:<br>**సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):**<br>తూర్పు: పులుగు శివరామకృష్ణ రెడ్డి తండ్రి నాగేశ్వరరెడ్డి స్థలం<br>పశ్చిమం: అక్కల బురకాయలరెడ్డి తండ్రి జయరామిరెడ్డి భూమి<br>దక్షిణం: కుక్కల కృష్ణ రెడ్డి స్థలం<br>ఉత్తరం: పులుగు శివరామకృష్ణ రెడ్డి తండ్రి నాగేశ్వరరెడ్డి స్థలం<br>పైన పేర్కొన్న సరిహద్దులలో 460 చదరపు గజాలు లేదా 384.61 చదరపు మీటర్ల ఇంటి స్థలం అక్కడ నిర్మించబడిన ఆర్‌సిసి నివాస భవనం ప్లింత్ ఏరియా 1092 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. డి.నం.298/2ఎలోని డోర్ నెం.23-8. (ఈ ఆస్తి ఎస్ఆర్ఓ ఎం.వి. పాలెంలోని డాక్యుమెంట్ నం.1728/2019కి అనుసంధానమై ఉన్నది). |
| 3. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>1) జయలక్ష్మి హోటల్ మరియు కిరాణ జనరల్ స్టోర్స్ (రుణగ్రహీత)<br>2) కొమ్మూరి కిషోర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3) కొమ్మూరి జయలక్ష్మి (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 28/06/2023<br>రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005010580<br>రుణ మొత్తం: రూ. 12,82,038.00/-<br>ఎన్‌పిఎ తేదీ: 04/04/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/05/2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ. 13,06,728.61/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | బాపట్ల జిల్లా, చెరుకుపల్లి ఉప జిల్లా, చెరుకుపల్లి మండలం, రాజవోలు గ్రామ పంచాయతీ ప్రాంతం, రాజవోలు గ్రామం, డి.నం. 211/1లో ఆర్‌సిసి భవనంతో కూడిన 198 చదరపు గజాల స్థలం డోర్ నంబర్.1-98, అస్సెస్మెంట్ నెం. 89 కలిగి ఉన్న స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు:-<br>**సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):**<br>తూర్పు: ఆస్తి ఎండారు లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులకు చెందినది.<br>దక్షిణం: ఆస్తి కొమ్మూరి రాజారావు మరియు కొమ్మూరి హైమావతికి చెందినది.<br>పడమర: కళ్యాణ మండపం ఆస్తి.<br>ఉత్తరం: గూడవల్లి నుండి నాగరం ర & భ రోడ్డు.<br>ఈ సరిహద్దుల లోపల 198 చదరపు గజాల విస్తీర్ణం లేదా 165.54 చదరపు మీటర్ల స్థలం ఆర్‌సిసి భవనంతో 722 చదరపు అడుగులు మరియు ఎసిసి రూఫ్ షెడ్ ప్లింత్ ఏరియా 272 చదరపు అడుగులు, ఎసిసి లాట్రిన్ బాత్రూమ్ ప్లింత్ ఏరియా 40 చదరపు అడుగులు. |
| 4. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>1) ప్రమీల డైరీ ఫామ్ (రుణగ్రహీత)<br>2) బొడ్డు దావిదు (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3) బొడ్డు ప్రమీల (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 22/09/2023<br>రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005012356<br>రుణం మొత్తం: రూ. 12,28,834.00/-<br>ఎన్‌పిఎ తేదీ: 04/04/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/04/2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ.12,60,727.22/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | కృష్ణా జిల్లా, వీరుల్లపాడు మండలం, నరసింహారావు పాలెం గ్రామం & గ్రామ పంచాయతీకి చెందిన ఆర్ఎస్ నెం. 5/1బిలో ఆర్‌సిసి డాబా డోర్ నంబర్ 2-129 అసెస్మెంట్ నంబర్: 560తో పాటు 96.8 చదరపు గజాల స్థిరాస్తి యావత్తు. ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా కంచికచెర్ల సబ్-రిజిస్ట్రీ క్రింద ఉన్నది. సరిహద్దులు:<br>**సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):**<br>తూర్పు: రోడ్డు<br>పశ్చిమం: ఎం. యేశోభు ఆస్తి<br>ఉత్తరం: కె. రామకృష్ణ ఆస్తి<br>దక్షిణం: పి. శ్రీనివాసరావు ఆస్తి<br>కొలతలు 96.8 చదరపు గజాల ఆస్తి. |
| 5. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>1) శంకర్ గోల్డ్ వర్క్స్ (రుణగ్రహీత)<br>2) తెలప్రోలు శంకర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3) తెలప్రోలు ఉదయశ్రీ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 15/12/2023<br>రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005014029<br>రుణ మొత్తం: రూ. 15,51,165.00/-<br>ఎన్‌పిఎ తేదీ: 04/04/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 15/04/2025 (17/04/2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ. 16,25,087.44/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | గుంటూరు జిల్లా, బాపట్ల జిల్లా, చెరుకుపల్లి ఉప జిల్లా, చెరుకుపల్లి మండలం, రాజవోలు గ్రామ పంచాయతీ ప్రాంతం, రాజవోలు గ్రామం డి.నెం. 211-1, పాత తలుపు నెం. 2-50 కొత్త తలుపు నెం.-1-1008 వద్ద ఉన్న స్థిరాస్తి మొత్తం 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనంతో కూడిన స్థలంతో స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు:<br>**సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):**<br>తూర్పు: వింజమూరి రాజేంద్ర ప్రసాద్ ఆస్తి.<br>దక్షిణం: మాండ్రు సాంబశివరావు ఆస్తి.<br>పశ్చిమం: పంచాయతీ బజార్.<br>ఉత్తరం: గొర్రె నాగ భూషణం మరియు అతని కుటుంబం యొక్క ఆస్తి.<br>పై సరిహద్దుల లోపల 145.2 చదరపు గజాలు లేదా 121.40 చదరపు మీటర్ల స్థలం మరియు 406 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం. |
| 6. | **రుణగ్రహీత(లు) పేరు:**<br>1) శ్రీనివాస డైరీ అండ్ షీప్ ఫామ్ (రుణగ్రహీత)<br>2) ముత్యాల శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3) ముత్యాల ఉషారాణి (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 03/01/2024<br>రుణ ఖాతా సంఖ్య: - USFBVJWLOAN000005014726<br>రుణ మొత్తం: రూ. 10,28,835.00/-<br>ఎన్‌పిఎ తేదీ: 04/04/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 10/04/2025 (21/04/2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 09/04/2025 నాటికి రూ. 10,77,197.66/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | ఎన్.టి.ఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం, విస్సన్నపేట, సబ్-రిజిస్ట్రీ, నరుకుల్లపాడు గ్రామం & గ్రామ పంచాయతీలోని ఆర్.ఎస్. నెం. 45-3లో ఎసిసి షెడ్, డోర్ నెం. 2-168, అసెస్మెంట్ నెం. 168తో పాటు ఎ. 0.06 సెంట్లు చదరపు గజాల స్థిరాస్తి. సరిహద్దులు:<br>**సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం):**<br>తూర్పు: పంచాయతీ రోడ్డు<br>పశ్చిమం: పంచాయతీ రోడ్డు<br>ఉత్తరం: పంచాయతీ రోడ్డు<br>దక్షిణం: డి. వెంకటేశ్వరరావు ఆస్తి.<br>కొలతలు: 0.06 సెంట్లు లేదా 291.0 చదరపు గజాల ఆస్తి. |

(60) రోజులలో పైన తెలిపిన బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని నిబంధనల క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులను అమలు చేయుటకు దిగువసంతకందారు ముందుకు సాగెదరు. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులలో దేనినైనా బదిలీచేయుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు. ఈ నిబంధనను ఉల్లంఘించినచో చట్టం క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది.
డిమాండ్ నోటీస్ కాపీ రుణగ్రహీత(లు) కోరినట్లయితే దిగువసంతకందారు వద్ద లభ్యమగును, వాటిని ఏదేని పని దినమున వద్ద కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

సం/-
(అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణ
తేది: 26.04.2025


## కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ..

**- మాజీమంత్రి ఎద్దేవా**

**అమరావతి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ అని మాజీమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత పేర్ని నాని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న అప్పుల గురించి మాట్లాడుతూ.. కూటమి పార్టీల అధినేతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నాని.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం వత్తాసుతో ప్రధాని మోడీ అండదండలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు నేరుగా లక్షా 3వేల కోట్ల అప్పు చేసిందని మండిపడ్డారు. ఇదిగాక వివిధ కార్పొరేషన్ల ద్వారా రూ.44 వేల కోట్ల అప్పు తెచ్చారని, ఏడాది కూడా కాకుండానే లక్షా 47 వేల కోట్లకు పైనే అప్పు చేసి ఆశ్యర్యానికి గురి చేశారని విమర్శలు చేశారు. గత ప్రభుత్వంలో జగన్ చేసిన 3 లక్షల 33 వేల కోట్ల రూపాయల అప్పులో 2 లక్షల 90 వేల కోట్ల రూపాయలు ప్రజలకే ఖర్చు పెట్టామని, కరోనా సమయంలో 30 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు. అంతేగాక రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట కోసం 2 లక్షల ఉద్యోగాలను కల్పించామని, ఇప్పుడు వారికి జీతాలు కూడా పెరిగాయని అన్నారు. అలాగే జగన్ చేసిన అప్పులతో మూడు పోర్టుల నిర్మాణం ప్రారంభం, సచివాలయాలు, ఆర్బీకేలు, స్కూళ్ల అభివృద్ధి ఇలా అనేక రూపాల్లో కనిపిస్తున్నాయని వివరించారు. జగన్ తెచ్చిన అప్పు.. ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్క ఉందని, కానీ ఏడాది నిండకుండానే చంద్రబాబు, పవన్, మోడీలు కలిసి చేసిన అప్పు ఏం చేస్తున్నారో చెప్పడం లేదని, అసలు చేస్తున్న ఖర్చుకు లెక్క పత్రం లేదని నాని వ్యాఖ్యానించారు.

# రజతోత్సవానికి దండులా తరలివెల్దాం..

- కోదాడ నియోజకవర్గంలో కనిపించని అభివృద్ధి జాడ...
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు దండులా తరలి వెల్దామని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 14 ఏండ్ల పాటు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలు, హామీలకు కాంగ్రెస్ సర్కారు తిలోదకాలు ఇచ్చిందని మల్ల యాదవ్ విమర్శించారు. అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో చేతులెత్తేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రిని అని చెప్పుకునే ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ, హుజూర్నగర్ లో నిధుల వరద, అభివృద్ధి జాడ ఎక్కడ అని ప్రశ్నించారు. కోదాడలో మా ప్రభుత్వంలో చేసిన అభివృద్దే కనిపిస్తుంది తప్ప కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేల సంఖ్యలో కదలి రావాలని, ప్రతి ఊరికి నియోజకవర్గ కేంద్రంగా బస్సులు, ఇతర వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని, పెద్ద ఎత్తున హాజరై కాంగ్రెస్ పై ప్రజాగ్రహాన్ని వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా మేడేను జరపండి

- సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా




**ఖమ్మం, ఏప్రిల్25( నినాదం న్యూస్):** 139వ మేడే ఉత్సవాలను ఖమ్మం నగరంలో వాడ వాడలా నిర్వహించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్ లో నగర ముఖ్య కార్యకర్తల సమావేశం మహ్మద్ సలాం -అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జానిమియా మాట్లాడుతూ 139వ మేడే ఒక ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతుందన్నారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులకు బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇస్తుందని ఆయన తెలిపారు. కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నంలో బిజెపి సర్కార్ ఉందని మరో పక్క దేశ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి రంగాలు వట్టిపోతున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే 139వ మేడే సందర్భంగా భవిష్యత్తు పోరాటాలకు ప్రతీన బూనాలని జానిమియా తెలిపారు. గతంలో అనేక పోరాటాలకు ఎర్ర జెండా నాయకత్వంవహించి హక్కులు సాధించిందని అటువంటి -ఎర్రజెండా నీడన మరోసారి ప్రజా ఉద్యమాలకు పునరంకితం కావాలన్నారు. మే ఒకటిన వాడ వాడలా అరుణ పతాకాలను -ఆవిష్కరించాలని కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మేధావులతో కలిసి ర్యాలీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా సమితి -సభ్యులు ఏనుగు గాంధీ, తాటి నిర్మల, గాదె లక్ష్మీనారాయణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఎస్, సైదా, మోహన్రావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలి



**సత్తుపల్లి, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** స్థానిక రావి వీరవెంకయ్య భవన్లో కార్మిక సంఘాల జనరల్ బాడీ సమావేశం కోలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, కోలికపోగు సర్వేశ్వరావు లు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు హక్కులను కాలరాచే విధంగా ఉన్నాయని, వాటిని రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని చేయాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. కార్మికులు స్వతంత్ర నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తుందని విమర్శించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల స్థానంలో నూతనంగా తీసుకొచ్చే లేబర్ కోడ్ లు కార్మికుల హక్కులను బలహీనపరుస్తుందని అన్నారు. కార్మికుల శ్రమను దోపిడీ చేసి యాజమాన్యాలకు లాభం చేకూర్చే పెట్టడం కోసం కార్మికుల చట్టాలన్నీ రద్దుచేసి పెట్టుబడిదారుల కు అనుకూలంగా చట్టాలను మార్చిందని వీటి ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో కార్మికులు 12 గంటల నుంచి 16 గంటల వరకు పనిచేయాల్సి వస్తుందని పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయబోతున్నారని సంఘం పెట్టుకునే హక్కు లేకుండా అన్ని యాజమాన్యానికి అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారని మేడే సందర్భంగా అన్ని కార్మికుల అడ్డాల వద్ద మేడేను ఘనంగా నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో, రైతు సంఘాల నాయకులు రావుల రాజబాబు, గోల్డ్ స్పాట్ యూనియన్ నాయకులు హుస్సేన్, మట్టపర్తి సత్యనారాయణ, శ్రీనివాసరావు, హమాలీ నాయకులు వలి, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోలేటి శ్రీహరి, రాము, ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు జి రాము సత్యనారాయణ, ఓల్డ్ టాక్సీ జూనియర్ నాయకులు శ్రీనివాస్, రాంబాబు, చప్పడి భాస్కర్, వెంకటేశ్వరావు లక్ష్మణ్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలో..
## అక్రమ నిర్మాణాల కూల్చివేత



- భారీ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది




**జవహర్‌నగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను శుక్రవారం రెవెన్యూ అధికారులు, భారీ పోలీసు బందోబస్తు మధ్య జెసిబి లతో కూల్చివేశారు. ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకొని కొంతమంది రియల్టర్లు వ్యాపారస్తులు రాజకీయ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి రావడంతో కూల్చివేతలు చేపట్టినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని తక్షణం కూల్చివేతలు చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ స్థలాల్లో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టార ని ఫిర్యాదు రావడంతో పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ మున్సిపల్ సిబ్బంది ఆక్ర ఆక్రమణలు కూల్చివేశారు. కొందరు అక్రమ దారుల మాటలు విని అమాయకులు నష్టపోతున్నారని జవహర్ నగర్ లోని ఊరుకునేది లేదని పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆక్రమణలను ఉపేక్షించే ప్రసక్తే లేదని తెలిపారు.

## హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్తాన్ ముర్దాబాద్



- కద్తాల్‌లో ముస్లిం మైనార్టీల ర్యాలీ
- ఉగ్రవాదులను అంతమొందించాలని పిలుపు

**మహేశ్వరం, అక్టోబర్ 25 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రం లో ముస్లిం మైనార్టీలు ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల చేష్టలపై కదం తొక్కారు. ప్రధానమంత్రి మోడీ ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలంటూ శు క్రవారం నమాజ్ ప్రార్థనల అనంతరం పెద్ద ఎత్తున కదలి వచ్చారు. నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయం లో ముస్లిం ప్రజల భాగస్వామ్యం ఉంటుందని ఎలాంటి సందేహాలు అవసరం లేదని తామందరం భరతమాత బిడ్డలం అంటూ స్పష్టం చేశారు. భారతదేశ ఒక సెక్యూలర్ దేశమని ఇందులో ఎలాంటి సందేహం ఉండబోదని రాజకీయ నాయకులు పార్టీల స్వార్థం వీడి దేశ భద్రతకు దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమయం వస్తే ముందుగా నిలబడేది ముస్లిం పౌరులేనని పాకిస్తాన్ అడ్డగోలు చేష్టలను చూస్తూ ఊరుకోమని భారతమాత బిడ్డలమే అందరం అంటూ నినదించారు. భారత ప్రధానమంత్రి మోడీ ఎలాంటి నిర్ణయం తీసుకున్న తమకు సమంజసమేనని ఈ దేశంలో మాత్రం టెర్రరిజం అనే భూతాన్ని పారద్రోలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు , హైమత్ జానీ , జహంగీర్ అలీ, ఆసిఫ్ అలీ, లాయక్ అలీ, మహమ్మద్ఇర్షాద్, జహంగీర్ బాబా, అక్బార్ అలీ, ఖాజా మైనొద్దీన్, అష్రాఫ్, గౌస్, బాబా, నదీమ్, ఇద్రిస్, మిస్సి, అత్తిక్, జావీద్, భారీ, లతీఫ్, నుభైద్,అబ్దుల్లా. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



**జవహర్‌నగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెందిన యువకుడు పురుగుల మందు తాగి మృతి చెందాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో ఎలుక ఉపేందర్రెడ్డి తల్లి ఉమా తో కలిసి నివసిస్తున్నారు. ఉపేందర్ రెడ్డి (23) ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల నూతన ఇంటి నిర్మాణం కోసం రూ 18 లక్షల మేర అప్పులు అయ్యాయని వాటికి మిత్తిలి కట్టలేక తీవ్రంగా మనోవేదనకు గురయ్యేవాడు. ఈనెల 24న కుటుంబ సభ్యులు నిద్రపోవడంతో కుమారుడు ఉపేందర్రెడ్డి పడకగది నుండి బయటకు వచ్చి పురుగుల మందు తాగాలని తల్లికి చెప్పాడు. వెంటనే కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారి సహా యంతో ఉపేందర్ రెడ్డిని 108 గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఉపేందర్ రెడ్డి మృతి చెందాడు. నూతన గృహ నిర్మాణం కోసం చేసిన అప్పుల బాధతోనే కుమారుడు ఉపేందర్ రెడ్డి మరణించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనుల నాణ్యతలో..
# రాజీపడే ప్రసక్తి లేదు

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** సీసీ రోడ్ల నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడే ప్రసక్తి లేదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, తులసి నగర్, శ్రీ తులసి నగర్, కాకతీయ నగర్, చంద్రమ్మ బస్తి, పంచమి కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 8 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి



**చేవెళ్ల, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి జయమ్మ అధ్యక్షతన గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి కే రామస్వామి హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు పెరిగాయని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ 11 సంవత్సరాలు గడుస్తున్న కోటి ఉద్యోగాలు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగం నాలుగు శాతం పెరిగిందని ఉద్యోగాలు లేక యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే నెరవేర్చాలని గ్రామాలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఒక ప్రకటనల తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎండి మక్బూల్ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వారికి ఏం ప్రెసిడెంట్ వడ్ల మంజుల అంతారం గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గ్రామ శాఖ కార్యదర్శిగా జయమ్మ సహాయ కార్యదర్శిగా లక్ష్మి అమృత నరసింహ చంద్రయ్య గంగమ్మ పద్మమ్మ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక కాలానికి ధీటుగా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ను అకస్మికంగా సందర్శించిన రాచకొండ సిపి



**జవహర్‌నగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ఆధునిక కాలానికి ధీటుగా పోలీసులు టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని కమ్యూనిటీ మీటింగులు పెడుతూ ప్రజలతో మమేకం అవ్వాలని స్టేషన్కు వచ్చే బాధితులకు సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని పోలీసులకు రాచకొండ సిపి సుధీర్ బాబు సూచించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ను రాచకొండ సి పి సుధీర్ బాబు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ గంజాయి సైబర్ క్రైమ్ పై యువతకు అవగాహన సదస్సులు పెట్టాలని దొంగతనాలు అరికట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసీబీ మహేష్, జవహర్ నగర్ ఎస్హెచ్ఓ సైదయ్య, ఇన్స్పెక్టర్లు ఇద్రిస్ అలీ, ఇన్స్పెక్టర్ రాము నాయక్ ,నరసయ్య, వేణుమాధవ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో మూడవ రోజు చెట్టు కిందనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



**అల్వాల్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేకపోవడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడానికి వినూత్నంగా నిరసన తెలిపారు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. మల్కాజిగిరిజీహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ఉన్న చెట్టు కింద కూర్చొని ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక శాశ్వత క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, అధికారుల వద్ద విజ్ఞప్తులు చేసినా ఎలాంటి స్పందన లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చెట్టు కిందే తాత్కాలికంగా క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు స్వయంగా విని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. తమ బాధలు చెప్పుకునేందుకు ఎక్కడికి వెళ్లాలో తెలియక సందిగ్ధంలో ఉన్న మల్కాజిగిరి ప్రజలకు ఇది కొంత ఊరట కలిగించిన విషయమైంది. అదేవిధంగా సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు నేరేడ్మెట్ డివిజన్ కు చెందిన ఆరుగురికి రూ. 2,00,500 ,వినాయక నగర్ కు చెందిన 9 మందికి రూ. 4,01,500, గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన ఏడుగురికి రూ. 2,38,500 మొత్తం 22 మంది లబ్ధిదారులకు రూ. 8,60,500 విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరశు రాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న , మురుగేష్, జీకే హనుమంతరావు, రాము యాదవ్, అమినుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు తప్పు చేసినా ఉపేక్షించం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆవేదనలో ఉన్నారని, ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, డిఆర్డీఏ, సహకార, వ్యవసాయ, సింగిల్ విండో చైర్మన్, ట్రాన్స్ పోర్టర్లతో యాసంగి దాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి దగ్గర సమస్యలున్నాయని, సరిదిద్దుకోవాలని సూచించారు. నేను రైతుల పడుతున్న ఇబ్బందులు చెపుతున్నానని, పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని, రైతులకు నష్టం జరుగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో జరిగే సంఘటనలు తాను చెప్తున్నానని రైతులను ఇబ్బందులు పెడితే ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. గన్ని బస్తాలు తగ్గించి ఇస్తున్నారని సింగిల్ విండో చైర్మన్లు ఎమ్మెల్యే దృష్టికి తేగా తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిఎంను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో పరదాలు, టార్పాఫలిన్లు, కాంటాలు ఇవ్వడం లేదని అలాట్మెంట్ కూడా చేయడం లేదని తక్షణమే ఇవ్వకపోతే చర్యలు తీసుకుంతామని హెచ్చరించారు. తప్పులు జరుగుతే ఎందుకు చర్యలు తీసుకోవద్దని ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి సకాలంలో దాన్యం రవాణాలో ఇబ్బందులు వస్తే బ్లాక్ లిస్టులో పెడతామని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లును హెచ్చరించారు. ధాన్యం రవాణా వాహనాలకు జీపీఆర్ఎస్ పెట్టాలని, ఆర్టిఓ ద్వారా తనిఖీ చేపిస్తామని తెలిపారు. అన్ని వాహనాలు నంబర్లతో సహా డ్రైవర్ ఫోన్ నంబర్లు ఇవ్వాలని సూచించారు. ధాన్యం కొనుగోలు జరిగి ట్రక్ షీట్ ఇచ్చిన తరువాత రైతులకు భాద్యత లేదని, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లదే భాద్యతని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డిఆర్డీవో నరేష్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, సింగిల్ విండో చైర్మన్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.




**ఉపాధి కల్పనకే రైతు ఉత్పత్తి సంఘాలు... ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు ద్వారా గ్రామీణ మహిళలకు, యువతకు ఉపాధి కల్పనతో పాటు సన్న, చిన్నకారు రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఎంతో దోహదపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 రైతు ఉత్పత్తి సంఘాల అభివృద్ధి అనే అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గన్న ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించినట్లు తెలిపారు. సహకార సంఘాలు గ్రామీణ ప్రాంత ప్రజల పేదరికం తగ్గింపు, ఆర్థిక స్థితి స్థాపకత కోసం సమ్మిళిత వృద్ధికి ఎంతో దోహదపడతాయని అన్నారు. సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయనేది ఈ సంవత్సరం ఇతివృత్తం స్లోగన్ గా తీసుకున్నట్లు తెలిపారు. నేటి ప్రపంచ సవాళ్లకు ధీటుగా సహకార సంస్థలు సామాజిక, ఆర్థిక పర్యవరణ కోణాలను ఎదుర్కొని అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం అన్ని రకాల జాతీయ సహకార సంస్థలతో చర్చలు జరిపి మెరుగైన ఫలితాలు సాధనకై కృషి చేస్తున్నట్టు తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లోని 8 లక్షల పైచిలుక సహకార సంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నదన్నుగా నిలుస్తూ, పట్టణ, గ్రామీణ, బడుగు బలహీన వర్గాల పేదరిక నిర్మూలనలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని వారి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. చిన్న సన్న కారు రైతులకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగపరచడానికి సరికొత్త అభ్యుదయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆర్థిక స్వావలంభన దిశగా, సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ వ్యవసాయ రంగాన్ని సహకార రంగంతో ముడివేసి జాతీయ స్థాయిలో సుమారు 10 వేల రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటుకు భారత సహకార మంత్రిత్వ శాఖ ప్రతిపాదించగా తెలంగాణలో 311 సంఘాలను ఎంపిక చేశారని వాటిలో భూపాలపల్లి జిల్లాలో 4 సంఘాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా సహకార అధికారి వాలియానాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్, సింగిల్ విండో చైర్మన్లు, కార్యదర్శులు, సహకార అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేలా ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకంలో ఇంటి నిర్మాణాలను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం రేగొండ ఎంపిడిఓ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రజల నివాస అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా కొనసాగిస్తున్నదని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన గృహాలందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమ ద్వారా రైతులకు అధిక లాభాలు




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్)** పాడి పరిశ్రమ ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి రైతు వేదికలో ఏర్పాటు చేసిన పాడి పరిశ్రమపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులు ఉన్న రైతులకు ఎప్పుడు ఆదాయం వచ్చే మార్గమని, పశువుల ద్వారా వచ్చే పాల నుండి ఆదాయం ఎక్కువగా వస్తున్నదని చెప్పారు. పశువుల నుంచి వచ్చే ఎరువు పంట పొలాలకు వేయడం ద్వారా భూమి సారవంతం అవుతుందన్నారు. డైరీ రైతులు ప్రారంభం నుంచే తక్కువ ఖర్చు పెట్టుకోవాలని, రైతులు ఎక్కువ డబ్బును ఖర్చు చేసుకోవద్దని సూచించారు. రైతులు డైరీ పరిశ్రమ ప్రారంభించే ముందు మొదటగా ఒకటి ఆవు గాని బర్రె కానీ తీసుకోవాలని అంతకంటే ఎక్కువ తీసుకోవడం వల్ల నష్టాలు జరిగాయని చెప్పారు. ఒకేసారి 50 నుంచి 100 వరకు బర్లు తీసుకోవడం వల్ల ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. పాడి పరిశ్రమ నెలకొల్పేందుకు ప్రతి బ్యాంకు అధికారులు రైతులకు సహకరించాలని కోరారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత సబ్సిడీ ఇవ్వాలని ఆలోచన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, టీజీవీబీ అధికారి మైకాంత్, ఎల్డీఎం శివ, యూనియన్ బ్యాంక్ చీఫ్ రమేష్, డిసిసిబి కొత్తకోట బ్రాంచ్ అధికారి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న చిన్నమందడి బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్)** పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే మేఘారెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్యే వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిరుపేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ పాలనపై నమ్మకం ఏర్పడిందని, నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీతోనే లబ్ది చేకూరుతుందని భావించి తాము బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరినట్లు వారు పేర్కొన్నారు.పార్టీలో చేరిన వారిలో కొమ్ము నరసింహ, కె. రమేష్, శివకుమార్, వీ. మహేష్, కొమ్ము బాలరాజు, వి.గోపాల్, కొమ్ము సురేష్, కొమ్ము రాజకుమార్, కొమ్ము ఆంజనేయులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మణిగిల్ల తిరుపతిరెడ్డి, చిన్నమందడి రవి తదితరులు పాల్గొన్నారు

## జాబ్ మేళాకు అనూహ్య స్పందన



**సుల్తానాబాద్, ఎప్రిల్ 25(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల లో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహ కారంతో సుల్తానాబాద్ లోని శ్రీవాణి కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 100 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు.ఈ జాబ్ మేళ లో 5 కంపెనీల లు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 50 మంది విద్యార్థులు వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ సందర్భం గా జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకుల పల్లి శశాంక మాట్లాడుతూ, వివిధ ప్రాంతాలలోని నిరుద్యోగులకు మా కళాశాలలో జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలకు అవకాశాలు కల్పించడం చా లా సంతోషంగా ఉందని అదేవిధంగా మా కళాశా ల పిల్లలకు చదువుతోపాటు ఉద్యోగాలకు సంబం ధించి నిరంతరంగా వారికి కమ్యూని కేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వబడుతుంది అని చెప్పా రు. ఈ కార్యక్రమంలో మరొక అతిథి మ్యాజిక్ బ స్సు ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి పవిత్ర మాట్లా డుతూ మ్యాజిక్ బస్ విద్యార్థులకు నైపుణ్య శిక్ష ణ ఇస్తూ జాబ్ మేళా నిర్వహించడం జరుగు తుం దని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ కళా శాల లోని విద్యార్థులకు వారి సబ్జెక్టులతో పాటు డిగ్రీ పూర్తయిన తర్వాత ఉద్యోగాలకు కావలసిన తగిన నైపుణ్యాలను నిరంతరం కళాశాలలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలుపుతూ ఈ జా బ్ మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధుల కు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్ర తినిధులు శివ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్, కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ జంగ సంతోష్ పాల్గొన్నారు.

## 132 కేవీ సబ్ స్టేషన్ ట్రయల్ రన్ ప్రారంభం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల 132 కేవీ విద్యుత్ విద్యుత్ కేంద్రం ట్రయల్ ను ఎన్పీడిసీఎల్ సీఈ విజయ్ పాపారావు, ఎస్ఈలు వెంకటేశ్వరరావు, శేషారావు, అధికారులు శుక్రవారం టెంకాయలు కొట్టి ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న 132 కేవీ విద్యుత్ ఉప కేంద్రం పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. విద్యుత్తు ఉప కేంద్రం పనితీరును పరిశీలించేందుకు అధికారులు ట్రయల్ రన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఈ (కన్స్టక్షన్) రవికుమార్, డిఈలు నాగరాజు, గులాబ్ రామ్ టెంకి, ఏడిఈలు లక్ష్మీనారాయణ, రాజేశ్వర్, ఏఈలు శ్రీకాంత్, సాయికిరణ్ , అంజల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల నిరసన



**మహాదేవపూర్ ఏప్రిల్ 25( నినాదం న్యూస్):** జమ్ము కాశ్మీర్ లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ముస్లింలు నిరసన చేపట్టారు. పహాల్గం లో జరిగిన ఉగ్రదాడి క్షమించ రాని నేరమని ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మలేరియాపై అవగాహన ర్యాలీ



**మంగపేట, ఏప్రిల్ 25( నినాదం న్యూస్ ) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున ఆధ్వర్యంలో చుంచుపల్లి శుక్రవారం మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాధి గురించి, మలేరియా వ్యాధి సోకకుండా చేపట్టే నివారణ చర్యల గురించి ర్యాలీలో నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున మాట్లాడుతూ నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని , దోమలు పెరగకుండా అరికట్టాలని, డ్రై డే చేయాలని, దోమతెరలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ శైలజ, హెచ్.వీ పద్మ, స్థానిక ఏఎన్ఎం, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు

## దుకాణాలు ఆదివాసి గిరిజనులకే కేటాయించాలి

**-ఆలయ మల్టీ పర్పస్ సిబ్బందిగా ఆదివాసి గిరిజనులను నియమించాలి**

**-కలెక్టర్ ఆఫీస్ లో వినతి పత్రం అందించిన ఆదివాసీ నాయకులు**



**మంగపేట, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద ( మల్లూరు గుట్టపై ) నిర్వహించే దుకాణాలను స్థానిక ఆదివాసీ గిరిజనులకు కేటాయించాలని, ఆలయ మల్టీ పర్పస్ సిబ్బందిగా ఆదివాసి గిరిజనులను నియమించాలని మండలానికి చెందిన ఆదివాసీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. పెసా చట్టాలను, గిరిజన చట్టాలను అనుసరించి దుకాణాలను స్థానిక ఆదివాసీ గిరిజనులకు కేటాయించి, ఆలయ మల్టీ పర్పస్ సిబ్బందిగా ఆదివాసి గిరిజనులను నియమించి ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించి ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువతీ యువకులను అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ఉప్పది కల్పించాలని ఆ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటి విజయ్ బాబు, మాజీ ఎంపీటీసి మారబోయిన గోవర్ధన్, ఆనందరావు, తోలెం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలకు బహుమతులు అందించిన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్

**- జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సహకారంతో క్రికెట్ నిర్వహించిన ఈగల్ క్రికెట్ క్లబ్ వారని అభినందించిన డాక్టర్ వివేక్**




**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్,సీఈఓ డాక్టర్ వివేక్ సహకారంతో మొదటి బహుమతి 1 లక్ష,రెండోవ బహుమతి 70 వేల రూపాయలు డాక్టర్ వివేక్ అందించారు..మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈగల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ సుధీర్ రామనాథ కేకన్ సహకారంతో రాష్ట్రస్థాయి క్రీడ క్రికెట్ పోటీలు నిర్వహించిన సందర్భంగా,శుక్రవారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ పరివార్ సీఈఓ హాజరై విజేతలకు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, శారీరిక దృఢత్వం పెంచుతుందని ఆరోగ్యపరంగా క్రీడలు చాలా అవసరం అని తెలిపారు.క్రీడల వలన పోటీతత్వం పెరుగుతుందని తద్వార గెలవాలనే తపన పెరుగుతుందని అన్నారు..ఆటల్లో గెలవడం ఓడిపోవడం సహజం అని,ప్రయత్నం చేయడంలో ఓడిపోవద్దు అని ఓడిపోయిన టీం కు హితవు పలికారు..విజయాలు వచ్చినప్పుడు పొంగిపోవద్దు అపజయాలు వచ్చినప్పుడు కుంగిపోవద్దు అని తెలిపారు.....కిసాన్ పరివార్ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మొదటి బహుమతి 1 లక్ష,రెండోవ బహుమతి 70 వేల రూపాయలు డాక్టర్ వివేక్ అందించారు..ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, డివైగిరి ,కిసాన్ పరివార్ మేనేజర్ హరి బాబు,డిఎస్ఎఫ్ఐ నేతలు శాంతి కుమార్,సూర్య ప్రకాష్,శివ వర్మ,విష్ణు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



పెహల్గావ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిజిఓస్ అధ్యక్షతన అశ్రునివాళి అర్పించి కొవ్వొత్తులు వెలిగించారు. ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించారు. మరణించిన వారి ఆత్మ శాంతికి రెండు నిమిషాల మౌనం పాటించారు.
**-మేడ్చల్ మల్కాజిగిరి, నినాదం న్యూస్**

## సిపిఐ మహాసభలను విజయవంతం చేయండి

**-సీపీఐ మండల కార్యదర్శి అదరి శ్రీనివాస్**



**భీమాదేవరపల్లి ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో మే 5 న జరిగే సిపిఐ 8 మండలల మహాసభలు విజయవంతం చేయాలని శుక్ర వారం రోజు ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో మహా సభల కరపత్రాన్ని విడుదల చేయడం జరిగినది మండలంలో జరిగే భూ పోరాటంలో పాల్గొన్న వారందరికీ అర్హులైన పేదలకు పట్టాలు వచ్చి ఇందిరమ్మ ఇండ్లు అందేవిధంగా,కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఆరు పథకాలను వెంటనే అమలు చేయాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మంచాల రమాదేవి కొంగల రామచంద్రారెడ్డి ఆధరి రమేష్ సన్నీల రవి మార్పు కృష్ణారెడ్డి సుంచు కుమారస్వామి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో మృతులకు ఘన నివాళి



**ధర్మారం ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఐజేయు, టి యు డబ్ల్యూ జే, అధ్యక్షుడు ఏనుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్, పాల్గావ్ లో జరిగిన నర మేదానికి నిరసనగా మృతుల ఆత్మ శాంతి కలగాలని కొవ్వతులతో ఘనంగానివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఏనుగు తిరుపతిరెడ్డి , కళ్లెంస్వామి రెడ్డి, శ్రీనివాస్ మల్లేశం ప్రవీణ్ సురేందర్ గౌడ్ కాద సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఏడిఎస్ డాన్స్ స్టూడియో ప్రారంభం

**-డాన్స్ స్టూడియోను ప్రారంభించిన మోయిన్ మాస్టర్**



**చేవెళ్ల ఏప్రిల్ 25(నినాదం న్యూస్):-** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రం లో కేసారం గ్రామానికి చెందిన కాసుల రామ్ లక్కీ గౌడ్ ఏర్పాటుచేసిన ఏడిఎస్ డాన్స్ స్టూడియో ను శుక్రవారం మొయిన్ మాస్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల పరిసర ప్రాంతాల యువతి యువకులు డాన్స్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేసుకోకుండా డాన్స్ శిక్షణ పట్ల దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గెస్ట్ క్రాంతి కుమార్, నరేష్ న్యరో,సాయి చైతన్య హై స్కూల్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి,ఏడియస్ డాన్స్ స్టూడియో నిర్వాహకుడు కాసుల రామ్ లక్కీ గౌడ్, కేసారం గ్రామస్తులు కాసుల రాము గౌడ్, సుధాకర్, విఠల్ ప్రసాద్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, మహేందర్ రెడ్డి, పృధ్విరాజ్, ఖలీల్ , కుటుంబ సభ్యులు లహరి, అంజయ్య, కిష్టయ్య, రిథమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కశ్మీర్‌లో సృష్టించిన మారణహోమానికి భారత్ ప్రతీకారం తీర్చుకోవాల్సిందే : రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి (నినాదం న్యూస్) :** పాక్ గడ్డపై ఉండే ఉగ్రవాదులు కశ్మీర్‌లో సృష్టించిన మారణహోమానికి భారత్ తప్పకుండా ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా దీప్తి శ్రీ నగర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయక ప్రజల మీద ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని, కశ్మీర్‌లో పర్యాటకుల మీద జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని, దేశ సమైక్యత, సమగ్రత కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ప్రాణ నష్టం జరగకుండా కేంద్ర ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవిరాజ్ తలారి, శేఖర్ కొదారి, ప్రకాష్ పర్వ, వంగలపూడి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మధుకర్ చారి, సునీల్‌రాజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు రండి..

- ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి ఆహ్వానించిన 'లక్ష్మి'
- 27నాటి సభ విజయవంతానికి విస్తృత ప్రచారం



**మహేశ్వరం, ఏప్రిల్ 25( నినాదం న్యూస్) :** ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రండి' అంటూ లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ కుటుంబ సభ్యుల లక్ష్మి కోరారు. ఈ మేరకు తన భర్త, ఎల్ హెచ్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు టిఆర్ఎస్ నేత కడ్తాల్ మండలం మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ సహా పార్టీ శ్రేణులతో కలిసి రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం కేంద్రంలోని శుక్రవారం విస్తృతంగా పర్య టించారు. ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి మరీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె రజతోత్సవ సభకు రావాలని బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న లక్ష్మి దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. రజతోత్సవ సభలో పార్టీ అధి నేత కేసీఆర్.. భవిష్యత్ ప్రణాళికపై దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిళ మణులు సోదరులు స్నేహితులు బంధువులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులకు సన్మానం



**మల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** కేరళ హై స్కూల్ కొత్త ధాంరాజ్ పల్లి లో విద్యాభ్యాసం చేసి ఇంటర్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన పూర్వ విద్యార్థులకు కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీబీ అనిల్ సింగ్, కరస్పాండెంట్ సీనా లు ఘనంగా సన్మానించారు. కేరళ హై స్కూల్ లో విద్యాభ్యాసం చేసిన కాటిపల్లి సాహిత్య రెడ్డి ఎంపీసీ విభాగంలో 992 మార్కులతో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయి లో ర్యాంకు సాధించింది. మామిడాల రవళి 990 మార్కులు, ఇంటర్ మొదటి సంవత్సరం లో మామిడాల లిఖిత ఎంపీసీ విభాగంలో 463 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా అనిల్ సింగ్ మాట్లాడుతూ ఉన్నత ప్రతిభ కనబరిచి, మంచి మార్కులు సాధించి, పూర్వ పాఠశాలలకు మంచి పేరు సాధించిన విద్యార్థులకు సన్మానించడం సంతోషకరంగా ఉందని అనిల్ సింగ్ అన్నారు

## మల్లాపూర్‌లో బంద్‌ని విజయవంతం చేయండి


- భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి



**మల్లాపూర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** పహల్గం లో జరిగిన సంఘటన నిరసిస్తూ ఈనెల 26 శనివారం రోజు మల్లాపూర్ మండల పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గోపిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బంద్ కు వర్తక, వాణిజ్య, విద్య, హోటల్స్ ,కూరగాయల మార్కెట్ తదితర సంబంధించిన వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని కోరారు. భారతదేశ ఐక్యతను హిందువుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని పహల్గం లో జరిగిన సంఘటనలో మృత్యు కుటుంబాలకు మనంఅందరం ఇచ్చే మనోధైర్యమే ఈ బంద్ అని కాబట్టి ప్రతి ఒక్కరు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని కుల మతాలకు అతీతంగా బంద్ లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్జి శ్రీనివాస పాల్గొన్నారు

## ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులలు

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేర్లింగంపల్లి ,ప్రతినిధి ( నినాదం న్యూస్) :** ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపడుతూ అమలు చేస్తూ వస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. నేడు శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్లలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రూ.8 కోట్ల 6 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణము పనులకు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ, రాజీవ్ గృహ కల్ప కాలనీ, మసీదు బండ విలేజ్ లో అలాగ కొండాపూర్ డివిజన్ పరిధిలోని క్యామ్లెట్ లే ఔట్ కాలనీ , మాధవ హిల్స్ కాలనీ, గోల్డెన్ తులిప్ కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, మార్తాండ్ నగర్ కాలనీ, హనీఫ్ కాలనీ, ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ కాలనీ, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ, గోపన్ పల్లి విలేజ్, సోఫా కాలనీ, సాయి ఐశ్వర్య కాలనీ, టెలికాం నగర్ కాలనీ, వినాయక నగర్ కాలనీలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

# గిరిజనులు సామాజికంగా రాణించాలి

- సంస్కృతి సంప్రదాయాలకు నిలయం గిరిజనుల జీవితం
- తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్



**జవహర్ నగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** గిరిజనులు ప్రకృతి ప్రేమికులని సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా జీవనం సాగించే గిరిజనులు సామాజికంగా అడుగులు వేసినప్పుడే అభివృద్ధి చెందుతారని తమ హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి స్వరూప శ్యామల త ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గిరి ప్రసాద్ నగర్ కాలనీలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గిరిజన సమాఖ్య మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమావత్ అంజయ్య నాయక్ హాజరై మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఓటు బ్యాంకు కోసమే రాజకీయ పార్టీలు గిరిజనులను వాడుకుంటూ పబ్బం గడుపుతున్నాయని గిరిజన బతుకుల్లో మార్పులు కోరుకోవడం లేదని సంఘటితంగా ఏకమై గిరిజనులు ఉద్యమాలు చేయాలని అన్నారు. కిందిస్థాయి ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న గిరిజనులపై అగ్రవర్ణాల అధికారుల వేధింపులు ఆపాలని పేర్కొన్నారు. అనంతరం మేడ్చల్ జిల్లా తెలంగాణ గిరిజన సమాఖ్య నూతన కౌన్సిల్ 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్వరూపానాయక్, తోటపల్లి శంకర్, యాదగిరి, మహేష్ ,జయమ్మ, సత్యం ,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వివాహితను వేధించిన కేసులో వ్యక్తిపై కేసు నమోదు

- వీణవంక మండలం
- పోతిరెడ్డిపల్లిలో ఘటన

**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇంట్లో తన పిల్లలతో కలిసి ఒంటరిగా ఉన్న ఒక వివాహిత మహిళ ను అదే గ్రామానికి చెందిన పంజాల సమ్మయ్య గౌడ్ అనే వ్యక్తి తన లైంగిక కోరికను తీర్చాలని వేధింపులకు గురి చేయగా వివాహిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్సై తోట తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒక వివాహేత తన పిల్లలతో ఇంట్లో ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన పంజాల సమ్మయ్య గౌడ్ అనే వ్యక్తి తన ఇంట్లోకి చొరబడి తన కోరిక తీర్చాలని లైంగికంగా వేధింపులకు గురి చేయడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# కశ్మీర్‌లో భద్రతా చర్యలను బలోపేతం చేయాలి

- కాంగ్రెస్ గళం దేశ భద్రత పోరాటం
- కడ్తాల్ మండల కేంద్రంలోని పహాల్గాం అమరులకు నివాళులు, కొవ్వత్తుల ర్యాలీ




**మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద ఘటనను ఖండిస్తూ ఉగ్రవాద దాడిలో మరణించిన భారత పౌరులకు నివాళులర్పిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు కడ్తాల్ మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ మరియు నిరసనలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మృతుల కుటుంబాలకు సంఘీభావం ప్రకటించి మరణించిన వారికి శాంతి చేకూరాలని కోరారు. ఈ దాడి పాకిస్తాన్ మద్దతుతో పన్నిన కుట్రని వెంటనే ఉగ్రవాదులను మరియు ఉగ్రవాద సంస్థలను ఏరిపారేయాలన్నారు. పహల్గాం దాడిని కశ్మీర్‌లో భద్రతా వైఫల్యం వల్లే ఈ ఉగ్రవాద ఘటన జరిగిందన్నారు. దీని వెనుక ఎవరు ఉన్న విడిచి పెట్టే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. కశ్మీర్‌లో భద్రతా చర్యలను బలోపేతం చేయాలని, ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఉగ్రదాడిలో పర్యాటకులను కాపాడే ప్రయత్నంలో భాగంగా ప్రాణత్యాగం చేసిన స్థానికుల పోరాటాన్ని గుర్తు చేశారు. పహల్గాం ఉగ్రవాద బాధితులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ సెల్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అశోక్, సేవా దల్ అధ్యక్షులు లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాలరాజు, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రామచందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోసు రవి, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, నాయకులు జాంగిర్ అలీ, చందోజి, మల్లేష్ గౌడ్, జాంగిర్ బాబా, అనిల్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఆకాష్ గౌడ్, సాయిరాం, సందీప్, రమేష్, మహేష్ , రామకృష్ణ, రాజు నాయక్, శివ, నరేష్, శ్రీశైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కదం తొక్కిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు



**ఖమ్మం, ఏప్రిల్25( నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన బైక్ ర్యాలీలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలి, పిఆర్సి వెంటనే అమలు చేయాలి, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని నినాదాలు చేస్తూ ఐడిఓసి నుండి టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇయర్ మొదట్లోనే నెంబర్ స్టేట్మెంట్ పంపే ముందు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను మినహాయించి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని, ఉద్యోగుల సంక్షేమం బాగుంటేనే ఉద్యోగులు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చురుగ్గా పాల్గొంటారని మారం జగదీశ్వర్ అన్నారు. జేఏసీ కార్యాచరణ అంచలంచెలుగా ప్రకటించడంలోనే ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఉద్దేశం ఉన్నదని అన్నారు. 30 రోజులు నిరంతరాయంగా పనిచేస్తున్న ఉద్యోగులు తమకు రావలసిన న్యాయబద్ధంగా రావలసిన జీతాన్నే అడుగుతున్నామని ఉద్యోగులు తమ సొంత డబ్బులు దాచుకున్న జిపిఎఫ్ లోన్ పెట్టుకుంటే రెండు సంవత్సరాల అయినా రావడంలేదని దీంతో ఉద్యోగ వర్గం తీవ్ర మనోవేదనకు గురవుతుందని జగదీశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రము కోసం కొట్లడిన ఉద్యోగులకి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశాక 5 %ణ.నా%. లు పెండింగ్ ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రములో 2 లకి మించి ఎప్పుడు పెండింగ్ లో లేవు ఉద్యోగుల లో 95% పేదరికములోనే ఉన్నారని జీతం మీదనే వాళ్ళు బ్రతుకుతున్నారని వాళ్ల సంక్షేమం కూడా ప్రభుత్వం పట్టించుకోవాలని మారం జగదీశ్వర్ కోరారు. ప్రభుత్వం వచ్చి 16 నెలలైనా ఇప్పటికీ మంత్రుల పేషీల్లో ఉద్యోగ సంఘ నాయకులని గుర్తించడం లేదని దీనిని బట్టి ఉద్యోగ సంఘాల పై ప్రభుత్వానికి ఎంత చిన్నచూపు ఉందో అర్థమవుతుందని మారం జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూడియర్‌నెస్ అలవెన్స్ చెల్లింపు, బకాయిలతో సహా 5 డీఏ ల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన విధానం రూపొందించాలని,వివిధ శాఖల్లో చెల్లింపు బాకీలున్న పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం త్వరగా సమావేశము ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. నెలకి 650 కోట్లు బకాయిలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ ఒక్క రూపాయి ఇవ్వలేదు ఏప్రిల్ మాసం నుండి సప్లిమెంటరీ బిల్స్ ఉండవు అన్నారు అది అమలు కావడం లేదు. హెల్త్ కార్డులు మీద ఎన్ని సార్లు ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసిన కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు, పైగా రీయింబర్స్మెంట్ ఇచ్చారుఈరోజు ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యోగ ర్యాలీ ఉద్యోగ సదస్సుకు హాజరైన ఉద్యోగుల స్పందన చూస్తే ఉద్యోగుల్లో ఎంత అసంతృప్తి ఉందో ప్రభుత్వం గమనించాలని క్రింద స్థాయి ఉద్యోగుల నుండి జేఏసీ నాయకత్వంపై విపరీతమైన ఒత్తిడి ఉందని ఏలూరి అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఈ అంశంపై వ్యక్తిగత శ్రద్ధ వహించి, ఉద్యోగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మే 4వ తేదీ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తామని ఏలూరి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ మన్నెబోయిన తిరుపతి, చావా రవి, శ్యామ్,శోభన్ నాయక్,నయీం పాషా,ఖమ్మం జిల్లా టిజిఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో–చైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు , యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు , రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరి సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మామునూరి రాజేష్, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్,జిల్లా అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామిటిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ఎంపీఓస్ అసోసియేషన్ మల్లెల రవీంద్ర ప్రసాద్, తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, ఎస్జీపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య,గోపి చంద్,పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య, డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్, ఎస్.టి.ఎఫ్ జి .యాదగిరి, ఎస్టియు దొడ్డ వరప్రసాదరావు , తెలంగాణ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా ధ్యక్షులు సూరంపల్లి రాంబాబు,టీజీజెఎల్ఏ సెక్రటరీ ఎం తిరుపతిరావు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, ఎస్టిఏఫ్ జనరల్ సెక్రటరీ ఎస్కే. మన్సూర్, టీజీవోస్ హౌస్ బిల్డింగు సొసైటీ అధ్యక్షులు పి.విజయ్ కుమార్,టి.జి.ఓ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ, శ్రీదేవిటి.జి. పి.ఆర్.టి యు,దిగుమర్తి శిరీష, మట్ట శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, వెంకటరమణ, అంజమ్మ డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ బి .తిరుపతిరావు, ఎన్ రమేష్ ,గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎస్వీ ప్రసాద్ కే వేణుగోపాల్ ఐ.జి.ఎస్ రాజు, ఐ. కె. పి. జె. లక్ష్మణరావు, వెంకట రామారావు, అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ భవాని, పద్మ , రఘుపతి విజయ కుమారి మల్లేశ్వరి, నాగమణి, విజయలక్ష్మి,ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే. రమణ పోలీస్ అసోసియేషన్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఇంటి నుండి మొదలు కావాలి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలో గత ఐదు రోజులుగా సాగుతున్న డ్రగ్స్ పై పూరి యాత్ర శుక్రవారం రోజు ముగింపు సమావేశం ముల్కనూర్ లోని వెంకట సాయి గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి భీమదేవరపల్లి సిడిపిఓ స్వరూప రాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డ్రగ్స్, ఇతర వ్యసనాల నిర్మూలనకు ప్రతి ఇంటి నుండి పోరు ప్రారంభం అవ్వాలని అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దేవానంద్ జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, వీరన్న యాదవ్, నరసింహస్వామి, చెప్యాల ప్రకాష్, అశోక్ ముఖర్జీ, మాడుగుల కొమురయ్య, కొలుగూరి రాజు, కోడూరు శ్రీదేవి, గాండ్ల పద్మ, దండి లక్ష్మి, మాట్ల వెంకటస్వామి, కండే సుధాకర్, రేణిగుంట్ల బిక్షపతి, తాళ్లపల్లి ఆశీర్వాదం, ఏదులపురం మొగిలి, తిరుపతి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, వేముల జగదీష్, తాళ్లపల్లి ప్రభాకర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో జీప్ డ్రైవర్ మృతి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసముంటున్న వోల్లాల వెంకన్న(58) అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందాడు. కొంతకాలంగా అనారోగ్యముతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు .తరుణంలో మండుటెండలు ఎక్కువ అవడంతో వడదెబ్బకు గురై శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. అతనికి భార్య ఒక కుమారుడు ఉన్నారు. ఆరోగ్యం గా కోలుకుంటున్న తరుణంలో వడదెబ్బతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. నిరుపేద అయిన డ్రైవర్ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించండి

- కలెక్టర్ పమేలా సత్పతి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇల్లందకుంట లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని అడిగి కేంద్రానికి వచ్చిన ధాన్యం, సన్న రకాలు, కల్పిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. అనంతరం ధాన్యంలో తేమశాతం స్వయంగా పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ రాణి, కేంద్ర ఇన్చార్జి అశోక్ తదితరులు ఉన్నారు.

## అన్నపూర్ణ సేవా సమితి సేవలు అద్భుతం..

- జిల్లా కలెక్టర్ పమేళా సత్పతి
- కలెక్టర్‌ను సన్మానించిన అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంటలో ఏర్పాటుచేసిన శ్రీ అన్నపూర్ణ సేవా సమితి నిత్య అన్నదాన సత్రం సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి అన్నారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న కలెక్టర్ ను అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు మధ్యాహ్నం భోజనానికి ఆహ్వానించగా వారి అభ్యర్థన మేరకు కలెక్టర్ అన్నపూర్ణ సేవా సమితి సత్రంలో భోజనం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, అన్నపూర్ణ సేవాసమితి సభ్యుల సేవలు అభినందనీయమని నాణ్యమైన, రుచికరమైన భోజనం పరిశుభ్రమైన వాతావరణంలో అందించడం గొప్ప విషయమని వారి ఆశయం బాగుందని ఆమె వారికి కితాబు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ ను సేవా సమితి సభ్యులు శాలువా తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాణి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు కాసం నాగేష్ దొడ్డ వెంకటేశ్వర్లు రేణిగుంట రాజు మాడిశెట్టి రాంబాబు గంగిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి కొవ్వొత్తులతో సంఘీభావం

**కీసర ప్రతినిధి, ఏప్రిల్ 25, (నినాదం న్యూస్) :** కీసర మండలం, కాశ్మీర్ రాష్ట్రంలో గల పహాల్గామ్ లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల దాడిలో దాదాపు 28 మంది పౌరులు చనిపోవడం చాలా బాధాకరం. ఈ దాడిలో అనేక మంది ప్రజలు గాయాలపాలైనారు. చనిపోయిన వారి యొక్క ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు శివానందపురి కాలనీ తరఫున సానుభూతి తెలియజేయుటకు, ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడింది. కాలనీ వాసులందరూ ఈ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని తమ యొక్క సంఘీభావం తెలియజేసారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

- జిల్లా వైద్యాధికారి వెంకటరమణ
- వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో సిజేరియన్ ప్రసవాలను తగ్గించి నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక , రికార్డులను పరిశీలించారు . ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ ,ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు, దయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు . ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలన్నారు. అదేవిధంగా అవుట్ రీచ్ కేంద్రాలలో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికీ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికీ స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీలో వావిలాల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్, పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల వ్యాపారంలో అపార అవకాశాలు

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్**



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వ్యవస్థాపక అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ మిల్లెట్స్ వ్యాపారంలో యువతకు అపార అవకాశాలు కలవని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మిల్లెట్ స్ వ్యాపార నిర్వహకురాలు శ్రీమతి సుంకిశాల స్వరూప రాధ గార్లు విద్యార్థులకు ఈ వ్యాపార నిర్వహణలో మెలకువలు తెలిపారు. ఈ మిల్లెట్స్ వ్యాపార నిర్వహణకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలు ఇస్తుందని విద్యార్థులు తమ డిగ్రీ తర్వాత ఈ వ్యాపారాన్ని నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవస్థాపక మరియు అభివృద్ధి విభాగం కన్వీనర్ డాక్టర్ కే రాజేంద్రన్%శీ% వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓ కుమార్, డాక్టర్ కే గణేష్ రాజ్కుమార్ డాక్టర్ రవి రవీందర్ కిరణ్ కుమార్ ఉమా కిరణ్ మాధవి సాయి రమేష్ ప్రశాంత్ అరుణ్ రాజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం స్థానిక చిరుధాన్యాల వ్యాపార నిర్వహకురాలు శ్రీమతి స్వరూప మరియు పద్మలను ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు సన్మానించారు.

## దత్తత తల్లిదండ్రులకు ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్



**కరీంనగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :**
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న ఆరు నెలల శిశువును పూనేకు చెందిన దంపతులు రెండు నెలల క్రితం దత్తత తీసుకున్నారు. దత్తత తల్లిదండ్రులకు దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## మే 3నుంచి అన్నమాచార్య సంకీర్తనల పోటీలు

**-కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, లీడ్ ఇండియా అధ్యక్షులు**

**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
కరీంనగర్‌కు చెందిన లీడ్ ఇండియా నేషనల్ క్లబ్, స్వరమాధురి స్వచ్ఛంద సంస్థల సంయుక్త సౌజన్యంతో 03 మే 2024 శనివారం రోజున కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 8:30 నుంచి 12:30 గంటల వరకు అన్నమయ్య పదయజ్ఞం పేరుతో రాష్ట్రస్థాయి అన్నమాచార్య సంకీర్తనల పోటీలు నిర్వహిస్తున్నామని ఆ సంస్థల అధ్యక్షులు కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, సంగీత విద్వాంసులు కె బి శర్మ సంయుక్తంగా తెలియజేశారు. నేటి డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత, పిల్లలు ఆధ్యాత్మిక వాతావరణానికి దూరంగా స్మార్ట్‌ఫోన్ మాయ తెరల్లో చిక్కుకొని విల విల్లాడుతున్నారని, ఈ వేసవి సెలవుల్లో వారి దృష్టిని, ఏకాగ్రతను ఆధ్యాత్మికత వైపు మరల్చాలనే సదుద్దేశంతో ఈ విలక్షణ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారిని సబ్ జూనియర్ 10 ఏండ్ల లోపు వయస్సు, జూనియర్స్ 10 - 16 ఏండ్లు, సీనియర్స్ 16 - 50 ఏండ్లు, సూపర్ సీనియర్స్ 50 ఏండ్లు దాటిన వారు వర్గాలుగా విభజించి పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాల్గొన్న వారికి ప్రశంసా పత్రం, స్వామి వారి వస్త్రం, అన్నమయ్య పాటల పుస్తకం అందజేస్తామని తెలిపారు. ఈ నాలుగు విభాగాల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని వివరించారు. ఆసక్తి ఉన్నవారు 8019617680కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరని కోరినారు.

## వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే సవరణ బిల్లు

**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
ధార్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం, దాతల యొక్క ఉద్దేశం సక్ర ˇమంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తులను సంరక్షిం చేందుకే సవరణ బిల్లు 2025ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొ న్నారు. గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు కన్వీనర్‌గా మల్యాల పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు, చేసిన వక్ఫ్ సవరణ చట్టం మండల కార్యశాలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన సంస్థగా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డ్ అధీనంలో దేశంలోని మెట్రో నగరాలు రాష్ట్ర రాజధానులు పెద్ద పట్టణాలు జిల్లాలలో 39 లక్షల ఎకరాల భూములు ఉంటే ఒక్కో ఎకరం నికి కనీసం 500 రూపాయల ఆదాయం కూడా రాకపోవడం దాతలు సూచించినట్టుగా వృద్ధాలయాలు వైద్యాలయాలు, విద్యాలయాలు,హైదరాబాద్ నడిబొడ్డున చార్మినార్ పక్కనే ఉన్న పత్తర్ ఘట్టీ లో వాక్స్ బోర్డు కు 900 దుకాణాల సముదాయం ఉంటే ఒక్కో దుకాణానికి ఐదు నుంచి పది లక్షల కిరాయి అక్కడి మార్కెట్లో నడుస్తూ ఉంటే వక్స్ బోర్డు కు మాత్రం 600 నుంచి 1000 కిరాయి రావడం వక్ఫ్ బోర్డులో వేళ్లూనుకున్న అవినీతికి తార్కాణం అన్నారు. పొన్నం సాయి కుమార్ గౌడ్. సాయి కిరణ్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నులుగొండ సురేష్.కిల్లేటి రమేష్.కొడిదిల రాజయ్య. గడ్డం నడిపి మల్లేశం. రమ. కోన శ్రీనివాస్. పిల్లి రాజశేఖర్. మల్లేశం యాదవ్ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

- రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు
- ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ
- అందరికీ కనబడేలా భూముల వివరాలు
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పత్తి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు.కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలే కపోయామని అన్నారు.ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక .. ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు.కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు.ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్, ఆర్డిఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్న ట్లు వివరించారు. ఈ సదస్సుల్లో జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు పిఏసిఎస్ చైర్మన్ ఎంపీడీవో పుల్లయ్య అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ పౌష్టికాహారం తినాలి

- అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :**
ప్రతి మహిళ తన ఆరోగ్య స్థితిగతులను పరీక్షించుకోవాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి పేర్కొన్నారు, శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం సభ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికమైన ఆహారం తినాలని చాలామంది మహిళల్లో రక్తహీనత సమస్యతోబాధపడుతున్నారని ప్రతి మంగళవారం, శుక్రవారం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుని సలహా మేరకు పరీక్షలు నిర్వహించుకొని సమస్య ఉన్నట్లయితే మందులు వాడాలని సూచించారు , బిపి, షుగర్ సమస్యతో ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని వాడాలని పేర్కొన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అనేక సౌకర్యాలు సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం ముగ్గురి మహిళలకు, శ్రీమంతం చేసి అక్షంతలు వేసి పిల్లలకు అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డాక్టర్ తులసీదాస్, ఐ, సి, డి, ఎస్ సూపర్వైజర్ జ్యోతి, సి డి పి ఓ సుగుణ, తో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మ దహనం




**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
జమ్మూ కాశ్మీర్లో 26మంది పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ రాత్రి మారుతి నగర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొయ్యాడ వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు దొంతి గోపి, కరీంనగర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కృపా సాగర్ తో పాటు, పలువురు నాయకులు హాజరైనారు . ఈ సందర్భంగా పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేయడంతో పాటు పాకిస్తాన్ మిలిటెంట్ల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దొంతి గోపి, కొయ్యడ వేణు మాట్లాడుతూ, కాశ్మీర్లోని పహల్గాం లో తీవ్రవాదులు మతం పేరుతో పర్యాటకులపై జరిపిన పాశవిక దాడి దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని కలిషివేసింది, ఈ ఉగ్రవాదు దాటిన ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా భారత్ కు సంఘీభావం తెలిపినప్పటికీ, ఉగ్రవాద నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా రాజకీయాలకతీతంగా ఐకమత్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైనదని, పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు ముందుగానే హెచ్చరించినప్పటికీ కేంద్రంలోని రక్షణ వ్యవస్థ విఫ్లూ వ్యవస్థ నిర్లక్ష్యం వహించడం వల్ల సరైన భద్రత ఏర్పాటు చేయకపోవడం పట్ల అమాయక ప్రజలు ముష్కరుల తూటాలకు బలి కావడం జరిగింది, ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాదులకు దీటైన సమాధానం చెప్పడానికి దేశంలోని ప్రతి పౌరుని రక్తం మరుగుతుందని, ఇప్పటికైనా ప్రపంచవ్యాప్తంగా తీవ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి భారత్ కు మద్దతు తెలియజేస్తున్న దేశాలు ముందుకు రాకపోతే భవిష్యత్తులో మరింత నష్టం చూడవలసి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ 4వ జిల్లా కమిటీ సమావేశం



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని విస్ డమ్ కాలేజీలో శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా తెలంగాణ ప్రజా ఫ్రంట్ 4వ జిల్లా కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ జిల్లా కమిటీ సమావేశంకు వచ్చిన రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం రాష్ట్ర కో కన్వీనర్ గొల్లూరు ప్రవీణ్ కుమార్ లు హాజరైనారు. రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాట్లాడుతూ ప్రజాస్వామ్య తెలంగాణ (టీపీఎఫ్) ప్రధాన లక్ష్యం అన్నారు. కరీంనగర్ జిల్లాలోని కనిజ సంపదను ఖరీదైన గుట్టల విధ్వంసం యదేచ్చగా జరుగుతుంది. ఇంత బహిరంగంగా జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం చాలా బాధాకరం అని అన్నారు ఈ విధంశాన్ని తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆపివేయాలి ఇసుక క్వారీలను తక్షణమే ఆపివేయాలి. ఆపరేషన్ కు వ్యతిరేకంగా ఆదివాసీలపై జరుగుతున్న హత్యలను అమాయకులైన ఆదివాసులను హత్యలు చేయడం కేంద్ర రాష్ట్ర పారా మిల్ట్రీ డి.ఆర్.జి బలగాలను నిలిపివేయాలి తదితరులు లక్షలాది మిలిటరీ బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలని బోగస్ ఎన్కౌంటర్ లను తక్షణమే ఆపివేయాలని భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలని ఆదివాసుల హక్కుల మరణాన్ని వెంటనే ఆపేయాలని మావోయిస్టులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి హాజరైన వివిధ ప్రజా సంఘాల నాయకులు తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తూరు ఇంద్రసేన పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం సంజీవ్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పాపన్న గౌడ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా (టీ పి ఎఫ్) నూతన కమిటీని ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా ఆరెల్లి మల్ల గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ఆయిందాల అంజన్న ఉపాధ్యక్షులుగా అలుగువెల్లి మల్లారెడ్డి కార్యవర్గ సభ్యులు గా చేరాలు సహాయ కార్యదర్శి చుక్కల శ్రీనివాస్ దేవునూరి రవి లను ఎన్నుకున్నారు.

## ప్రయాణికుల బ్యాగులు దొంగిలిస్తున్న నిందితుడి అరెస్ట్




**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల లగేజీ బ్యాగుల నుండి చోరీలు చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలు 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శుక్రవారం రోజున ఉదయం కమాన్ చౌరస్తా వద్ద, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా ముఖానికి మాస్క్ ధరించి తిరుగుతున్న చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన కంది సంపత్ రెడ్డి (47), అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను బస్టాండ్‌లో రద్దీగా ఉన్న బస్సుల్లో ప్రయాణిస్తూ, లగేజ్ స్టాండ్‌పై ఉన్న ప్రయాణికుల బ్యాగుల నుండి బంగారు నగలు, నగదును దొంగిలిస్తున్నట్లు అంగీకరించాడు. నిందితుడు గతంలో కూడా కరీంనగర్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో అరెస్ట్ అయి జైలుకు వెళ్ళి వచ్చాడని పోలీసులు తెలిపారు.సంపత్ రెడ్డి ఇటీవల ఫిబ్రవరి 24న కరీంనగర్ బస్టాండ్‌లో ఒక మహిళా బ్యాగ్ నుండి 47 గ్రాముల బంగారం, ఏప్రిల్ 8న గోదావరిఖని నుండి సికింద్రాబాద్ వెళ్లే బస్సులో ఒక వృద్ధుడి బ్యాగ్ నుండి 13 లక్షల రూపాయలు, ఫిబ్రవరి 14న హైదరాబాద్ వెళ్లే బస్సులో ఒక మహిళా బ్యాగ్ నుండి 16.5 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించి నట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన సొత్తును దాచి ఉంచడానికి ప్రయత్నిస్తుండగా అతన్ని పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసులు నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న నగదు, ఆభరణాలను సీజ్ చేసి, అతన్ని కోర్టులో హాజరు పరచనున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ కమీషనర్ తెలిపారు.

## రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించండి

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):**
ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇల్లందకుంట లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని అడిగి కేంద్రానికి వచ్చిన ధాన్యం, సన్న రకాలు, కల్పిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. అనంతరం ధాన్యంలో తేమశాతం స్వయంగా పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ రాణి, కేంద్ర ఇన్చార్జి అశోక్ ఉన్నారు.


## చెట్లకు గులాబీ రంగు వేయడం పర్యావరణానికి ముప్పు

**-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు పిర్యాదు**



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
ఈ నెల 27న ఎలుకతుర్తి వద్ద నిర్వహించనున్న టిఆర్ఎస్ రజితోత్సవ సభకు రోడ్లకు ఇరువైపులా ఉన్న పచ్చని చెట్లకు గులాబీ రంగు పూసి పర్యావరణానికి ముప్పు తెస్తున్నారని వెంటనే గులాబీ రంగు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు. సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి సమావేశానికి ప్రచార నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామం నుండి చిన్నపాపయ్యపాలి గ్రామం వరకు అలాగే పరకాల క్రాస్ రోడ్ నుండి కందుగుల గ్రామం వరకు రహదారులకు ఇరువైపుల గల చెట్లకు టిఆర్ఎస్ పార్టీ గులాబీ రంగు ప్రచారం వేసి పర్యావరణానికి నష్టం కలిగించే విధంగా చేస్తున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని పార్టీ సమావేశానికి వాడుకొని చెట్లకు అన్నిటికీ గులాబీ రంగు వేయడం జరిగిందని అ రంగులో ఉన్నటువంటి కెమికల్స్ వల్ల చెట్లు చనిపోయే ప్రమాదం ఉందని ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసువాలని యువజన కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ ఎంపీడీవో కి పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ తరువాత టిఆర్ఎస్ పార్టీ చెట్లకి వేసిన గులాబీ రంగుని తొలగించి చెట్లకి తెల్ల సున్నం వేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజికవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, హుజూరాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్, ఇల్లంతకుంట మండల ఉపాధ్యక్షులు వాలసాని సుమన్, జమ్మికుంట బీసాడి వంశీ కృష్ణ పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ సదయ్యకు ఏఎస్ఐగా పదోన్నతి



**జమ్మికుంట, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సదయ్య కు ఏ ఎస్ ఐ గా పదోన్నతి లభించింది. శుక్రవారం కరీంనగర్ సీపీ గౌస్ చేతుల మీదుగా ఏ ఎస్ ఐ గా స్టార్ అలంకరించుకొని బాధ్యతలు స్వీకరించారు. 1989 లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ 2014 వ సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది తన సేవలను పోలీస్ శాఖకు అందించారు. తన ఉద్యోగ ప్రస్థానంలో ఎన్నో అవార్డులు రివార్డులు పొంది ఉన్నత అధికారుల ప్రశంసలు అందుకు న్నారు. హెడ్ కానిస్టేబుల్ గా రైల్వే శాఖలో 10 సంవత్సరాలు పనిచేసిన అనుభవం సదా నందం కు ఉన్నది. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, పోలీసు శాఖలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో చేరడం జరిగిందని ఇప్పటివరకు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశానని తెలిపారు.

నినాదం

శనివారం | తెలంగాణ
26 ఏప్రిల్ 2025
www.ninadam.co.in



# ఉరుకుల పరుగులతోనే జీవితం

## ఉదయం లేచింది మొదలు
## రాత్రి పడుకునేదాకా.. కాలంతో పరుగులు

.మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్): నేటితరం.. ఉరుకులు పరుగులతోనే జీవితాన్ని గడిపే స్తున్నది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేదాకా.. కాలంతో పరుగులు తీస్తున్నది. ఇంట్లో ఉన్నా, ఆఫీస్కు వెళ్లినా.. వారి పరిస్థితి ఆగమాగమే అవుతున్నది. చివరికి సరదాగా గడపాల్సిన విహారయాత్ర ల్లోనూ.. ప్రశాంతంగా ఉండలేకపోతున్నది. ఈ పరిస్థితికి ఓ కొత్త ట్రెండ్ పరిష్కారం చూపుతు న్నది. 'సాఫ్ట్ ట్రావెల్'.. విహారయాత్రలను అందంగా, ఆహ్లాదంగా మారుస్తున్నది. మొత్తం కష్టపడి.. వారాంతంలో ఒక వాట్రిప్ ప్లాన్ చేస్తారు. సరదాగా గడిపొద్దామని బయల్దేరి.. అంతటా హడావుడి పడుతుంటారు.

ప్రయాణం మొదలైనప్పటి నుంచి ముగిసేదాకా.. ప్రతి విషయంలోనూ ఆగమాగం అవుతుంటారు. మన సారా సందర్శించాల్సిన ప్రదేశంలో పట్టుమని పది నిమిషాలు కూడా ఉండలేరు. స్థానిక వంటకాల్ని ఆస్వాదించలేరు. ఫ్లయిట్ టైమ్ అవుతుందనో.. ట్రెయిన్ బయల్దేరుతుందనో కంగారు పడుతుంటారు. ఆగమేఘాల మీద తిరుగు ప్రయాణం అవుతారు. ఇలాంటి విహారయాత్రలు ఎన్ని చేసినా.. మనసుకు ఏమాత్రం ప్రశాంతంగా అనిపించదని అంటున్నారు. నిపుణులు. దీనికి పరిష్కారంగా.. 'సాఫ్ట్ ట్రావెల్' చేయాలని సూచిస్తున్నారు.

ఏంటీ 'సాఫ్ట్ ట్రావెల్'?
2025లో అత్యంత ఆసక్తికరమైన, అత్యంత ప్రశాంత సాఫ్ట్ గా గడిపొద్దాం!
'ట్రావెల్ ట్రెండ్'గా నిలుస్తున్నది.. సాఫ్ట్ ట్రావెల్! ప్రపంచాన్ని మరింత ప్రశాంతంగా అన్వేషిం చడానికి ఈ ట్రెండ్ ఎంతో ఉపయోగపడుతున్నది.

.సమయం మించిపోతున్నదన్న బెంగ లేకుండా, ఎలాంటి తొందరపాటు పడకుండా.. ప్రశాంతంగా, హాయిగా ట్రిపు ఎంజాయ్ చేయడమే.. సాఫ్ట్ ట్రావెల్! ప్రస్తుతం టూర్ ప్లాన్ చేసుకునే ప్రతి ఐదుగు రిలో.. ఒకరి కంటే ఎక్కువమంది తగినంత విశ్రాంతినే కోరుకుంటున్నారు. మానసిక ఆరోగ్యం, తమను తాము తెలుసుకునేందుకు ఏదో ఒక ట్రిప్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. ఇలాంటివారంతా ఇప్పుడు 'సాఫ్ట్ ట్రావెల్' వైపు మొగ్గుచూపుతున్నారు.

**ఎన్నో ప్రయోజనాలు**
.సాఫ్ట్ ట్రావెల్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో మానసిక ప్రశాంతతకే తొలి ప్రాధాన్యం. ఉదయం లేవడం.. ఆదరాబాదరాగా తినడం.. సైట్ సీయింగ్కు వెళ్లడం సాఫ్ట్ ట్రావెల్ లో ఉండదు. మీకు కావాల్సినంత సమయంపాటు పడుకోవచ్చు. ఇందులో భాగంగా ఒకే ప్రాంతంలో వారం, పది రోజులపాటు ఉంటారు. కాబట్టి, అక్కడి సంస్కృతి సంప్రదాయాల గురించి పూర్తిగా అవగాహన ఏర్పడు తుంది. స్థానిక ఆహారాలనూ పరిపూర్ణంగా ఆస్వాదిం చొచ్చు. ఆ రోజు ఏం చేయాలో.. ఎక్కడెక్కడ తిర గాలో మీరే నిర్ణయించుకోవచ్చు. మీకు నచ్చినట్టుగా ఉండొచ్చు. ఇందులో మరో ముఖ్యమైన అంశం.. సాఫ్ట్ అడ్వెంచర్. సుదూర ప్రాంతాలకు హైకింగ్లు, ట్రెక్కింగ్ చేయడం. ఇందులోనూ థ్రిల్ ఉంటుంది. కాకుంటే.. కొంచెం నెమ్మదిగా, సాఫ్ట్! ఒక్కమాటలో చెప్పాలంటే.. సాఫ్ట్ ట్రావెల్ అంటే, ప్రయాణాన్ని మరింత సౌకర్యంగా, విశ్రాంతి తీసుకుంటున్నట్టుగానే ఆస్వాదించడం.మరెందుకు ఆలస్యం.. ఎలాగూ పిల్లలకు వేసవి సెల వులు వచ్చేశాయి. పెట్టేబేడా సర్దుకోండి. మీకు నచ్చిన.. మీరు మెచ్చిన పర్యాటక ప్రదేశాన్ని ఎంచు కోండి. వారం – పది రోజులు కాదు.. అధమపక్షం పక్షం రోజులైనా ప్రశాంతంగా గడిపిరండి.

# స్థూలకాయం కూడా జబ్బే

## దాంతో గుండెపోటుకు అవకాశం



.న్యూఢిల్లీ, ఏప్రిల్ 25(ఆర్ఎన్ఎ): స్థూలకాయుల్లోనే గుండెపోట్లు అధికమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనిని గుర్తించి సరిదిద్దుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ర వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబ కాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారినపడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయం విఫలమై ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంతవరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లువ్యాయామం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే శరీరం అదుపులో పెట్టుకోగలమని అన్నారు.

# వేసవిలో మూత్రం మంట రాకుండా...

.మహేశ్వరం, ఏప్రిల్ 25 ( నినాదం న్యూస్):హలో జిందగీ. ఎండకాలం తరచూ వేడి చేయడం, దానివల్ల మూత్రం మంటగా రావడం, లేదా విరేచనాలు అవ్వడంలాంటివి చాలా మందిని ఇబ్బంది పెడుతుం టాయి. ఇలా జరగకుండా ఉండాలంటే మన ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి. తెలియజేయగలరు.

.ధారణంగా మన శరీరం కాలానుగుణంగా కొన్ని మార్పులు చేసు సా కుంటూ ఉంటుంది. ఉదాహరణకు చలికాలంలో చర్మంలో పల కొవ్వుల్ని తయారుచేస్తుంది. అంటే చలిని తట్టుకు నేలా మనల్ని సంసిద్ధుల్ని చేయడం అన్నమాట. దీన్నే థర్మోరెగ్యులేషన్ అంటారు. ఈ శరీర ధర్మం వేసవిలోనూ పనిచేస్తుంది. బయట వేడిగా ఉంటుంది



కాబట్టి మన శరీరంలో క్రియలన్నీ సక్రమంగా జరిగేందుకు కొంత శాతం నీటిని అది నిల్వ చేసే ప్రయత్నం చేస్తుంటుంది. ఇంకా ఈ కాలంలో వేడి వల్ల చెమట రూపంలో కొంత నీరు బయటికి వెళు తూ ఉంటుంది. అలాంటి సమయంలో మనం నీరు ఎక్కువగా తీసుకోవాలి. కేవలం నీరు మాత్రమే అంటే ఎక్కువ తాగలేం కాబట్టి, శరీరాన్ని చల్లబరిచే ఆహారం తీసుకోవడమూ ముఖ్యం. ఆకుకూ రలు, పుచ్చకాయ, కమలా, దోసకాయ, కీర

.ఫుడ్ సైన్స్ లాంటి వాటితోపాటు కొబ్బరి నీళ్లు, నిమ్మ కాయ నీళ్లలాంటివి ఆహారంలో చేర్చుకో వాలి. విటమిన్ సి శరీరాన్ని చల్లబరుస్తుంది. అది ద్రవాలను పట్టి ఉంచుతుంది. అలాగే పుదీన నీళ్లు తీసుకుంటే అందులోని మెంథాల్ కూలింగ్ ఎఫెక్టు కలగజేస్తుంది. ఎండకాలంలో శరీరంలో నీటి స్థాయులు తగ్గిపోయి ఎలక్ట్రోలైట్ ఇంబ్యాలెన్స్ జరుగు తుంది. కొబ్బరి నీళ్లు వాటి స్థాయుల్ని సమతులీకరిస్తాయి. పంచ దార నీళ్లు కూడా ఇదే రీతిలో వేగంగా ఎలక్ట్రోలై ట్లను అందిస్తాయి. మజ్జిగ కూడా అంతే, నోరు ఎండిపోయినట్టు లేకుండా చేస్తుంది. దాహాన్ని తగ్గిస్తుంది. ఈ ఆహారాలన్నీ శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తాయి. సాధారణంగా ఎండకాలంలో శరీరం నీటిని దాచుకున్నప్పుడు మూత్రంలో నీటి శాతం తగ్గుతుంది. కిడ్నీల్లో ఫిల్టరై బయటికి వచ్చే వ్యర్థాల గాఢత పెరుగు తుంది. క్లోరైడ్, అమ్మోనియాలాంటివి అందులో ఉండటం వల్ల మూత్రానికి వెళ్లినప్పుడు అక్కడి చర్మం మంట వస్తుంది. కాబట్టి ఎండకాలంలో వేడి చేయ కుండా ఉండాలంటే నీటితోపాటు, నీటిశాతం ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకుంటే సరి!

-బిందు ఆధిరా చౌహాన్ న్యూట్రిషనిస్ట్

# రాత్రిళ్లు అరటి పండ్లు తింటే నిజంగానే నిద్ర ముంచుకొస్తుందా?

.అరటిపండ్లు తినడం వల్ల బాగా నిద్రపడుతుందని చాలా మంది భావిస్తారు. ఈ పద్ధతి నిజమని భావించి దీనిని అనుసరించే వారు కూడా చాలా మందే ఏన్నారు. ఈ పండులో పొటాషియం , మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ వంటి పోషకాలు ఉన్నందున ఇది మంచి నిద్రను కలిగించడానికి సహాయపడుతుందని నమ్ముతారు.ఎందుకంటే ఈ పోషకాలు శరీరానికి విశ్రాంతినిచ్చి నిద్ర స్థాయిలను పెంచుతాయి. కానీ ఇది నిజమేనా? అరటిపండ్లు తినడం వల్ల నిజంగా బాగా నిద్రపడుతుందా? అనే సందేహం మాత్రం చాలా మందికి ఉంది. దీనిపై నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ నిర్వహించిన అధ్యయనంలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యా యి. అరటిపండ్లు నిద్ర పట్టడానికి ఎలా సహాయపడతాయి? ఈ పండులో ఉండే ట్రిప్టోఫాన్ శరీరంలో సెరోటోనిన్ను మెలటోనిన్గా మార్చి, మంచి నిద్రను పొందడంలో సహాయపడుతుందని.. అలాగే, పొటాషియం, మెగ్నీషి యం కండరాలను సడలించి ఒత్తిడిని తగ్గిస్తాయని పలువురి నమ్మకం.

## మార్కెట్

### మే 1 నుంచి ఏటీఎం విత్డ్రాలో నిబంధనలు మార్పు.. ఛార్జీలు ఎంత పెరగనున్నాయంటే



మీకు నుంచి నుండి పదే పదే డబ్బులు తీసుకునే అలవాటు ఉంటే, కొన్ని రోజుల్లోనే ఈ అలవాటును సరిదిద్దుకోవాల్సి ఉంటుంది. మే 1 నుండి ఏటీఎం నుండి డబ్బు తీసుకోవడం ఖరీదైనదిగా మారబోతోంది. ఏటీఎం ఇంటర్చేంజ్ ఫీజులను పెంచడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. దీని కారణంగా ఏదైనా ఉపసంహరణ జరిగితే లేదా హోమ్ బ్యాంక్ నెట్వర్క్ వెలుపల ఉన్న నుండి బ్యాలెన్స్ తనిఖీ చేస్తే అది మీకు మునుపటి కంటే కొంచెం ఎక్కువ ఖర్చు అవుతుంది. గతంలో మీరు మీ హోమ్ బ్రాంచ్ బ్యాంకు ఏటీఎం నుండి కాకుండా వేరే బ్యాంకు ఏటీఎం నుండి డబ్బు తీసుకుంటే మీరు రూ. 17 చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడు అది రూ. 19 అవుతుంది. ఇతర బ్యాంకు నుండి బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి, గతంలో ఒకరు 6 రూపాయలు చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడది 7 రూపాయలకు పెరగనుంది. లావాదేవీ రుసుము ఇతర బ్యాంకు ఏటీఎం నుండి మాత్రమే వసూలు చేయబడుతుంది. మీరు ఉచిత లావాదేవీ పరిమితిని దాటినప్పుడు మెట్రో నగరాల్లో, హోమ్ బ్యాంక్ కాకుండా ఇతర బ్యాంకుల ఏటీఎంల నుండి ఉచిత లావాదేవీల పరిమితి 5 అయితే, మెట్రోయేతర నగరాల్లో ఉచిత లావాదేవీల పరిమితి 3.

నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పంపిన ఫీజులను పెంచే ప్రతిపాదనను రిజర్వ్ బ్యాంక్ ఆమోదించింది.బ్యాలెన్స్ విచారణ, మినీ స్టేట్మెంట్ మొదలైన సేవలకు, ఎస్బీఐ ఏటీఎంలలో ఎటువంటి ఛార్జీలు లేవు. అయితే మీరు ఇతర బ్యాంకుల ఏటీఎంలలో ఇలా చేస్తే, ప్రతి లావాదేవీకి మీకు రూ.10 ? చెల్లించాల్సి ఉంటుంది. మీ పొదుపు ఖాతాలో తగినంత నిధులు లేనందున మీ ఏటీఎం లావాదేవీ విఫలమైతే, ఇప్పటికే వర్తించే విధంగా జరిమానా రూ. 20 ?అలాగే ఉంటుంది.

# మీ జీమెయిల్పై హ్యాకర్ల దృష్టి

జీమెయిల్ లోని కొన్ని సాంకేతిక లోపాలను క్యాష్ చేసుకున్న సైబర్ నెరగాళ్లు దాడులకు పాల్పడినట్లు తాము గుర్తించినట్లు పేర్కొంది. గూగుల్ ఫోన్ కాల్స్, ఫాలో అప్ ఈ-మెయిల్స్ మీరు గుర్తించలేని విధంగా వారు ఏఐ సాయంతో పంపిస్తున్నారని, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిషింగ్ లింక్ లపై క్లిక్ చేయొద్దని హెచ్చరించింది.జీమెయిల్ పై సైబర్ దాడిని గుర్తించిన గూగుల్ వెంటనే సెక్యూరిటీ అప్ డేట్ ను రిలీజ్ చేసింది. వెంటనే జీమెయిల్ యూజర్లు తమ పాస్ వర్డ్ లను వాడటం మానేయాలని సూచించింది. పాస్ వర్డ్ ఛేంజ్ చేసుకోవాలని సూచించింది.

**స్కామ్ ఏంటంటే..?**
కొన్ని ఆన్ లైన్ రిపోర్టుల ప్రకారం సైబర్ నేరగాళ్లు జీమెయిల్ అకౌంట్లను హ్యాక్ చేసి, పాస్ వర్డ్ లను, పాస్ వర్డ్ రికవరీ ఆప్షన్లను మార్చేస్తున్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ డేంజరస్ లింక్ లపై క్లిక్ చేయొద్దని గూగుల్ హెచ్చరించింది. అయితే ఒకవేళ మీ పాస్ వర్డ్ మారిపోయినా.. రికవరీ ఫోన్ నంబర్ లేదా.. రికవరీ ఈ-మెయిల్ ద్వారా దానిని సెట్ అప్ చేయొచ్చని సూచించింది.

**ఎలా బయటపడిందంటే..**
ఈ సైబర్ దాడి ముందుగా ఈ డెవలపర్ పై జరిగింది. తన అకౌంట్ కు లీగల్ నోటీసు జారీ అయ్యిందని పేర్కొంటూ గూగుల్ నుంచి ఈ మెయిల్ వచ్చిందని, ఆ మెయల్ కింద నో రిప్లై అని కూడా రావడంతో అచ్చం ఈమెయిల్ అధికారిక మెయిల్ అనే ఆ డెవలపర్ అనుకున్నారు. అందుకే డీకేఐఎం(డోమైన్ కీస్ ఐడెంటిఫైడ్ మెయిల్) సిగ్నేచర్ కూడా ఉండటంతో ఆ వ్యక్తి అది జీమెయిల్ రెగ్యూలర్ సెక్యూరిటీ హెచ్చరిక అని




నమ్మారు. నిజానికి హ్యాకర్లు గూగుల్ వ్యవస్థలోని ఓ టెక్నికల్ లోపాన్ని ఆసరాగా చేసుకొని అథంటికేషన్ కలిగిన మెయిల్ గా దానిని పంపారు. దీని ఉద్దేశం ఏమిటంటే యూజర్ల నుంచి లాగిన్ వివరాలను దొంగిలించడం.. ఆ తర్వాత వ్యక్తిగత డేటాను హ్యాక్ చేయడం.


**పాస్ కీ చాలా అవసరం..**
ప్రస్తుతం పాస్ వర్డ్ లు, ఎస్ఎంఎస్ ఆధారిత టూ ఫ్యాక్టర్ అథంటికేషన్ లను హ్యార్లు సులభంగా హ్యాక్ చేస్తున్నారు. వీటి సాయంతో వారు ఏ డివైజ్ నుంచైనా మీ అకౌంట్ కు లాగిన్ అవ్వచ్చు. అందుకే వినియోగదారులకు గూగుల్ పాస్ కీ ని సెట్ చేసుకోవాలని సూచిస్తోంది. వినియోగదారుల డివైజ్ లోనే ఫింగర్ ప్రింట్ లేదా పిన్ వంటివి సెట్ చేసుకోవడం ద్వారా పాస్ కీ పని చేసే విధంగా సెట్ చేసుకోవాలని చెబుతోంది.

**ఇలా చేస్తే సేఫ్..**
మీ జీమెయిల్ అకౌంట్ పాస్ కీ ని సెట్ చేసుకోవాలి.
ఎస్ఎంఎస్ లేకుండా.. డివైజ్ ఆధారిత వెరిఫికేషన్ ను ఉపయోగించకండి.
గూగుల్ ప్రాంప్ట్ ను వాడండి. ఇది చాలా సురక్షితం.. ఈజీగా యాక్సెస్ చేయొచ్చు.
మీ రికవరీ ఫోన్ నంబర్, ఈమెయిల్ ను జీమెయిల్ కు యాడ్ చేసుకోవాలి.
తరచూ ఫోన్ నంబర్, ఈమెయిల్ అప్ డేట్ చేస్తూ ఉండాలి.
అసంబద్ధమైన జీమెయిల్ లింక్ లను క్లిక్ చేయకూడదు.

## ఇంట్లో ఎంత బంగారం, నగదు ఉంచుకోవచ్చు.. నిబంధనలు ఏంటి..?

ఆదాయపు పన్ను శాఖ ఒకరి ఇల్లు లేదా కార్యాలయంపై దాడి చేసి పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకు న్నట్లు మీరు చాలాసార్లు వినే ఉంటారు. అలాంటి సందర్భాలలో కొన్నిసార్లు నగదు, నగలు స్వాధీనం చేసుకుంటారు. కొన్నిసార్లు ఆ వ్యక్తిని కూడా అరెస్టు చేస్తారు. ఇది ప్రజల మనస్సులలో అనేక ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఇంట్లో అదన పు నగదు లేదా ఆభరణాలను ఉంచుకో వడం చట్టబద్ధంగా నేరమా? దీన్ని మనం ఇంట్లో ఉంచుకోగలిగితే, మనం ఎంత ఉంచుకోగలం? దాని గురించి తెలుసు కుందాం.

**ఇంట్లో నగదు ఉంచడానికి నియమాలు:**
మీడియా నివేదికల ప్రకారం, ఇంట్లో నగదు ఉంచుకోవడంపై ఆదాయపు పన్ను శాఖ ఎటువంటి పరిమితిని విధించలేదు. దీని అర్థం మీరు ఇంట్లో ఎంత నగదునైనా



ఉంచుకోవచ్చు. ముఖ్యమైన విషయం ఏమిటంటే అధిక మొత్తంలో డబ్బు ఉన్నట్లయితే దానికి సంబంధించిన ఆధారాలు ఉండాలి. దీన్ని మీ ఆదాయపు పన్ను రిటర్న్లో పేర్కొనాలి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 68 నుండి 69% వరకు మూలం లేని ఆదాయానికి సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. మీరు నగదు మూలాన్ని వివరించలేక పోతే, దానిని మూలం లేని ఆదాయంగా పరిగణిస్తారు. దానిపై భారీ జరిమానా విధించవచ్చు. దీనిపై దాదాపు 78 శాతం పన్ను విధించే అవకాశం ఉంటుంది.

ఇంట్లో ఎంత బంగారం ఉంచుకోవచ్చు!
భారతదేశంలో ఆదాయపు పన్ను నిబంధ నల ప్రకారం.. ఇంట్లో బంగారాన్ని ఉంచు కోవడానికి ఒక పరిమితిని నిర్ణయించారు. దీని ప్రకారం, ఇంట్లో పురుషులు, మహి ళలకు ఈ పరిమితి భిన్నంగా ఉంటుంది. (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్) నిబంధనల ప్రకారం.. మీరు ఇంట్లో కొంత మొత్తంలో బంగారాన్ని మాత్రమే ఉంచుకోవచ్చు. మీరు నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ బంగారాన్ని ఉంచుకుంటే మీరు దానికి రుజువును అందించాలి. బంగారం కొనుగోలుకు సంబంధించిన రసీదులు మొదలైనవి కూడా మీ వద్ద ఉండాలి.

**మహిళలు ఎంత బంగారం ఉంచుకోవచ్చు?**
ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు ఇంట్లో 500 గ్రాముల వరకు బంగారం ఉంచుకోవచ్చు. పెళ్లికాని మహిళలకు బంగారం ఉంచుకునే పరిమితిని 250 గ్రాములుగా నిర్ణయించారు. అయితే పురుషులు 100 గ్రాముల బంగారాన్ని మాత్రమే ఉంచుకోవడానికి అనుమతి ఉంది.

# పోర్టబుల్ ఏసీలొచ్చేశాయ్..



వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ, ఇంటిని చల్లగా ఉంచడానికి సమర్థవంతమైన ఎయిర్ కండిషనర్ అవసరం ఎంతో కీలకం. అమెజాన్లో అందుబాటులో ఉన్న పోర్టబుల్ ఎయిర్ కండిషనర్లు అద్భుతమైన డీల్స్తో వస్తున్నాయి, ఇవి వివిధ అవసరాలు, తక్కువ బడ్జెట్లకు సరిపోతాయి. అమెజాన్లో అందుబాటులో ఉన్న బెస్ట్ పోర్టబుల్ ఏసీలను, వాటి ఫీచర్లు, ధరలు, డిస్కౌంట్ ఆఫర్ల గురించి తెలుసుకుందాం. ఈ డీల్స్ వేసవి సీజన్లో చల్లని వాతావరణాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి, తక్కువ ధరల్లో

1. బ్లూ స్టార్ 1 టన్ పోర్టబుల్ ఏసీ
ఈ బ్లూ స్టార్ 1 టన్ పోర్టబుల్ ఏసీ 100% కాపర్ కాండెన్సర్తో వస్తుంది, ఇది మన్నిక సమర్థవంతమైన కూలింగ్ను నిర్ధారిస్తుంది. ఇందులో యాంటీ-బాక్టీరియల్ సిల్వర్ కోటింగ్, కంఫర్ట్ స్లీప్ మోడ్, ఆటో-కూల్, ఫ్యాన్, డ్రై మోడ్లు ఉన్నాయి. రిమోట్ కంట్రోల్ ఆపరేషన్ వినియోగదారు సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ ఏసీ చిన్న నుండి మధ్యస్థ పరిమాణ గదులకు (100-150 చదరపు అడుగులు) అనువైనది.
ధర, ఆఫర్: సాధారణంగా రూ. 42,000 ధర వద్ద అందుబాటులో ఉండే ఈ ఏసీ, అమెజాన్ సమ్మర్ సేల్లో రూ. 39,000కి లభిస్తుంది, ఇందులో బ్యాంక్ ఆఫర్లు నో-కాస్ట్ ఆప్షన్లు ఉన్నాయి.
ప్రయోజనాలు: ఇది తక్కువ విద్యుత్ వినియోగం, సులభమైన రవాణా, మరియు గాలి నాణ్యతను మెరుగుపరిచే ఫీచర్లతో వస్తుంది.

2. క్రూయిస్ 1 టన్ పోర్టబుల్ ఏసీ
క్రూయిస్ 1 టన్ పోర్టబుల్ ఏసీ 4-ఇన్-1 ఫంక్షనాలిటీని అందిస్తుంది-ఏసీ, డీహ్యూమిడిఫైయర్, ఎయిర్ ప్యూరిఫైయర్, మరియు ఫ్యాన్. ఇది 100% కాపర్ కాండెన్సర్, ఫిల్టర్, మరియు నాలుగు కాస్టర్ వీల్స్తో సులభంగా రవాణా చేయబడుతుంది. ఇది నిశ్శబ్ద ఆపరేషన్తో 350 చదరపు అడుగుల వరకు గదులను చల్లబరుస్తుంది.
ధర, ఆఫర్: ఈ ఏసీ రూ. 35,000 నుండి రూ. 32,000కి డిస్కౌంట్తో లభిస్తుంది, ఇందులో రూ. 1,500 వరకు బ్యాంక్ డిస్కౌంట్ మరియు ఎక్స్ఛేంజ్ ఆఫర్లు ఉన్నాయి.
ప్రయోజనాలు: బహుముఖ ఫంక్షనాలిటీ, నిశ్శబ్ద ఆపరేషన్, మరియు సులభ స్థాపన దీనిని చిన్న గదులకు లేదా కిరాయి ఇళ్లకు అనువైన ఎంపికగా చేస్తాయి.

3. లాయిడ్ 1.5 టన్ పోర్టబుల్ ఏసీ
లాయిడ్ 1.5 టన్ పోర్టబుల్ ఏసీ అధిక కూలింగ్ కెపాసిటీతో (450 చదరపు అడుగుల వరకు) మరియు ఇన్వర్టర్ కంప్రెసర్తో వస్తుంది, ఇది విద్యుత్ ఆదా చేస్తుంది. ఇందులో స్మార్ట్, వాయిస్ కంట్రోల్, మరియు డ్యూయల్ ఫిల్ట్రేషన్( 2.5 ఫిల్టర్) ఉన్నాయి. ఇది 52 వరకు వేడిలో కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది.
**ధర, ఆఫర్:** సాధారణ ధర రూ. 48,000 నుండి సేల్లో రూ. 44,000కి తగ్గించబడింది, రూ. 2,000 బ్యాంక్ డిస్కౌంట్ మరియు నో-కాస్ట్ ఆప్షన్తో.
**ప్రయోజనాలు:** ఇది పెద్ద గదులకు అనుకూలం, స్మార్ట్ ఫీచర్లతో వస్తుంది, వేడి వాతావరణంలో అద్భుతమైన పనితీరును అందిస్తుంది.

**పోర్టబుల్ ఏసీల వల్ల ప్రయోజనాలు**
పోర్టబుల్ ఏసీలు సాంప్రదాయ స్ప్లిట్ లేదా విండో ఏసీలతో పోలిస్తే అనేక ప్రయోజనాలను అందిస్తాయి. అవి సులభంగా రవాణా చేయబడతాయి, ఇన్స్టాలేషన్కు గోడలు డ్రిల్ చేయాల్సిన అవసరం లేదు, కిరాయి ఇళ్లు లేదా చిన్న స్థలాలకు అనువైనవి. అమెజాన్లో అందుబాటులో ఉన్న ఈ ఏసీలు డీహ్యూమిడిఫైయర్, ఎయిర్ ప్యూరిఫైయర్, ఫ్యాన్ వంటి అదనపు ఫీచర్లతో వస్తాయి, ఇవి మల్టిపుల్ వినియోగాన్ని అందిస్తాయి.

# శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

• సీఐ దేవేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు

**చెన్నూర్ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** శాంతి భద్రతల పరిరక్షణ, గ్రామంలో ప్రశాంత వాతావరణం కోసం కార్డెన్ సర్చ్ నిర్వహించామని చెన్నూరు సిఐ దేవేందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నూర్ మండలం లంబడిపల్లి గ్రామం లో పోలీసుల కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సోదాల్లో భాగంగా బెల్లం పానకం ధ్వంసం చేసి, గుడుంబా, బెల్లం స్వాధీనం చేసుకొన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 బైకులు సీజ్ చేయడం జరిగింది అనంతరం సిఐ దేవేందర్ రావు మాట్లాడుతూ యువత ఆన్లైన్ మోసాలకు ఆన్లైన్ గేమ్స్ మరియు మత్తు పదర్ధాలకు దూరంగా ఉండాలని సూచించారు అపరిచిత వ్యక్తులు



కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈ



కాటన్ సెర్చ్ లో సీఐ దేవేందర్ రావు ఎస్ ఐ లు సుబ్బారావు,

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేం ద్రపాణి పేర్కొన్నారు శుక్రవారం సిసిసి లోని లిటిల్ రోబోస్ స్కూలు నందు పాఠశాలల కరస్పాండెంట్‌లు దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాల్గాం దాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దాడికి పాల్పడిన వారినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు ఉపేందర్, అంబల రాజ్ కుమార్, సత్యనారాయణ, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్ర పాణి పేర్కొన్నారు శుక్రవారం సిసిసి లోని లిటిల్ రోబోస్ స్కూలు నందు పాఠశాలల కరస్పాండెంట్ లు దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాల్గాం దాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దాడికి పాల్పడిన వారినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు ఉపేందర్, అంబల రాజ్ కుమార్, సత్యనారాయణ, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ వాకర్స్ ఔదార్యం

- బత్తిని మహేష్ కుటుంబానికి 25వేలు అందజేత



**సుల్తానాబాద్, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కాగా బత్తిని మహేష్ కుటుంబం బజారున పడకూడదన్నల క్ష్యంతో సుల్తానాబాద్ వాకర్స్ తమ ఔదార్యాన్ని చాటి చెప్పి, బత్తిని మహేష్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 25 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండునుశుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి మంద శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి భాస్కర్, చొప్పరి సుమన్, రిటైర్డ్ హెచ్ఎం రాజేంద్ర ప్రసాద్, మల్లేశం, ఉల్లంగుల శ్రీని వాస్, కొలిపాక రవీందర్, కందు నూరి కుమార్, కామని వెంకటేష్, నిట్టూరి శ్రీనివాస్, రామకృష్ణ, వేణు, ఎలిగేటి రమేష్, స్వా మి, జాన్వి, పరుశరాములు, దూడం లింగమూర్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నంది మేడారంలో మలేరియాపై అవగాహన ర్యాలీ




**ధర్మారం ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నేడు నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన ర్యాలీ డాక్టర్ సుస్మిత , అనుదీప్,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎవరికైనా చలితో రోజు విడిచి రోజు జ్వర లక్షణాలు ఉన్నట్లయితే, అలాగే వికారం వాంతులు విరోచనాలు విపరీతమైన అలసట కీళ్ల నొప్పులు తలనొప్పి మొదలగు లక్షణాలు ఈ వ్యాధి సోకిన వారికి ఉంటాయని తెలిపారు. దీనికి నివారణ లో భాగంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువలను ఉంచకూడదని ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరించారు ఈ కార్య క్రమంలో డాక్టర్ అనుదీప్ సుస్మిత , నరసింహారెడ్డి,దామోదర్, రమేష్ మల్లేశం, సంధ్య వారి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మారం బంద్‌కు పిలుపునిచ్చిన హిందూ ఐక్యవేదిక

**ధర్మారం ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** జమ్మూ కాశ్మీర్ పాల్గావ్ ప్రాంతంలో జరిగిన నర మేదానికి నిరసనగా శనివారం రోజు ధర్మారం పట్టణ బందుకు హిందూ ఐక్యవేదిక పిలుపునిచ్చారు ఈ బందు కు వర్తక వాణిజ్య వారు సహకరించాలని ఈ సందర్భంగా ఐక్యవేదిక సంఘం సభ్యులు కోరారు.

# నేరాల నియంత్రణకే కార్టెన్ సర్చ్ : సీఐ రమేష్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్) :** నేరాల నియంత్రణకే కార్టన్ సెర్చ్ చేపడుతున్నామని జైనూర్ సీఐ రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు, ఏఎస్పి చిత్త రంజన్ అదేశాల మేరకు సిర్పూర్- (యు) మండలం లోని సేవదాస్ నగర్ గ్రామంలో కార్టెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ.. సిర్పూర్ (యు) మండలం లోని సేవదాస్ నగర్ గ్రామంలో ఇంటింటికి తనిఖీలు చేపట్టగా, సరైన ధ్రువపత్రాలు లేని 06 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 8 లీటర్ల గుడుంబా లభించిందన్నారు. నలుగురు గుడుంబా తీసి, అమ్మే వ్యక్తుల పైన కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, నేరాల నియంత్రణకు కృషి చేయనున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం తరపున పోలీస్ లు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. అనంతరం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్డెన్ సెర్చ్ లో సీఐ రమేష్, ఎస్ఐలు రామకృష్ణ, రవీందర్, గంగన్న, 10 మంది తెలంగాణా స్టేట్ స్పెషల్ పోలీస్ సిబ్బంది, 12 మంది సివిల్ పోలీస్ సిబ్బంది, ఇద్దరు మహిళా పోలీస్ సిబ్బంది తనిఖీలలో పాల్గొన్నారు.

### కాశ్మీర్‌లో ఉగ్రవాద ఘటనను నిరసిస్తూ

# చెన్నూర్ పట్టణం ముస్లిం మైనారిటీల నిరసన

**చెన్నూర్ ఏప్రిల్ 25(నినాదం న్యూస్) :** కశ్మీర్ పహాల్గాం బైసారాన్ మైదానంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని చెన్నూరు ముస్లిం మైనారిటీలా ఆధ్వర్యంలో నిరాసన తెలిపి ఐబీ వద్ద మౌనం పాటించిన ముస్లిం సోదరులు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం లో పచ్చటి మైదానంలో అహల్లాదము కోసం వెళ్లిన పర్యాటకుల పై మంగళవారం రోజున ఉగ్రవాదులు పాసవికంగా కాల్పులు జరపడంతో పాటు అమాయక ప్రజలను దారుణంగా చంపడం ఉగ్రవాదుల పైశాసికానికి నిదర్శమని చెన్నూర్ ముస్లిం మైనారిటీ కమిటీ ఆవేదన వ్యక్తం చేసారు, అమరులకు సంఘీభావంగా శుక్రవారం మధ్యాహ్నం చెన్నూర్ పట్టణ కేంద్రం లోని ఐబి వద్ద నిరాసన నిర్వహించారు, ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, ఇది మానవాళి పై జరిగిన దాడి అని ఇలాంటి దాడులు కేవలం రాక్షసులే చేయగలరని దాడి చేసిన వారి పట్ల కేంద్ర ప్రభుత్వం శిక్ష కఠినాతి కఠినంగా పడే విధంగా




ఉండాలని ముస్లిం మైనారిటీలు కోరారు. చనిపోయిన మృతులకు సంతాపం తెలియజేస్తు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి. తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ ముస్లిం మైనారిటీ సోదరులందరూ పాల్గొన్నారు

# అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించారని రాస్తారోకో

• డబ్బులు ఇచ్చిన వారికి జాబితాలో పేర్లు ఎల్లక్క పేట గ్రామస్తులు ఆందోళన

**చెన్నూరు, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టింది అందులో భాగంగా జాబితాలో అర్హుల పేర్లు కనిపించకపోవడంతో గందరగోల పరిస్థితులు నెలకొంటున్నాయి. తాజాగా చెన్నూర్ మండలంలోని ఏళ్ళక్క పేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు రాలేదని వార్డు ప్రజలు శుక్రవారం మంచిర్యాల చెన్నూర్ ప్రధాన రహదారి పై భైటాయించి రాస్తారోకో చేపట్టారు ప్రజలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు ఎలా వచ్చాయని,కమిటీ సభ్యులు డబ్బులు దండుకొని వారు చెప్పిన వారికే అధికారులు ఎంపిక చేశారని వార్డు ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు అధికారులను అడిగితే మీ ఇష్టం వచ్చింది చేసుకోండి.. మేము మాత్రం ఎంపిక ప్రక్రియ మాత్రం ఆపడం కుదరదని అధికారులు అంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో



అవకతవకలు జరుగకుండా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని చెప్పినా ఇలా చేయడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు అధికారులు తిరిగి మళ్ళీ రీ సర్వే చేసి అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని రోడ్డుపై కూర్చొని ధర్నా చేశారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న చెన్నూర్ పట్టణ సీఐ దేవేందర్ రావు ఎస్ ఐ సుబ్బారావు గ్రామస్తులకు సర్ది చెప్పి అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించిన గ్రామస్తులు

# ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ

• ప్రారంబించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి

**పెద్దపల్లి ఏప్రిల్ 25 (నినాదం):** పెద్దపల్లి జిల్లా యందు ప్రపంచ మలేరియా దినోత్సవములో బాగంగా మలేరియా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి,పెద్దపల్లి ఈ కార్యక్రమమును ప్రారంభించారు.ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు ర్యాలీ కొనసాగించారు. ఈ సంధర్భంగా డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, 2030 వరకు మలేరియాను నిర్మూలించాలని,ప్రభుత్వం లక్ష్యం, కావున వివిధ ప్రభుత్వ శాఖలను ప్రజలను భాగసామ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా ప్రజలలో మలేరియా వ్యాధిని ఆరికట్టుటకు,దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకేళ్తున్నామని అన్నారు.ఆరోగ్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో డ్రైడే పాటించునట్లు చేయాలి అని అన్నారు.దోమలు గుడ్లు పెట్టకుండ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని,నీటి పాత్రలు,ట్యాంక్ లను మూసి వుంచాలి అని అన్నారు. వ్యక్తిగతంగా కూడా దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు,సీసాలు,



కూలర్లలలో నీరు నిల్వ వున్న దోమలు గుడ్లు పెట్టును. కావున వాటిని తోలగించాలని అన్నారు.చలితో కూడిన జ్వరము వచ్చిన యెడల దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు. డా.బి. శ్రీరాములు,ప్రోగ్రాం అధికారి, డా,వి. వాణిశ్రీ, ప్రోగ్రాం అధికారి,డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ బి. కిరణ్ కుమార్,ప్రోగ్రాం అధికారి,శ్రీ కె.ఉమామ హేశ్వర్, సి.హెచ్.ఒ.శ్రీ.కె. రమేష్, డి.పి.ఎమ్.ఒ., శ్రీ.టి. రాజేశం, యం.పి. హెచ్.ఇ.ఒ.శ్రీ పి.రవీందర్, శ్రీ బి. అంజ య్య, సబ్ యూనిట్ అధికారులు, శ్రీ సి.హెచ్.శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్ష కులు,రాఘవాపూర్ రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్ష కులు,యం.పి.హెచ్.ఎ.ఫిమేల్,మేల్,ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.

# జిల్లా పరిధి ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

- జైపూర్ తహసీల్దార్ వనజా రెడ్డి

**చెన్నూర్ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీని ఉద్యోగులు కలిసి జిల్లా చైర్మెన్ గా గడియారం శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జైపూర్ తాసిల్దార్ వనజ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తాసిల్దార్ వనజా రెడ్డిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వనజ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ గా ఎంపిక కావడం పై హర్షం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలోని ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ముందుంటానని పేర్కొన్నారు.టి.జెఏసి పక్షాన రాష్ట్ర సంఘం



పిలుపుమేరకు అన్ని కార్యక్రమాలని దిగ్విజయం చేయడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తన మీద నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన జిల్లా కేంద్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యాటకులపై ఉగ్ర దాడి అమానుష చర్య

• వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్



**మంథని ఏప్రిల్ 25( నినాదం న్యూస్):** కశ్మీర్ లోని పహల్గాం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమాయక పర్యాటకులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య అని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గాం దుర్ఘటనలో మృతులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారన్నారు. అతిక్రూరమైన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి చిట్టిమల్ల సంతోష్, విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, ఎం ఎస్ రెడ్డి, ఎక్కేటి మల్లారెడ్డి, జర్నలిస్ట్ లు పోతరాజు సమ్మయ్య, బర్ల సంపత్, రాజిరెడ్డి హరీష్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రావుల తిరుమల్ తో పాటు ఓపెన్ జిమ్ అసోసియేషన్ అధ్యక్షులు కూర కోటేష్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్దికోసం ఆరోపణలు చేస్తే సహించం

• మాల నాయకులపై కొండ రవీందర్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం




**మంథని ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** మంథని మాల మహానాడు ఐక్యవేదిక నాయకులపై బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొండా రవీందర్ మాట్లాడిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల ఐక్యవేదిక నాయకులు ఆర్ల నాగరాజు, నూకల కమల్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొండా రవీందర్ తన రాజకీయ లబ్ధి కోసం మాల సంఘాల నాయకులను కించపరిచే విధంగా మాట్లాడారని మాల సంఘం వర్గీకరణ లో రిజర్వేషన్ల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తుందని ఎయొక్క రాజకీయ పార్టీ నాయకుల మెప్పు కోసం పనిచేయడం లేదని వారన్నారు ఎంపీ వంశీకృష్ణ గెలుపు కోసం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలు తిరిగి ప్రచారం చేసి వంశీకృష్ణ గెలుపు బాధ్యతలను తన భుజాలపై వేసుకొని మంచి మెజార్టీతోని గెలిపించడం జరిగిందని వారన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఎంపీ వంశీకృష్ణ ఫ్లెక్సీలు చింపేశారని దుష్ప్రచారం చేస్తున్న కొండ రవీందర్ బీఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణలు చేయడం సరికాదని ఏమైనా సమస్యలు ఉంటే కాంగ్రెస్ పార్టీ వారు చూసుకుంటారని పార్టీలకు మాల సంఘానికి ముడిపెట్టి సొంత రాజకీయాల ప్రయోజనాల కోసం మాల సామాజిక వర్గానికి చెందిన నీవు బహుజన నాయకుడను అని చెప్పుకోవడం సిగ్గుచేటని వారన్నారు. గతంలో రేవెల్లి రాజబాబు చనిపోతే సంఘీభావం తెలియజేయకపోవడంతో పాటు తనను హత్య చేసిన వారికి వత్తాసు పలుకుతూ వ్యతిరేకంగా ధర్నాలో పాల్గొనడం సిగ్గుచేటని అన్నారు. ఇకపై మాల సంఘం నాయకులపై అనుచిత వాక్యలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు.ఈ సమావేశంలో మాల ఐక్యవేదిక నాయకులు జంజర్ల రాజు, ఎరుకల రమేష్, ఆర్ల నారాయణ, జంజర్ల శ్రీనివాస్, దీకొండ లక్ష్మణ్, ఎరుకల సురేష్, చంద్రు రాజమల్లు పాల్గొన్నారు.

## కోర్టులో విచారణలో డ్రైవర్‌కి జైలు శిక్ష



**చెన్నూర్ ఏప్రిల్ 25 (నినాదం న్యూస్) :** నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ కి కోర్టులో జైలు శిక్ష పడినట్లు శుక్రవారం జైపూర్ ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం. 2019 మంచిర్యాల నుండి చెన్నూర్ వైపు వెళ్త న్న ఆర్టీసి బస్సు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఏరియాలో బస్సు ని నడుపుతున్న జాడి ప్రేమ్ సాగర్ బస్సు నీ అతివేగంగా ,అజాగ్రత్తగా నడిపి ఎడమ వైపు నుంచి వెళ్తున్న బస్సును కుడి వైపుకు, రాంగ్ రూట్ లోకి వెళ్లి అక్కడ నిర్మిస్తున్న కల్వర్టుని ఢీకొట్టిం దన్నారు. అందులో ప్రయాణిస్తున్న చాలామందికి తీవ్ర గాయాలు అవడంతో పాటు ఒకరు మరణించారన్నారు.చెన్నూరు కి చెందిన ఫతే మొహమ్మద్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుదారునిగా దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై విజేందర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ యొక్క కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంతో,న్యాయమూర్తి రవి కేసు విచారణ జరిపగా నేరం రుజువు కావడంతో నేరస్తునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు జైపూర్ ఎస్సై శ్రీధర్ వివరాలు వెల్లడించారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని అధ్వర్యంలో మండలంలోని పోతారం, మల్లెపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు అరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు విక్రయించరాదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గ్రేడ్ ఏ కు రూ.2320, సాధారణ రకానికి 2300మద్దతు ధర పొందాలని సూచించారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సహకార సంఘం ద్వారా 35 కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, నాయకులు జాగిరి సదానందం, ఎరుకల మధు, ఎడ్ల ప్రమీల, తాళ్ళపల్లి సత్యనారాయణ, పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

• **కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్):** వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ, మంచిర్యాల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య గారి పర్యవేక్షణలో, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు అధ్యక్షతన జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సైన్స్ సమ్మర్ క్యాంప్ 2025లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారు మాట్లాడుతూ నిత్య జీవితంలో మన చుట్టూ జరుగుతున్న సంఘటనలకు సైన్స్ కారణాలు తెలియజేస్తూ, విద్యార్థులకు పలు ప్రశ్నలను సంధించారు. ఆ ప్రశ్నలకు సమాధానాలకై వారితో సుదీర్ఘంగా చర్చించారు. నిశితంగా గమనించాలని, పరిశీలించాలని వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలియజేశారు. అనేక మంది అనేక వస్తువులను వాడడం తెలుసు. కానీ వాటి వెనుక ఉన్న సైన్స్ సూత్రాలు తెలియకుండానే వాటిని వాడుతున్నారని, ఆ సూత్రాలను తెలుసుకోవడం కోసం ఈ సమ్మర్ క్యాంప్ ఎంతో ఉపయోగకరమని అన్నారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాల వారీగా నేర్చుకుంటారు. కానీ ఇక్కడ మీకు మెదడులో తలెత్తే ప్రతి సమస్యకు పరిష్కారం తెలిసేలా ప్రతి విద్యార్థి ఆలోచన శక్తిని పెంపొందించుకునేలా ఈ సైన్స్ సమ్మర్ క్యాంపు ను వినియోగించుకోవాలని సూచిం చారు. వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం అభినందనీయం అని తెలియజేశారు. వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా సమ్మర్ క్యాంపుకు వచ్చే విద్యార్థులు ప్రయాణ సమయంలో జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారు వినూత్నంగా సైన్స్ సమ్మర్ క్యాంపును రసాయనిక చర్యలతో ప్రారంభించారు. ఆ తర్వాత జిల్లా సైన్స్ అధికారి మధుబాబు సమ్మర్ క్యాంప్ విధివిధానాలు తెలియజేసి, మొత్తం 186 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారిలో 120 మందికి ఈ అవకాశాన్ని కల్పించామని తెలియజేశారు.

## కన్నుల విందుగా పసుపు వర్ణ శోభితం



ఎర్రటి ఎండలో పసుపు వర్ణ శోభితం పూల కింద ప్రయాణిస్తున్న ఆ ప్రాంత ప్రజలు కొత్త అనుభూతికి లోనవుతున్నారు. మే నెలలో మాత్రమే పూసే మే పుష్పాలు ఇక్కడ ఎంతో అందాన్ని ఆరబోస్తున్నాయి. ఇది ఎక్కడో షూటింగ్ జరిగే ప్రదేశంలోని సెట్టింగ్ కాదు. విదేశాలలోని దృశ్యం అంతకంటే కాదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని పాతూరు చెలగట్టు నుండి తునికిబండల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా నాటిన హరితహారం మొక్కలు ప్రకృతి ఒడిలాగా ఏపుగా పెరిగి, పసుపు పచ్చని పూలు పూసి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో ఆ దారి గుండా ప్రయాణిస్తున్న వారు పసుపు పూలు చూసి సంభ్రమాశ్చర్యాలకు లోనవుతున్నారు.
అంబోజు ప్రవీణ్

– నినాదం న్యూస్, ఆళ్లపల్లి, భద్రాద్రి కొత్తగూడెం.

# భూభారతి నూతన చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలి

• **వెంకటేష్ ధోత్రే, జిల్లా కలెక్టర్**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(నినాదం న్యూస్) :** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం లో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, పెంచికల్పేట్ మండల కేంద్రాలలోని రైతు వేదికల్లో భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలపై రైతులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్యలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించిందని, ఈ చట్టంలో ముఖ్యంగా అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి / సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చుని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్వ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ధరణి పోర్టల్ వల్ల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకపోగా వివాదాలు, గొడవలు పెరిగిపోయాయని, భూ భారతి చట్టం ద్వారా ఎలాంటి వివాదాలు లేని భూ పంపకాలు, పట్టా మార్పిడులు జరుగుతాయని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో 2020 సంవత్సరంలో సాదా బైనమా కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ సాదా



బైనమా క్రింద అర్హులైన వారందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. పార్ట్ బి క్రింద నమోదైన భూములు ధరణి పోర్టల్ లో కనపడలేదని, భూభారతి చట్టంలో ఈ భూములు పరిష్కరించబడతాయని తెలిపారు. కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాల ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని, ప్రతి రైతు చట్టంలో పొందుపరిచిన అంశాలను తెలుసుకోవాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ భూ భారతి చట్టంలోని అంశాలను తెలుగుతోపాటు రైతుల అభ్యర్థన మేరకు మరాఠీ భాషలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బుద్దే రమేష్, వ్యవసాయ శాఖ అధికారి ప్రేమలత, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డీసీపీ భాస్కర్




**చెన్నూర్ ఏప్రిల్ 25 ( నినాదం న్యూస్) :** ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల డిసిపి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం చెన్నూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు సంఘవిద్రోహ శక్తులు అక్రమంగా గుమిగూడి గొడవలు చేసే సమయంలో వారిని ఏవిదంగా చెదరగొట్టలో తెలియపరిచారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది తో మాట్లాడి ఆత్మ స్థైర్యంతో పనిచేయాలని తగు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు పెండింగ్ కేసులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్, సీఐ దేవేందర్ రావు, ఎస్ఐ సుబ్బారావు, ఎస్ఐ వెంకటేశ్వర రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

NINADAM CINEMA

## మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్



మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు– తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మోహన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి



కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు–న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ–నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట.



## కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

### సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు. ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు– నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు–ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

## హిట్-3 పెద్దలకు మాత్రమే

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్ధంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తొలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు– నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు–కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.



s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741